PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 282 | విజయవాడ, శుక్రవారం 17 మే 2024 | 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 17 May 2024 | Rs

ఫుట్‌బాల్‌కు ఛెత్రి గుడ్‌బై

- కువైట్‌తో మ్యాచ్ చివరిదంటూ ప్రకటన

6

బీజింగ్‌లోని గ్రేట్ హాల్ ఆఫ్ పీపుల్ తూర్పు ద్వారం వద్ద పుతిన్‌కు, జిన్‌పింగ్‌కు ఘనస్వాగతం పలుకుతున్న చిన్నారులు

చైనా, రష్యా బంధం ప్రపంచానికే ప్రయోజనకరం

- బీజింగ్‌లో పుతిన్‌కు ఘన స్వాగతం

5

ఇడికి ఆ అధికారం లేదు

- ప్రత్యేక కోర్టు విచారణలో ఉంటే అరెస్టు చేయకూడదు
- సుప్రీం చారిత్రాత్మక తీర్పు

న్యూఢిల్లీ : మనీ లాండరింగ్ ఫిర్యాదును ప్రత్యేక కోర్టు పరిగణనలోకి తీసుకున్న తర్వాత మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ)లోని సెక్షన్ 19 కింద నిందితుడిని ఇడి అరెస్టు చేయలేదని సుప్రీంకోర్టు గురువారం చారిత్రాత్మక తీర్పులో పేర్కొంది. ఒకవేళ ఆ నిందితుడి కస్టడీ కావాలని ఇడి భావిస్తే, దానికోసం ప్రత్యేక కోర్టులో దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుందని జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన బెంచ్ వ్యాఖ్యానించింది. "పిఎంఎల్ఎలోని సెక్షన్ 44 కింద ఫిర్యాదు ప్రాతిపదికగా సెక్షన్ 4 కింద శిక్షార్హమైన నేరాన్ని పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఇక ఫిర్యాదులో నిందితుడిగా చూపించిన వ్యక్తిని అరెస్టు చేయడానికి సెక్షన్ 19 కింద ఇడి, వారి అధికారులకు అధికారాలు వుండవు. అయినా ఇదే నేరంపై తదుపరి దర్యాప్తులో భాగంగా నిందితుడి కస్టడీ కావాలని ఇడి భావిస్తే, వెంటనే ప్రత్యేక కోర్టుకు ఇడి దరఖాస్తు చేసుకోవాల్సి వుంది. నిందితుడిని కూడా విచారించిన తర్వాత, కారణాలను నమోదు చేసిన తర్వాత ప్రత్యేక కోర్టు ఆదేశాలు జారీ చేస్తుంది. సెక్షన్ 19 కింద నిందితుడిని అరెస్టు చేయకపోయినప్పటికీ కస్టడీలోకి తీసుకుని దర్యాప్తు జరపాల్సిన అవసరం వుందని కోర్టు భావిస్తేనే కస్టడీకి అనుమతిస్తుంది." అని బెంచ్ తన తీర్పులో పేర్కొంది. నేరాన్ని ప్రత్యేక కోర్టు పరిగణనలోకి తీసుకున్నప్పటికీ మనీ లాండరింగ్ కేసులో నిందితుడు బెయిల్ కోసం జంట పరీక్షలను ఎదుర్కోవాలా? లేదా? అనే అంశంపై కోర్టు ఈ తీర్పును వెలువరించింది. ఏప్రిల్ 30న ఈ కేసులో తీర్పును సుప్రీం రిజర్వ్ చేసుకుని గురువారం వెలువరించింది. ఫిర్యాదు నమోదైన తర్వాత ఒక వ్యక్తిని ఇడి అరెస్టు చేయలేదని జస్టిస్ ఓఖా విచారణ సందర్భంగా వ్యాఖ్యానించారు. రెవిన్యూ అధికారుల ప్రమేయం వున్న భూకుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో అనేకమంది నిందితులకు ముందస్తు బెయిల్‌ను నిరాకరిస్తూ పంజాబ్, హర్యానా హైకోర్టు ఇచ్చిన రూలింగ్ నేపథ్యంలో సుప్రీం ముందుకు ఈ కేసు వచ్చింది.

జనవరిలో సుప్రీం కోర్టు నిందితులకు తాత్కాలిక రక్షణను మంజూరు చేసింది. మనీ లాండరింగ్ నిందితుడికి బెయిల్ మంజూరు చేయడానికి అదనంగా రెండు షరతులను విధించడంతో 2017 నవంబరులో పిఎంఎల్ఎ సెక్షన్ 45(1)ని సుప్రీం కోర్టు చెల్లుబాటు కాకుండా చేసింది. అయితే, పిఎంఎల్ఎను సవరించిన తర్వాత కేంద్రం మళ్లీ ఆ నిబంధనను తిరిగి పొందుపరిచింది.

ప్రశాంతంగా ఇఎపిసెట్

- మొదటి రోజు 39,886 మంది హాజరు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మా కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఇఎపిసెట్-24 ప్రవేశ పరీక్ష మొదటి రోజు గురువారం ప్రశాంతంగా జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ప్రవేశ పరీక్షకు 39,886 మంది విద్యార్థులు హాజరైనట్లు ఇఎపిసెట్-24 ఛైర్మన్, జెఎన్‌టియు కాకినాడ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జివిఆర్ ప్రసాద్‌రాజు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో, హైదరాబాద్‌లో జరిగిన ఈ పరీక్షలకు అగ్రికల్చర్, ఫార్మసీకి సంబంధించి 22,140 మంది విద్యార్థులకు గానూ 19,982 మంది హాజరయ్యారని తెలిపారు. అలాగే మధ్యాహ్నం సెషన్‌లో.. 21,877 మంది దరఖాస్తు చేసుకోగా, 19,904 మంది పరీక్షకు హాజరయ్యారు. మొత్తంగా రెండు సెషన్‌లు కలిపి 39,886 మంది హాజరైనట్లు ప్రసాద్‌రాజు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదన్నారు.

పల్నాడు కలెక్టర్ శివశంకర్

పల్నాడు ఎస్‌పి బిందు మాధవ్

అనంతపురం ఎస్‌పి అమిత్‌బర్దార్

పల్నాడు, అనంత ఎస్‌పిలపై సస్పెన్షన్ వేటు

- ఎన్నికల హింసపై కేంద్ర ఎన్నికల సంఘం కొరడా
- సిఎస్, డిజిపి తీరుపై అసంతృప్తి
- పల్నాడు జిల్లా కలెక్టర్ బదిలీ
- తిరుపతి ఎస్‌పికీ స్థాన చలనం
- మరి కొందరిపైనా చర్యలు
- విచారణకు సిట్ ఏర్పాటు

ప్రజాశక్తి - అమరావతి, న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రంలో పోలింగ్ రోజు, ఆ తరువాత పెద్ద ఎత్తున హింస చెలరేగడంపై సీరియస్ అయిన కేంద్ర ఎన్నికల సంఘం ఇందుకు సంబంధించిన అధికారులపై కొరడా ఝుళిపించింది. పలువురిపై కఠిన చర్యలు తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, డిజిపి హరీష్ కుమార్ గుప్తాల వ్యవహార సరళిపై అసంతృప్తి వ్యక్తం చేసింది. కమిషన్ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఈ విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించింది. ఢిల్లీలోని నిర్వచన్ సదన్ (ఎన్నికల సంఘ కార్యాలయం)లో రాష్ట్ర సిఎస్, డిజిపిలతో సిఇసి రాజీవ్‌కుమార్‌తో పాటు, ఇతర ఎన్నికల కమిషనర్లు గురువారం భేటీ అయ్యారు. అనంతరం పల్నాడు, అనంతపురం, తిరుపతి జిల్లాలకు చెందిన పలువురు అధికారులపై చర్యలు తీసుకుంటూ ఇసి ఆదేశాలు జారీ చేసింది. పల్నాడు, అనంతపురం ఎస్‌పిలపై సస్పెన్షన్ వేటు వేసిన ఇసి, వారిని తక్షణం విధుల నుండి తొలగించడంతో పాటు, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. పల్నాడు జిల్లా కలెక్టర్‌ను, తిరుపతి ఎస్‌పిలను బదిలీ చేయడంతో పాటు శాఖా పరమైన చర్యలకు ఆదేశించింది. ఈ మూడు జిల్లాలకు చెందిన 12 మంది దిగువస్థాయి అధికారులను సస్పెండ్ చేయడంతో పాటు వారిపైన కూడా శాఖపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపేందుకు సిట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. 'సిట్ పూర్తిస్థాయిలో విచారణ జరిపి, రెండు రోజుల్లో కమిషన్‌కు యాక్షన్ టేకన్ రిపోర్టు సమర్పించాలి. కేసుల వారిగా ఈ నివేదిక ఉండాలి. అదే విధంగా సంఘటనలకు సంబంధించి పూర్తి వివరాలు, అవసరమైన ఇతర సెక్షన్లు జోడించి, ఎఫ్ఐఆర్‌లను అప్‌డేట్ చేయాలి' అని పేర్కొంది. ఈ మేరకు ఎన్నికల కమిషన్ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో సిఎస్, డిజిపిలపై తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు పేర్కొన్న ఇసి 'భవిష్యత్తులో అటువంటి చర్యలు జరగకుండా చూడాలని, ఆమేరకు ఎస్‌పిలకు దిశా నిర్దేశం చేయాలి' అని ఆదేశించింది.

న్యూఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘంతో భేటీ అనంతరం నిర్వచన్ సదన్ నుంచి బయటకు వస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి

కౌంటింగ్ తరువాత 15 రోజులు !

రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల తీవ్రత దృష్ట్యా కౌంటిగ్ అనంతరం 15 రోజుల పాటు కంద్ర బలగాలను రాష్ట్రంలోనే ఉంచాలని ఇసి పేర్కొంది. '25 కంపెనీల సిఎపిఎఫ్ బలగాలు ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. వాటిని కౌంటింగ్ తరువాత కూడా 15 రోజుల పాటు రాష్ట్రంలోనే కొనసాగించాలని హోంశాఖకు సూచిస్తాం. కౌంటింగ్ తరువాత అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆ బలగాలు చూస్తాయి' అని ఇసి తెలిపింది.

ఎన్నికల రోజు మిగతా 5లో

పల్నాడు జిల్లా మాచవరం మండలం పిన్నెల్లిలో పోలీసులు స్వాధీనం చేసుకున్న బాంబులు

పల్నాడులో బాంబుల కలకలం

- హైదరాబాద్‌కు జెసి కుటుంబ సభ్యులు
- గృహ నిర్బంధంలో మంత్రి ఆనంద్‌బాబు, జంగా

2

మళ్లీ గెలుస్తున్నాం

- గతం కంటే ఎక్కువ సీట్లతో చరిత్ర సృష్టిస్తాం
- సిఎం జగన్మోహన్ రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో మరోసారి తామే గెలుపు ఖాయమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. విజయవాడలోని ఐప్యాక్ కార్యాలయంలో టీమ్ సభ్యులతో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి గురువారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019లో 151 అసెంబ్లీ, 22 పార్లమెంట్ స్థానాలో గెలవగా, ఈ సారి అంతకంటే ఎక్కువ స్థానాల్లో విజయం సాధించి చరిత్ర సృష్టించనున్నట్లు చెప్పారు. వైసిపి గెలుపుకోసం కృషి చేసిన టీమ్ సభ్యులను ఆయన అభినందించారు. రాష్ట్రంలో మరోసారి వైసిపి ప్రభంజనం ఖాయమని చెప్పారు. జూన్4వ తేదీన రాబోయే ఫలితాలను చూసి దేశం మొత్తం షాక్ అవుతుందన్నారు. ఫలితాల తర్వాత దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తుందన్నారు. ఐప్యాక్ మాజీ అధినేత పశాంత్ కిషోర్ రాష్ట్రంలో ఫలితాలపై చెప్పిన జోస్యాన్ని ఆయన ప్రస్తావించారు. టీమ్ కృషి వల్లే ఐ ప్యాక్ గతంలో మంచి ఫలితాలను సాధించిందని చెప్పారు. ప్రశాంత్ కిషోర్ ఒక్కరే చేసిందేమి లేదన్నారు. ఇప్పుడు కూడా టీమ్ కృషే సానుకూల ఫలితాలు తీసుకువస్తుందని అన్నారు. ప్రశాంత్ కిషోర్ అంచనాలకు భిన్నంగా ఫలితాలు ఉంటాయని చెప్పారు. తాము ప్రభుత్వ సేవలకు కూడా ఐప్యాక్‌ను వినియోగించుకున్నామని, అందువల్ల వారికి ప్రజలతో మరింతగా అనుబంధమేర్పడిందని చెప్పారు. వచ్చే ప్రభుత్వంలో ఐదేళ్లపాటు ప్రజలకు ఇంకా ఎక్కువ మేలు చేద్దామని ఐప్యాక్ సభ్యుల నుద్దేశించి అన్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రయాణం ఇలాగే కొనసాగుతుందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

ఐప్యాక్ ప్రతినిధులతో సెల్ఫీ దిగుతున్న వైయస్ జగన్మోహన్‌రెడ్డి

విదేశీ పర్యటనకు సిఎం జగన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం రాత్రి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ఆయనతోపాటు సతీమణి వైఎస్ భారతి, ఓటు వేసేందుకు రాష్ట్రానికి వచ్చిన ఇద్దరు కూతుర్లు వైఎస్ హర్షరెడ్డి, వైఎస్ వర్షారెడ్డితో కలిసి మొదట లండన్‌కు వెళ్లనున్నారు. ఈ నెల 13న పులివెందులలో సిఎం కుటుంబ సభ్యులంతా ఓటుహక్కును వినియోగించుకున్న విషయం తెలిసిందే. శుక్రవారం రాత్రి గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరనున్నారు. ఎన్నికల కౌంటింగ్ జూన్ 4న వున్నందున సిఎం జగన్ బ్రిటన్, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్ దేశాల్లోని పలు ప్రాంతాల్లో కుటుంబ సభ్యులతో గడిపేందుకు వెళ్లనున్నారు. ఈ నెలాఖరుకు రాష్ట్రానికి రానున్నారు.

ఎమ్మెల్సీ జంగాపై అనర్హత వేటు

- వివరణ తీసుకోకుండా చర్యలా? : జంగా

ప్రజాశకి-గుంటూరు జిల్లా ప్రతినిధి

శాసన మండలి సభ్యులు జంగా కృష్ణమూర్తిపై అనర్హత వేటు వేస్తూ మండలి ఛైర్మన్ కొయ్యే మోషెన్ రాజు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు బుధవారం అర్ధరాత్రి ఉత్తర్వులు వెలువడ్డాయి. వైసిపి నుంచి ఎమ్మెల్సీగా గెలిచిన ఆయన రెండు నెలల క్రితం టిడిపిలో చేరారు. వైసిపి పాలనపై విమర్శలు గుప్పించిన నేపథ్యంలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద జంగాపై చర్యలు తీసుకోవాలని పార్టీ ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి మండలి ఛైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మండలి ఛైర్మన్ విచారించి చర్యలు తీసుకున్నారు. తనపై అనర్హత వేటు వేయడాన్ని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి ఖండించారు. తన నుంచి వివరణ తీసుకోకుండా చర్య తీసుకున్నారని ఆయన గురువారం గుంటూరులో మీడియా సమా వేశంలో పేర్కొన్నారు. నాలుగేళ్ల క్రితం పార్టీ మారిన వారిపై ఎన్నికల ముందు చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. 2011లో వైసిపిలో చేరిన బిసి నాయకుడిని తాను ఒక్కడినేనని ఆయన తెలిపారు. గురజాల ఎమ్మెల్యే టికెటు ఇస్తానని చెప్పి జగన్ మాట తప్పారన్నారు. టిడిపిలో గెలిచి వైసిపిలో చేరిన ఎమ్మెల్యేలను ఎందుకు అనర్హత వేటు వేయలేదని ప్రశ్నించారు. వైసిపిలో బిసిలకు పదవులు ఇవ్వలేదని, బిసిలకు తగిన గౌరవం లేకపోవడం వల్లే తాను టిడిపిలో చేరినట్టు తెలిపారు.

హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

- భారీగా ట్రాఫిక్ జామ్
- కొట్టుకుపోయిన వాహనాలు
- పిడుగుపాటుకు నలుగురు మృతి

2

కృష్ణా సిమెంటు కార్మికులకు నష్టపరిహారం ఇప్పించాలి

- సిఎస్‌కు సిపిఎం లేఖ

2

పురిటినొప్పులతో బాధపడుతున్న గిరిజన మహిళను డోలీలో ఆస్పత్రికి తరలిస్తున్న కుటుంబ సభ్యులు

డోలీలోనే గిరిజన మహిళ ప్రసవం

- తల్లీబిడ్డ క్షేమం

ప్రజాశక్తి-శృంగవరపుకోట (విజయనగరం)

పురిటినొప్పులతో బాధపడుతున్న ఓ గిరిజన మహిళను డోలీలో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రసవించిన ఘటన విజయనగరం శృంగవరపుకోట పంచాయతీ రేగ పుణ్యగిరిలో గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. రేగ పుణ్యగిరికి చెందిన వంతల సుబ్బారావు భార్య వంతల కుషాయికి నెలలు నిండడంతో గురువారం పురిటి నొప్పులు మొదలయ్యాయి. సుబ్బారావు, కుటుంబ సభ్యులు డోలీ మోతతో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే ఆమె మగ బిడ్డను ప్రసవించింది. తల్లీ బిడ్డను స్థానిక ఏరియా ఆస్పత్రిలో చేర్పించారు. ప్రస్తుతానికి ఇద్దరు క్షేమంగానే ఉన్నారని, ఆమెకు ఇది ఐదవ సంతామనమని సుబ్బారావు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆదివాసి గిరిజన సంఘం నాయకుడు జరత గౌరీష్, సిపిఎం నాయకుడు మద్దిల రమణ మాట్లాడుతూ.. గిరిజన గ్రామాలను 5వ షెడ్యూల్లో చేర్చి ఉంటే ఈ డోలీ దుస్థితి ఉండేది కాదని, కావాలనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయట్లేదని అన్నారు. గిరిజన ప్రాంతాలన్నింటినీ ఐటిడిఎ పరిధిలో చేర్చి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.

నేటి నుంచి ఇ-ఆఫీస్ మూసివేత

- ఫైళ్ళను మాయం చేసేందుకేనని ఆరోపణలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర పరిపాలనకు ఆయువుపట్టులాంటి ఇ-ఆఫీస్‌ను నేటి నుంచి కొద్ది రోజులపాటు మూసివేయనున్నారు. ప్రస్తుతం ఉన్న సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేసేందుకు ఈ చర్య చేపడుతున్నట్లు అధికారులు ప్రకటించారు. అయితే, పోలింగ్ ప్రక్రియ జరిగి, ఫలితాల కోసం ఎదురు చూస్తున్న ప్రస్తుత సమయంలో దీనిని మూసివేయాలని నిర్ణయించడం పట్ల అధికారుల్లోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తెలుగుదేశం పార్టీ యైతే ఈ నిర్ణయంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. గత ప్రభుత్వంలో చేసిన తప్పుడు నిర్ణయాలకు సంబంధించిన ఫైలును మాయం చేసేందుకే ఇ - ఆఫీసును మూసివేస్తున్నారని ఆ పార్టీ నాయకులు అంటున్నారు. టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు సైతం ఇదే అంశాన్ని రాష్ట్ర గవర్నర్ దృష్టికి తీసుకువెళ్లాడు. చాలాకాలంగా పేపర్ వర్క్‌పైనే ఆధారపడిన, పేపర్ ఫైళ్లతోనే పాలనను నడిపించిన ప్రభుత్వం తరువాత కాలంలో ఇ-ఆఫీస్ ద్వారా పాలనను సాగించింది. కాగితం అన్నది లేకుండానే మొత్తం పాలన సాఫ్ట్‌వేర్‌తోనే నడిపిస్తోంది. దీనివల్ల పాలనలో వేగం కూడా పెరిగింది. అయితే దీనిని అభివృద్ధి పేరిట 17వ తేదీ నుంచి 25వ తేదీ వరకు నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర పరిధిలోని ఎన్ఐసి సూచనల మేరకే దీనిని నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

ఇప్పుడున్న సాఫ్ట్‌వేర్‌ను ఇకపై 7.ఎక్స్ కు మార్పు చేయనున్నట్లు ఇ-ఆఫీస్ వెబ్‌సైట్‌లో ప్రకటించడం గమనార్హం.అయితే ఈ చర్య వల్ల ఇ-ఫైళ్ల తారుమారయ్యే అవకాశాలు ఉంటాయని కొందరు అధికారులు అంటున్నారు. రాష్ట్రంలో పూర్తిస్థాయి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ తరహా కార్యక్రమాలు చేపట్టడం మేలన్న అభిప్రాయం వీరిలో వ్యక్తమవుతోంది.

అనుమానాలకు తావిస్తోంది : చంద్రబాబు

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం అనుమానాలకు తావిస్తోందని చంద్రబాబు ఆరోపించారు. ఈ మేరకు ఆయన గవర్నర్‌కు సుదీర్ఘ లేఖ రాసారు. ఇప్పటికే అనేక దస్త్రాలు మాయమయ్యాయని, సిఐడి చేతుల్లో ఉన్న పత్రాలను కూడా కాల్చివేశారని లేఖలో పేర్కొన్నారు. వీటిపై ఎన్నికల కమిషన్ కూడా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అందుకే అన్ని శాఖాధిపతుల కార్యాలయాల్లో సిసి కెమేరాలు ఏర్పాటుచేయాలని, అన్ని ఫైళ్లు భద్రపరిచేలా సిఎస్‌ను ఆదేశించాలని ఆయన కోరారు. ప్రధానంగా 2019 నుంచి ఉన్న ఫిజికల్, డిజిటల్ డాక్యుమెంట్లను భద్రపరిచేలా సిఎస్‌కు ఆదేశాలు జారీ చేయాలని చంద్రబాబు కోరారు.

చెరువులో జారిపడి ముగ్గురు చిన్నారులు మృతి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ (తిరుపతి జిల్లా)

తిరుపతి జిల్లా వడమాలపేట మండలంలో విషాదం చోటు చేసుకుంది. ఆలయ దర్శనం కోసం చెరువులో కాళ్లు శుభ్రం చేసుకునేందుకు దిగి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..శ్రీబొమ్మరాజపురం గ్రామానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ పి.బాబు, విజయ దంపతులకు ముగ్గురు పిల్లలు ఉషిక (17), చరిత (14), రిషిక (10) ఉన్నారు. గురువారం సాయంకాలం గ్రామంలోని ఆలయ దర్శనానికి తల్లి విజయ, ముగ్గురు చిన్నారులు వెళ్లారు. కాళ్లు శుభ్రం చేసుకునేందుకు గుడి సమీపంలోని చెరువు వద్దకు చిన్నారులు వెళ్లారు. ప్రమాదవశాత్తు కాలు జారి ఒకరి తర్వాత మరొకరు చెరువులో పడిపోయారు. లోతు ఎక్కువగా ఉండడంతో ఒడ్డుకు చేరుకోలేక ఊపిరాడక ముగ్గురు చనిపోయారు. ఎంతసేపటికి పిల్లలు రాకపోవడంతో గుడి వద్ద విజయ..చెరువు వద్దకు వెళ్లారు. గ్రామస్తుల సహాయంతో చిన్నారులను వారు ఒడ్డుకు చేర్చి పుత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే చిన్నారులు మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు.

నేటి నుంచి డి సెట్ హాల్ టికెట్లు

- మే 24న ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని ప్రాథమిక ఉపాధ్యాయ శిక్షణ కళాశాలల్లో ప్రవేశం కోసం నిర్వహించే డి సెట్-2024కు సంబంధించిన హాల్ టికెట్లను శుక్రవారం నుంచి వెబ్‌సైట్‌లో నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పాఠశాల విద్యాశాఖ కమిషనరు ఎస్ సురేష్‌కుమార్ తెలిపారు. ఈ నెల 24న పరీక్షను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. డి సెట్-24 కోసం గత నెల 22న నోటిఫికేషన్ జారీ చేశామన్నారు. అభ్యర్థులు ఈ ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను http//:cse.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత వివరాలను సరిచూసుకోవాలన్నారు. ఏవైనా తప్పులున్నట్లయితే 8125046997, 8121947387 నెంబర్లకు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు. అధికారులు తప్పులను సవరించి, హాల్ టికెట్లను తిరిగి వెబ్‌సైట్‌లో పెడతారన్నారు.

డెంగీ నివారణకు చర్యలు

- వైద్యారోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎమ్‌టి కృష్ణబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో డెంగీ నివారణకు వైద్యారోగ్యశాఖ పటిష్ట చర్యలు తీసుకుంటోందని వైద్యారోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎమ్‌టి కృష్ణబాబు తెలిపారు. జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా గురువారం మంగళగిరిలో ఆయన పోస్టరును ఆవిష్కరించారు. అనుమానాస్పద డెంగీ జ్వరాల రక్త నమూనాలను సేకరించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 54 డెంగీ నిర్ధారణ కేంద్రాల్లో పరీక్షించి తగు చికిత్స, నివారణ చర్యలు తీసుకోవాలని కృష్ణబాబు అన్నారు. అన్ని ప్రభుత్వ ఆస్పత్రులతోపాటు ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. వైద్యారోగ్యశాఖ కమిషనరు ఎస్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ.. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని దోమల ద్వారా వచ్చే వ్యాధులపై ప్రజలకు వివిధ మాధ్యమాల ద్వారా పూర్తి అవగాహన కల్పించాలన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

ప్రజలకు పవన్ కృతజ్ఞతలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు చూపించిన ప్రేమకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సుస్థిర ప్రభుత్వం, సంక్షేమం, అభివృద్ధి, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఈ ఎన్నికల్లో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వాములు అయినందుకు అభినందనలు తెలియజేశారు. 'అత్యధికంగా 81.86 శాతం ఓటర్లు రాజ్యాంగం కల్పించిన హక్కును వినియోగించుకోవడం చాలా ఆనందాన్ని కలిగించింది. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎన్నికల సంఘం అధికారులు, అధికార యంత్రాంగం చేపట్టిన చర్యలను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. అలాగే ఎన్నికల ప్రాముఖ్యం గురించి ప్రజల్లో అవగాహన కల్పించడంలో మీడియా, పౌరసంఘాల వారు పోషించిన బాధ్యతాయుత పాత్రకు ధన్యవాదాలు' అని ఆయన పేర్కొన్నారు. కాగా, పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు, టిడిపి ఇన్‌ఛార్జి ఎస్‌విఎస్‌ఎన్ వర్మకు కూడా ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

గంగమ్మకు సారె సమర్పించిన టిటిడి ఛైర్మన్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి తాతయ్యగుంట గంగమ్మకు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, వైసిపి తిరుపతి అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి తమ కుటుంబాలతో సహా గురువారం సారె సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కు తీర్చుకున్నారు. పద్మావతిపురంలోని భూమన నివాసం వద్ద ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారి ఆలయానికి శోభాయాత్ర చేపట్టారు. నవదుర్గలు, తప్పెటగుళ్లు, డప్పులు, తీన్‌మార్, కీలు గుర్రాలు, కొమ్ము కొయ్య, దింసా, పగటి వేషగాళ్లు, పులి వేషాలు, గరగల్లు, బోనాల కళా ప్రదర్శలు ఆకట్టుకున్నాయి. భూమన నివాసం వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో వైసిపి తిరుపతి ఎంపి అభ్యర్థి గురుమూర్తి, ఎమెల్సీ సిపాయి సుబ్రమణ్యం, శ్వేత డైరెక్టర్ భూమన్, నగర మేయర్ డాక్టర్, శిరీష పాల్గొన్నారు. అనంతరం మీడియాతో కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ గత మూడేళ్లుగా గంగమ్మ తల్లి జాతర ఉత్సవాలను రాష్ట్ర పండుగగా జరపడానికి ప్రభుత్వం అంగీకరించడంతో సంబరంగా జరుపుతున్నామని తెలిపారు.

ఇసుక తవ్వకాలపై 'సుప్రీం' మరోసారి ఆగ్రహం

- జిల్లాల్లో ప్రత్యేక కమిటీలు ఏర్పాటుకు ఆదేశం
- 4 రోజుల్లోపు ఇసుక అక్రమ మైనింగ్ నిలిపేయాలి
- క్రిమినల్ చర్యలకు ఆదేశం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలపై అత్యున్నత న్యాయస్థానం మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ ఆదేశాలను పెడచెవిన పెట్టి, యథేచ్ఛగా ఇసుక అక్రమ తవ్వకాలు కొనసాగిస్తున్నారని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇసుక అక్రమ తవ్వకాలను నిలిపేయడానికి ప్రతి జిల్లాలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం ఆదేశించింది. రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన ధర్మాసనం గురువారం ఆదేశాలు జారీ చేసింది. కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులతో సహా వివిధ శాఖల అధికారులతో కమిటీల ఏర్పాటుకు ఆదేశించింది. ఫిర్యాదులు, పరిష్కారం కోసం ఒక ప్రత్యేక వ్యవస్థను తీసుకురావాలని మార్గదర్శకాల్లో ధర్మాసనం పేర్కొంది. ఒక టోల్ ఫ్రీ నెంబర్, మెయిల్ ఐడి ఏర్పాటుచేసి, సాధారణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్దేశం చేసింది. ఈ వ్యవస్థకు వచ్చే ఫిర్యాదులను జిల్లా కమిటీలకు పంపి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చింది. రెండు, మూడు రోజుల్లో ఈ వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రధాన ప్రతివాదిగా ఉన్న దండా నాగేంద్ర కుమార్‌కు సమాచారం ఇవ్వాలని సూచించింది.

నాలుగు రోజుల్లోపు ఇసుక అక్రమ మైనింగ్ జరుగుతున్న రీచ్‌లను సందర్శించి అక్కడి కార్యకలాపాలు నిలిపేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాల్లో పేర్కొంది. ఇసుక అక్రమ తవ్వకాలను నిషేధించడానికి పెద్దయెత్తున పబ్లిసిటీ ఇవ్వాలని తెలిపింది. తమ ఆదేశాలను ఉల్లంఘిస్తే, కోర్టు ధిక్కార చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. కమిటీలోని అధికారులు సుప్రీంకోర్టు నియమించిన అధికారులుగా గుర్తెరిగి విధులను నిర్వర్తించాలని ధర్మాసనం హెచ్చరించింది. ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కూడా ఆదేశాల్లో ధర్మాసనం పేర్కొంది. ఎపిలో యథేచ్ఛగా ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని సుప్రీంకోర్టుకు కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వశాఖ మధ్యంతర నివేదిక సమర్పించింది. కేంద్ర మంత్రిత్వశాఖ కమిటీ ధ్రువీకరణతో ధర్మాసనం మార్గదర్శకాలు జారీ చేసింది. రూ.10 వేల కోట్లకు పైగా ఇసుక అక్రమ రవాణా జరిగిందని సుప్రీంకోర్టు దృష్టికి ప్రతివాది దండా నాగేంద్ర కుమార్ తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా పేర్కొన్నారు. గత నెల 29న, ఈ నెల 10న సుప్రీంకోర్టు ఆదేశాల తరువాత కూడా, ఎపి ప్రభుత్వం కొనసాగిస్తున్న ఇసుక అక్రమ తవ్వకాల ఫొటోలు, ఆధారాలను ధర్మాసనం ముందు ప్రతివాది దండా నాగేంద్ర కుమార్ ఉంచారు. జిపిఎస్ మ్యాపింగ్ కెమెరాతో సేకరించిన ఆధారాలు, మీడియాలో వచ్చిన కథనాలను సుప్రీంకోర్టుకు సిద్ధార్థ లూథ్రా అందించారు. అక్రమ ఇసుక దారులు, రాష్ట్ర ప్రభుత్వం కలిసే నడుచుకుంటున్నారని లూథ్రా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, కంపెనీలు ఒకరి చేతిలో ఒకరుగా కలిసిమెలిసి అక్రమ ఇసుక మైనింగ్ చేస్తున్నారని వివరించారు. కేంద్ర పర్యావరణ, అటవీశాఖ అధికారులు కూడా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయికి వెళ్లి ఇసుక అక్రమ తవ్వకాలు ఆపేశారా? లేదా? అన్నది తనిఖీ చేయాలని ధర్మాసనం ఆదేశించింది. కేంద్ర అధికారులు సందర్శించే విషయాన్ని రాష్ట్ర అధికారులకు చెప్పాల్సిన అవసరం లేదని, సమాచారం కూడా ఇవ్వొద్దని ఆదేశాల్లో స్పష్టంగా పేర్కొంది. ఇసుక అక్రమ తవ్వకాలపై వచ్చిన ఫిర్యాదులపై చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే తీసుకున్న చర్యలను వివరిస్తూ ఎపి ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. ఆ వివరాలు పట్టించుకోకుండా, ధర్మాసనం మార్గదర్శకాలు జారీ చేసింది. జులై 9 లోపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదిక అందించాలని ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణ జులై 15న చేపడతామని, అప్పటిలోగా ఇతర వివరాలు కూడా కోర్టుకు అందించాలని సూచించింది.

చంద్రబాబు ప్రోద్బలంతోనే దాడులు

- గవర్నరుకు వైసిపి ఫిర్యాదు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పోలింగ్ అనంతరం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రోద్బలంతోనే వైసిపి నాయకులు, కార్యకర్తలపై దాడులు జరిగాయని వైసిపి పేర్కొంది. తక్షణమే చంద్రబాబు, దాడుల్లో ప్రత్యక్షంగా పాల్గొన్న టిడిపి నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంత్రులు బొత్స సత్యనారాయణ, మేరుగ నాగార్జున, మాజీ మంత్రి పేర్ని నాని, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, వైసిపి గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు అంకంరెడ్డి నారాయణమూర్తి తదితరులు గవర్నరు జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం మంత్రి బొత్స మీడియాతో మాట్లాడుతూ.. పోలింగ్ రోజు, పోలింగ్ తర్వాత వైసిపి కార్యకర్తలపై టిడిపి పెద్దయెత్తున దాడులకు తెగబడిందని విమర్శించారు. పల్నాడు, అనంతపురం తదితర జిల్లాల్లో పోలీసు అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. పోలీస్ అధికారులను ఇసి మార్చిన చోటే హింసాత్మక సంఘటనలు ఎక్కువ జరిగాయన్నారు. హింస జరుగుతున్న ప్రాంతాల్లో ఉన్న పోలీసుల పనితీరుపై ముందుగా ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా పక్షపాతంగా వ్యవహరించారని విమర్శించారు. దీపక్ మిశ్రాపై న్యాయ విచారణ చేయాలని డిమాండ్ చేశారు.

పోలీసుల ఉదాసీనత వల్లే శాంతిభద్రతల సమస్యలు

- టిడిపి అధినేత చంద్రబాబు

ప్రజాశక్తి-అమరాతి బ్యూరో

వైసిపి మూకలు చేస్తున్న దాడుల విషయంలో పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించడం వల్లే రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పోలింగ్ అనంతరం వైసిపి రౌడీల దాడులను అదుపు చేయడంలో పోలీసులు విఫలమవుతున్నారని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పల్నాడులో ఇప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని, వైసిపి రౌడీ మూకలు ఇళ్లల్లో బాంబులు, మారణాయుధాలు పెట్టుకుని దాడులకు తెగబడుతున్నారని ఆరోపించారు. పోలీసులు పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించి గూండాలను అరెస్టు చేయాలని, మాచర్లలో మారణహోమానికి కారణమైన ఎమ్మెల్యే పిన్నెల్లిపై కేసులు పెట్టి వెంటనే అరెస్టు చేస్తే తప్ప అక్కడ దాడులు ఆగే పరిస్థితి లేదన్నారు. టిడిపికి ఓటు వేశారన్న కారణంతో నలుగురు మహిళలపై విశాఖలో దారుణంగా దాడి చేశారని ఆరోపించారు. అలాగే విజయవాడ భవానీపురంలో పోలింగ్ రోజు జరిగిన దాడి కేసులో నిందితుడు, వైసిపి నేత పోలీస్ స్టేషన్ నుంచి పారిపోవటం పోలీసుల ఉదాసీన వైఖరికి నిదర్శనమని చంద్రబాబు విమర్శించారు.

పల్నాడులో బాంబుల కలకలం

- హైదరాబాద్‌కు జెసి కుటుంబ సభ్యులు
- గృహ నిర్బంధంలో మంత్రి ఆనంద్‌బాబు, జంగా

ప్రజాశక్తి- యంత్రాంగం

సార్వత్రిక ఎన్నికల అనంతరం అనంతపురం జిల్లా తాడిపత్రి, పల్నాడు జిల్లా మాచర్ల, తిరుపతిలో చోటు చేసుకున్న ఘర్షణలతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పల్నాడు జిల్లాలోని పలు గ్రామాల్లో 19 కంపెనీల సిఆర్‌పిఎఫ్ బలగాలు మకాం వేశాయి. ఈనెల 12 నుంచి 14 వరకు జరిగిన ఘర్షణలలో నిందితులను గుర్తించే పనిలో పోలీసు యంత్రాంగం నిమగ్నమైంది. ఘర్షణలకు బాధ్యుడిగా గుర్తిస్తూ కారంపూడి సర్పంచ్ రామావత్ తేజానాయక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కౌంటింగ్ పూర్తయ్యే వరకూ తిరుపతి సిటీలో 144 సెక్షన్ కొనసాగుతుందని ఎన్నికల అధికారి తెలిపారు. తాడిపత్రిలో జెసి కుటుంబసభ్యులందరినీ హైదరాబాద్‌కు తరలించారు. పల్నాడులో మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు, జంగా కృష్ణమూర్తిని గృహ నిర్బంధంలో ఉంచారు.

పల్నాడు జిల్లా మాచవరం మండలం పిన్నెల్లి, ముప్పాళ్ల మండలం మాదల గ్రామాల్లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. టిడిపి, వైసిపి నేతల ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో 50 నాటు, పెట్రోలు బాంబులు వేటకొడవళ్ళు, గొడ్డళ్లు స్వాధీనం చేసుకున్నారు. పెట్రోల్ బాంబులు తయారు చేసే వ్యక్తిని, ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అలాగే మాదలలో 29 పెట్రోలు బాంబులను స్వాధీనం చేసుకున్నామని పల్నాడు జిల్లా ఎస్‌పి బిందుమాధవ్ తెలిపారు. అల్లర్లు జరిగిన ప్రాంతాలను పరిశీలించేందుకు వెళ్తున్న మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు, జంగా కృష్ణమూర్తిని గుంటూరులో పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు. జిల్లాలో టిడిపి, వైసిపి అభ్యర్థుల కదలికలపై పోలీసులు నిఘా వుంచారు. జిల్లాలో 144 సెక్షన్ నేపథ్యంలో మాచర్ల, పిడుగురాళ్ల, గురజాల, నర్సరావుపేట తదితర ప్రాంతాల్లో వ్యాపార కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి. వందమందికిపైన కేసు నమోదు చేశామని, 22 మందిని రిమాండ్‌కు తరలించామని, 200 మందిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని ఎస్‌పి బిందుమాధవ్ మీడియాకు తెలిపారు.

పల్నాడు జిల్లా మాచవరం మండలం పిన్నెల్లిలో పోలీసులు స్వాధీనం చేసుకున్న బాంబులు

తాడిపత్రిలో ఇరు పార్టీలకు చెందిన దాదాపు 91 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఉరవకొండ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచగా వారందరికీ కౌంటింగ్ ముగిసేంత వరకు రిమాండ్ విధించారు. పలువురు ముఖ్యనేతలను పోలీ సులు అదుపులోకి తీసుకుని పక్క జిల్లాలకు తరలించారు. జెసి ప్రభాకర్‌రెడ్డి ఇంట్లో పని చేస్తున్న పని మనుషులను సైతం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న జెసి.దివాకర్‌రెడ్డి తనయుడు పవన్ కుమార్‌రెడ్డి హైదరాబాద్ నుంచి తాడిపత్రికి వచ్చారు. తాడిపత్రిలో ఉండడానికి వీలు లేదని జెసి కుటుంబ సభ్యులందరినీ హైదరాబాద్‌కు తరలించారు. తాడిపత్రిలో పరిస్థితి అదుపులోకి వచ్చేంత వరకు 144 సెక్షన్ కొనసాగుతుందని పోలీసులు తెలియజేశారు.

తిరుపతి పద్మావతి మహిళా యూనివర్సిటీ వద్ద పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. రెండు బెటాలియన్లను గురువారం నగరానికి రప్పించారు. యూనివర్సిటీ సమీపంలో దుకాణాలు, షాపులను మూసివేయించారు. గంగమ్మ జాతర నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలు చోటు చేసుకోకుండా నిఘాను పెంచారు. 144 సెక్షన్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రజలెవ్వరూ గుంపులు, గుంపులుగా బయటకు రావద్దని క్యాన్వాస్ నిర్వహించారు.

కోర్టు కేసుల నెపంతో... కాంట్రాక్టర్లకు భారీగా చెల్లింపులు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

కాంట్రాక్టర్లకు భారీగా బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. న్యాయస్థానాల్లో ఉన్న కేసులను సాకుగా చూపిస్తూ ఈ చెల్లింపుల పర్వానికి తెరతీస్తున్నట్లు సమాచారం. వేల కోట్ల రూపాయల బిల్లులను వీలయినంత త్వరగా చెల్లించడానికి ఆర్థిక శాఖ కూడా కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. ఎన్నికల ఫలితాల వెల్లడి అయ్యేలోపులే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. దీనిలో భాగంగా కోర్టు కేసుల్లో ఉన్న బిల్లుల వివరాలను అత్యవసరంగాఆర్థికశాఖ తెప్పించు కుంటోంది. కొన్నేళ్లుగా ఈ బిల్లులను చెల్లించకపోవడం వల్ల బిల్లుల భారం కూడా ఏటా పెరిగిపోతోంది. అందుకే తాజాగా ఆర్థిక శాఖ ఇతర శాఖలన్నింటికీ సర్క్యులర్ జారీ చేసింది. ఏ శాఖలో ఎంత బకాయిలు ఉన్నాయి, వాటిల్లో కోర్టు కేసులకు సంబంధించి ఎన్ని ఉన్నాయి, వాటి మొత్తం ఎంత అన్న వివరాలు తక్షణమే సమర్పించాలని ఆ సర్క్యులర్‌లో సూచించారు. ప్రధానంగా ఆరు కేటగిరీలుగా ఈ వివరాలు సమర్పిం చాలని నిర్దేశించారు. సిఎఫ్‌ఎంఎస్‌లో పొందుపరిచి, నిధుల్లేక చెల్లింపులు జరగకుండా ఉల్లంఘన కేసులను ఎదుర్కొంటున్న బిల్లులను తొలి కేటగిరీగా చేర్చారు. అలాగే సిఎఫ్‌ఎంఎస్‌లోకి చేరకుండా కోర్టు ఉల్లంఘన కేసులు ఎదుర్కొంటున్న వాటిని రెండో కేటగిరీగా, న్యాయస్థానాల నుంచి బిల్లుల చెల్లింపులపై వచ్చిన తీర్పులను మూడు, నాలుగు కేటగిరీలుగా, కొత్తగా కోర్టుల్లో దాఖలైన పిటిషన్ల బిల్లులను ఐదు, ఆరు కేటగిరీలుగా పేర్కొంటూ వాటి వివరాలు హుటాహుటిన సమర్పించాలని అన్ని శాఖల కు ఆదేశాలు వెళ్లాయి. ఎన్నికల ఫలితాలు వెలువడే జూన్ నాలుగులోపలే ఈ చెల్లింపులు పూర్తి చేయాలని నిర్ణయించినట్లు సమాచారం.

కృష్ణా సిమెంటు కార్మికులకు నష్టపరిహారం ఇప్పించాలి

- సిఎస్‌కు సిపిఎం లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కృష్ణా సిమెంటు కంపెనీ యాజమాన్యం అక్రమ లాకౌట్ వల్ల కార్మికులకు రావాల్సిన నష్టపరిహారం ఇప్పించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డికి లేఖ రాశారు. ఎసిసి సిమెంటు కంపెనీకి చెందిన గుంటూరు జిల్లా తాడేపల్లిలోని కృష్ణా సిమెంటు యాజమాన్యం 1993లో అక్రమ లాకౌట్ ప్రకటించిందని తెలిపారు. దీనిపై అప్పటి రాష్ట్ర ప్రభుత్వం లాకౌట్ అక్రమమని జిఓ ఇచ్చిందని పేర్కొన్నారు. అయినా కంపెనీ యాజమాన్యం నిరంకుశంగా వ్యవహరించడంతో కార్మికులు హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. కంపెనీ సంబంధిత ఆస్తులు అమ్మి కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. ఆస్తులను ఎవరైతే వేలం పాటలో పాడుకుంటారో వారే కార్మికులకు బకాయిలు చెల్లించాలని వేలం షరతుల్లో పొందుపరిచిందని అన్నారు. లాకౌట్ ప్రకటించి ఇప్పటికి 31 ఏళ్లు పూర్తయిందని, 150 మందికిపైగా కార్మికులు చనిపోయారని పేర్కొన్నారు. దీనిపై జోక్యం చేసుకుని కంపెనీ నుండి కార్మికులకు రావాల్సిన నష్టపరిహారం ఇచ్చేలా కృషి చేయాలని, అందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు.

ల్యాండ్ టైట్లింగ్ యాక్టు మంచిదే

- నీతి ఆయోగ్ సమర్థన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన ల్యాండ్ టైట్లింగ్ యాక్టు మంచిదేనని, దీనివల్ల రైతులకు లాభం కలుగుతుందని నీతి ఆయోగ్ సమర్థించుకుంది. ల్యాండ్ టైట్లింగ్ యాక్టుపై జర్నలిస్టు వెంకటేష్ సమాచార హక్కు చట్టం కింద అడిగిన ప్రశ్నకు గురువారం నీతి ఆయోగ్ (వాటర్ అండ్ ల్యాండ్ రిసోర్స్ డివిజన్) సమాధానం పంపించింది. ఈ చట్టం కింద భూములకు రక్షణ ఉంటుందని, సర్వహక్కులూ ఉంటాయని తెలిపింది. దీనివల్ల భూ పరిపాలన మరింత సులువు అవుతుందని పేర్కొంది. ఈ చట్టంతో భూములు లాక్కునే పరిస్థితి ఉండదని పేర్కొందని వివరించారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్టు వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు చెబుతున్న నేపథ్యంలో ఈ సమాధానం ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు టిడిపి పొత్తుపెట్టుకున్న బిజెపి... ప్రధాని మోడీ నీతి ఆయోగ్ ఛైర్మన్‌గా ఉన్నారు. ఒకవైపు చంద్రబాబు నాయుడు అది అన్యాయమైన చట్టం అని చెబుతుంటే నీతి ఆయోగ్ మాత్రం మంచి చట్టమని పేర్కొనడం చర్చనీయాంశమైంది.

ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ డి ఆదినారాయణ, నాయకులు శ్రీనివాసరావు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారానికి 1190వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో స్టీల్ ఎంఎంఎస్‌ఎం, ఎస్‌టిఎం విభాగాల కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ వల్లే విశాఖ ఇంతలా అభివృద్ధి చెందిందన్నారు. ప్లాంట్ చుట్టూ అనేక అనుబంధ పరిశ్రమలు ఏర్పడటంతో ఎంతో మందికి ఉపాధి లభించిందని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కేంద్రం కాలరాయాలని చూడటం సరికాదన్నారు. కార్మిక హక్కులను పరిరక్షించుకుంటేనే కార్మికవర్గం ఉన్నతంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు ఉంటేనే రిజర్వేషన్లు పటిష్టంగా అమలవుతాయని తెలిపారు.

దేశంలో అధికార మార్పిడి తప్పదు

- సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

'దేశంలోనూ, రాష్ట్రంలోనే అధికార మార్పిడి తప్పదు. పాలకుల విధానాలతో విసుగెత్తిన జనం... తమ అభిప్రాయాన్ని ఓటు రూపంలో చూపటానికి పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. కేంద్రంలో బిజెపికి పరాభవం తప్పదు. ఉత్తర భారత దేశంలో బిజెపికి ఎదురు దెబ్బ తగులుతోంది. అందుకే దక్షిణాదిపై వారు దష్టి సారించారు. మోడీ చేతిలో కేంద్ర ఎన్నికల కమిషను కీలు బొమ్మగా మారింది' అని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. తిరుపతి నగరం బైరాగపట్టెడలో గల గంధమనేని శివయ్య భవన్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. మెడికి అనుకూలంగా ఎన్నికలు జరిగే విధంగా కేంద్ర ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోందన్నారు. అందుకే వారణాసి ప్రాంతంలో చివరి విడత ఎన్నికలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసిందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో ఉత్తర భారతంలో ఎన్‌డిఎ కూటమి 40 నుంచి 45 శాతం సీట్లు కోల్పోతుందన్నారు.

మహిళా ఓటర్ల మొగ్గు ఎటు?

- 21 పార్లమెంట్ నియోజకవర్గాల్లో వారి పోలింగే అధికం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఇటీవల ముగిసిన సార్వత్రిక ఎన్నికల్లో మహిళలు పెద్ద సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకోవడం చర్చనీయాంశమైంది. పెద్ద సంఖ్యలో పోలింగ్ బూత్‌లకు తరలివచ్చిన మహిళలు ఎటువైపు మొగ్గు చూపారన్నది ఆసక్తికరంగా మారింది. వైసిపితో పాటు టిడిపి-జనసేన-బిజెపి కూటమి నేతలు ఎవరికి వారు ఈ ఓట్లపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల కమిషన్ లెక్కల ప్రకారం రాష్ట్రంలో మొత్తం 4,13,30,281 (3421 థర్డ్ జెండర్ ఓటర్లు మినహాయించి) ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు 2,02,74,144 కాగా మహిళా ఓటర్లు 2,10,56,137. దాదాపు 7,81,993 మహిళా ఓటర్లు పురుషులకంటే అధికంగా ఉన్నారు. వీరిలో ఓటు హక్కు వినియోగించుకున్న 3,33,39,043 మంది ఓటర్లలోనూ మహిళలే అధికం. ఇసి ప్రకటన ప్రకారం 1,64,30,359 మంది పురుషులు ఓటు హక్కు వినియోగించుకోగా, 1,69,08,684 మంది మహిళలు ఓట్లు వేశారు. అంటే పురుషుల కంటే 4,78,325 మంది మహిళలు అధికంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. రాష్ట్రంలోని 21 పార్లమెంటు నియోజకవర్గాల్లో మహిళలే అధికంగా ఓటు వేశారు. రాష్ట్రంలో పోటాపోటీ నెలకొందన్న అంచనాల నేపథ్యంలో మహిళల ఓట్లు ఈ నియోజకవర్గాల్లో కీలకంగా మారనున్నాయి.

హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

- భారీగా ట్రాఫిక్ జామ్
- కొట్టుకుపోయిన వాహనాలు
- పిడుగుపాటుకు నలుగురు మృతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్‌లో వర్షం దంచికొట్టింది. గురువారం సాయంత్రం గంటపాటు కురిసిన వర్షానికి నగరం అతలాకుతలమైంది. పలు చోట్ల నాలాలు, మ్యాన్ హోల్స్ పొంగి పొర్లాయి. పలు ప్రాంతాల్లో మోకాలులోతు నీరు చేరడంతో రహదారులపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఆర్‌టిసి క్రాస్‌రోడ్‌లోని స్టీల్ బ్రిడ్జితోపాటు పంజాగుట్ట, బేగంపేట వద్ద రహదారిపై భారీగా వరద నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బంజారాహిల్స్ డివిజన్‌లోని ఉదయనగర్ కాలనీలో నాలా స్లాబ్ కొట్టుకుపోయింది. వరద ఉధృతికి అదే ప్రాంతంలో ద్విచక్ర వాహనాలు కొట్టుకుపోయాయి. వెంటనే అప్రమత్తమైన జిహెచ్‌ఎంసి అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం పరిసర ప్రాంతాల్లో అత్యధికంగా 9.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. మలక్‌పేట రైల్వే బ్రిడ్జి కింద భారీగా వరద నీరు చేరడంతో దిల్‌సుఖ్‌నగర్ కోఠి మార్గంలో ఇరువైపుల రాకపోకలు నిలిచిపోయాయి. కల్వకుర్తి, రాజన్న సిరిసిల్ల, తంగళ్ళపల్లి మండలం ఇందిరానగర్ గ్రామపంచాయతీ పరిధిలోని భరత్‌నగర్, కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామాల్లో పిడుగుపాటుకు నలుగురు మృతి చెందారు.

చెరువును తలపిస్తున్న రోడ్డు

పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్ ఆత్మహత్య

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

పోలీసుస్టేషన్‌లోనే కానిస్టేబుల్ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నంద్యాల జిల్లా శ్రీశైలం వన్‌టౌన్ స్టేషన్‌లో చోటు చేసుకుంది. గురువారం తెల్లవారుజామున స్టేషన్ రెస్ట్‌రూమ్‌లో తుపాకీతో తలపై కాల్చుకుని కానిస్టేబుల్ శివశంకర్‌రెడ్డి (46) ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆత్మకూరు డిఎస్‌పి శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు..శివశంకర్‌రెడ్డి స్వస్థలం నందికొట్కూరు మండలం దామగట్ల గ్రామమని, ఆయన మరణానికి గల కారణాలను విచారణ అనంతరం మీడియాకు వెల్లడిస్తామన్నారు. మృతి విషయాన్ని ఆయన బంధువులకు సమాచారం అందించామన్నారు. విషయం తెలుసుకున్న శ్రీశైలం వన్‌టౌన్ సిఐ ప్రసాద్‌రావు, శ్రీశైలం రెండో పట్టణ ఎస్‌ఐ గంగయ్య యాదవ్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

శ్రీశైల యాత్రికుల వాహనం బోల్తా

- 15 మందికి గాయాలు

ప్రజాశక్తి - పెద్దదోర్నాల (ప్రకాశం జిల్లా)

శ్రీశైల యాత్రికుల వాహనం బోల్తాపడడంతో 15 మందికి గాయాలయ్యాయి. ఈ సంఘటన ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలంలోని చిన్నారుట్ల సమీపం ఆంజనేయస్వామి గుడి వద్ద గురువారం జరిగింది. పోలీసుల సమాచారం మేరకు.. కర్నూలు జిల్లా కోడుమూరు మండలం, పేలకుర్తి గ్రామానికి చెందిన 25 మంది యాత్రికులు బుధవారం రాత్రి రెండు బొలేరో వాహనాల్లో శ్రీశైలానికి బయలుదేరారు. చిన్నారుట్ల ఆంజనేయస్వామి గుడి సమీపంలో ఓ వాహనానికి బ్రేక్ ఫెయిలయ్యాయి. దీంతో అదుపుతప్పి వాహనం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ప్రేమ్ కుమార్, నాగేష్, వెంకట రాములు, రమేష్, కేశవులు, మనోహర్, సురేష్, కుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మిగిలిన ఎనిమిది మందికి స్వల్పగాయాలయ్యాయి. ఎస్‌ఐ అంకమ్మరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నకిలీ న్యాయవాదుల పేర్లు తొలగింపు

ప్రజాశక్తి-అమరావతి

నకిలీ విద్యార్హతల సర్టిఫికెట్లతో న్యాయవాదులుగా చెలామణి అవుతున్న ఆరుగురిపై రాష్ట్ర బార్ కౌన్సిల్ వేటు వేసింది. వారిని న్యాయవాదుల జాబితా నుంచి తక్షణమే తొలగిస్తున్నట్లు ప్రకటించింది. తూర్పుగోదావరి జిల్లా, బొక్కావారి పాలానికి చెందిన పితాని లక్ష్మీభాయి, గుంటూరు నగరానికి చెందిన జొన్నకూటి సాంబశివరావు, గుంటూరు జిల్లా, సత్తెనపల్లికి చెందిన బిక్కి నాగేశ్వరరావు, మాచర్ల వెంకటేశ్వరరావు, విశాఖకు చెందిన తడ్డి వెంకట నాయుడు, కర్నూలు జిల్లాలోని గుండ్ల సింగవరానికి చెందిన కాటసాని సంజీవరెడ్డిని న్యాయవాదుల జాబితా నుంచి తొలగించింది. ఈ మేరకు బార్ కౌన్సిల్ కార్యదర్శి బి పద్మలత గురువారం నోటిఫికేషన్ జారీ చేశారు. నకిలీ ధ్రువపత్రాలతో న్యాయవాదులుగా ఎన్‌రోల్ అయ్యారు. వీటిని బార్ కౌన్సిల్ తర్వాత గుర్తించింది. వారిని బార్ కౌన్సిల్ జాబితా నుంచి తొలగించాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఉత్తర్వులిచ్చింది.

పల్నాడులో పరిస్థితి అదుపులోనే ఉంది

- హైకోర్టుకు తెలిపిన ప్రభుత్వం

ప్రజాశక్తి-అమరావతి / తిరుపతి సిటీ

పల్నాడు జిల్లాలో ఎన్నికల సందర్భంగా చెలరేగిన అల్లర్లు అదుపులోనే ఉన్నాయని హైకోర్టుకు రాష్ట్ర సర్కారు తెలిపింది. అల్లర్లు, హింసాత్మక ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు నివేదించింది. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలు ఉన్నాయని, 144 సెక్షన్ అమల్లో ఉందని తెలిపింది. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తకుండా అన్ని చర్యలూ తీసుకోవాలని రాష్ట్రానికి ఆదేశాలు జారీ చేసింది.

ఈ మేరకు జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పల్నాడు జిల్లాలో హింసాత్మక సంఘటనలను అదుపులోకి తేవడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని, అదనపు బలగాలను మోహరించేలా ఉత్తర్వులు జారీ చేయాలంటూ అదే జిల్లాలోని కొత్తపేటకు చెందిన నలబోతు రామకోటేశ్వరరావు పిటిషన్ వేశారు. పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఎన్ నిర్మల్ కుమార్ వివరాలు సమర్పించారు. పిటిషనరు తరపున న్యాయవాది పి రవితేజ వాదిస్తూ.. ఎన్నికల రాష్ట్ర ప్రధాన అధికారికి వినతిపత్రం సమర్పించిన తర్వాత కూడా అదనపు బలగాలను ఏర్పాటు చేయలేదన్నారు. జిల్లా ఎస్‌పి ఎలాంటి చర్యలూ తీసుకోలేదని వినతిపత్రంలో పేర్కొన్నట్లు వివరించారు. వాదనల తర్వాత హైకోర్టు స్పందిస్తూ.. అల్లర్లు జరగకుండా అన్ని చర్యలూ తీసుకోవాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. పిటిషన్ పరిష్కారమైనట్లు ప్రకటించింది.

144 సెక్షన్‌తో పల్నాడు జిల్లా మాచర్ల సెంటర్‌లో మూతపడిన దుకాణాలు, షాపులు

పులివర్తి నానికి భద్రత

చంద్రగిరి శాసనసభ టిడిపి అభ్యర్థి పులివర్తి నానిపై దాడి జరిగిన నేపథ్యంలో ఆయనకు భద్రత కల్పించినట్లు పోలీసులు హైకోర్టుకు తెలిపారు. అదే విధంగా దాడి చేసిన వారిని అరెస్టు చేసినట్లు వివరించారు. నిందితులను కోర్టు ద్వారా రిమాండ్‌కు పంపినట్లు ఎజిపి నిర్మల్ కుమార్ తెలిపారు. నానికి, ఆయన భార్య కుమారుడుకు భద్రత కల్పించామని, నాని ఇంటి వద్ద పికెట్ కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ వివరాలను సమర్పించేందుకు గడువు కావాలని కోరడంతో విచారణను ఈ నెల 24కు వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ వెంకట జ్యోతిర్మయి గురువారం ప్రకటించారు. తమకు భద్రత కల్పించాలంటూ పులివర్తి నాని, ఆయన భార్య, కుమారుడు వేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది.

నానిపై హత్యాయత్నం కేసులో... 13 మంది అరెస్టు

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఇవిఎంల స్ట్రాంగ్ రూమ్ వద్ద టిడిపి చంద్రగిరి అభ్యర్థి పులివర్తి నానిపై జరిగిన హత్యాయత్నం కేసులో 13 మందిని అదుపులో తీసుకొని, కడప సెంట్రల్ జైలుకు తరలించినట్లు జిల్లా ఎస్‌పి కృష్ణకాంత్ పటేల్ తెలిపారు. ఈ మేరకు కేసు వివరాలను గురువారం ఆయన మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఇవిఎం బాక్సులను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఈ నెల 14న మధ్యాహ్నం 3 గంటల సమయంలో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించేందుకు మహిళా యూనివర్సిటీకి వచ్చారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మెయిన్ గేటు వద్ద వైసిపి నాయకులు భానుకుమార్ రెడ్డి, గణపతి రెడ్డి, వారి అనుచరులు ముదిపల్లి జానకి రెడ్డి, జయ చంద్రారెడ్డి, పొదలకూరు కోదండమ్, బొక్కసం చిరంజీవి, దండు పుష్పకాంత్ రెడ్డి, ఎద్దల భాస్కర్ రెడ్డి, కామసాని సాంబ శివ రెడ్డి, అప్పన్నగిరి సుధాకర్ రెడ్డి, పి హరికష్ణ, పసుపులేటి రాము, గోగుల కోటయ్యలు పులివర్తి నానిని అడ్డగించి వారిపై సమ్మెట, రాడ్లు, క్రికెట్ బ్యాట్లు, రాళ్లు, బీర్ బాటిళ్ల వంటి వాటితో విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిని పులివర్తి నాని గన్‌మెన్ ధరణి అడ్డుకునే ప్రయత్నం చేశారు. అతనిపై కూడా సమ్మెటతో తీవ్రంగా దాడి చేశారు, రక్త గాయాలైన అతను తన ప్రాణ రక్షణ కోసం గాల్లోకి రెండు రౌండ్ల కాల్పులు జరపడంతో భాను కుమార్ రెడ్డి, గణపతి రెడ్డి వారి అనుచరులు ఘటనా స్థలం నుండి పారిపోయారని తెలిపారు. ఈ కేసును సవాలుగా తీసుకున్న జిల్లా పోలీసులు ప్రత్యేక బందాలను ఏర్పాటు చేసి విస్తతంగా గాలింపు చేపట్టారన్నారు. పోలీసులు 13 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

అధికారంలోకి రాగానే 'ఐప్యాక్'పై చర్యలు : దేవినేని

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వలంటీరు వ్యవస్థ ద్వారా ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని వైసిపి ప్రభుత్వం 'ఐప్యాక్'కు కట్టబెట్టిందని, తాము అధికారంలోకి రాగానే దీనిపై చర్యలు తీసుకుంటామని టిడిపి నేత దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో గురువారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ఓటమి భయంతో వైసిపి నాయకులతో మాట్లాడలేకపోతున్నారని ఎద్దేవా చేశారు.

సుందరయ్యగారి 39వ వర్థంతి సందర్భంగా అధ్యయనం కోసం పుస్తకాలు

30 శాతం ప్రత్యేక తగ్గింపుతో

సుందరయ్యగారి రచనలు

1. వీరతెలంగాణా విప్లవ పోరాటం గుణపాఠాలు	400/-
2. సుందరయ్య రచనల సంకలనం	50/-
3. సుందరయ్య ఆత్మ కథ	270/-
4. విశాలాంధ్రలో ప్రజారాజ్యం	150/-
5. భారతదేశంలో విప్లవ సాధనపట్ల మార్క్సిస్టు పార్టి అవగాహన	10/-
6. భూ సమస్యలపై అవగాహన, గంగా, కావేరికాలువ, తదితర సమస్యలు	10/-
7. Telangana People's Struggle and Its Lessons (Original Pirce - 695/-)	300/-

ఇతర రచనలు

1. సుందరయ్య స్మారకోపన్యాసాలు - ఎస్‌వికె, హైదరాబాద్ ప్రచురణ	120/-
2. వామపక్ష సాంస్కృతిక వారసత్వం - వకుళాభరణం రామకృష్ణ	20/-
3. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ప్రచురణ	10/-
4. స్ఫూర్తి శిఖరం (దీర్ఘ కవిత) - కె.ఆనందాచారి	20/-

ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
ఫోన్ : 9490099061, 9490099057

బ్రాంచీలు
విశాఖపట్నం, ఏలూరు, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, కర్నూలు

కార్యకర్తల కృషి అభినందనీయం

- సిపిఎం నేతలు గఫూర్, మధు

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో సిపిఎం అభ్యర్థి గెలుపును కాంక్షిస్తూ అహర్నిశలు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ. గఫూర్, సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పి.మధు అభినందనలు తెలిపారు. కార్యకర్తల అభినందన సభను నగరంలోని కల్లూరు హంద్రీ బ్రిడ్జి పక్కనున్న రావూరి గార్డెన్స్‌లో సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి రాముడు అధ్యక్షతన నిర్వహించారు. ఎంఎ గఫూర్ మాట్లాడుతూ.. పాణ్యం నియోజకవర్గ పరిధిలో బలమైన వామపక్ష ఐక్యత కొనసాగిందన్నారు. గత 25 సంవత్సరాల నుంచి కర్నూలు అసెంబ్లీ పరిధిలో పోటీ చేస్తూ వచ్చామని తెలిపారు. ఇండియా వేదిక ఐక్యతను కాపాడడంతో పాటు గెలుపు కూడా ముఖ్యమని భావించి కర్నూలు నుంచి పాణ్యంకు మారాల్సి వచ్చిందన్నారు. అత్యంత తక్కువ సమయమే అయినా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేశారని గుర్తు చేశారు. పార్టీ గెలుపు కోసం ఎర్రని ఎండను సైతం లెక్కచేయకుండా ప్రతి నిమిషం విలువైనదే అంటూ కృషి చేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. మధు మాట్లాడుతూ..ఈ ఎన్నికలు పార్టీ ప్రచారంతో పాటు నిర్మాణయుతంగా బలపడటానికి మరింత తోడ్పడ్డాయని తెలిపారు. మతోన్మాద బిజెపిని, ఆ పార్టీతో అంటకాగుతున్న టిడిపి, జనసేనలను, నియంతృత్వ వైసిపిని ఓడించాలనే లక్ష్యంలో భాగంగా ఇండియా వేదికతో కలిసి పోటీ చేశామన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి, పాణ్యం అసెంబ్లీ అభ్యర్థి డి. గౌస్ దేశాయి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి. నిర్మల, సిపిఐ కర్నూలు నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి మాట్లాడారు. చాలా తక్కువ సమయం ఉన్నా, 20 రోజుల్లోనే నియోజకవర్గం మొత్తం ప్రచారం నిర్వహించిన ప్రతి సభ్యుడికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రచారంలో వాముపక్షాల ఐక్యత బలంగా కొనసాగడంతో పాటు, కార్మిక వర్గం అక్కున చేర్చుకొని ప్రచారం నిర్వహించిందన్నారు.

అభినందన సభలో మాట్లాడుతున్న గఫూర్

రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ జమచేయాలి

- ఎపి రైతు సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గతేడాది ఖరీఫ్, రబీ సీజన్లో కరువు కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి తక్షణమే ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకరరెడ్డి కోరారు.

ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఖరీఫ్‌లో వర్షాలు లేక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని, కొన్ని ప్రాంతాల్లో డిసెంబర్లో తుపానులో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు. ఇంతవరకు రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రాయలసీమ, కోస్తా ప్రాంతాల్లో రైతుల ఆందోళన ఫలితంగా కరువు మండలాలుగా ప్రకటించినా ఏ మాత్రమూ కరువు సహాయ చర్యలు చేపట్టలేదని పేర్కొన్నారు. ఇప్పటి వరకూ ఒక్కపైసా నష్టపరిహారం రైతుల ఖాతాల్లో జమకాలేదని వివరించారు. ఎన్నికల ముందు లబ్ధి పొందేందుకు కోర్టు ద్వారా ఉత్తర్వులు తెచ్చుకొని హడావుడి చేసి ఇన్‌పుట్ సబ్సిడీ వేస్తామని తెలిపారని, ఇసి అంగీకరించకపోవడంతో రైతుల ఖాతాల్లో జమకాలేదని వివరించారు. వెంటనే ఇన్‌పుట్ సబ్సిడీ జమచేయాలని కోరారు.

సామ్‌సంగ్ నుంచి కొత్త ఎఐ రిఫ్రిజిరేటర్లు

గూర్‌గావ్ : సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ కొత్తగా భారత మార్కెట్లోకి తదుపరి తరం ఎఐ ఇన్వర్టర్ కంప్రెసర్ టెక్నాలజీ గల మూడు కొత్త రిఫ్రిజిరేటర్లను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. వీటిలో 809 లీటర్లు, 650 లీటర్ల నాలుగు డోర్ల రిఫ్రిజిరేటర్లు ఉన్నాయని.. వీటి ధరల శ్రేణీ రూ.1.72 లక్షలు, రూ.1.88లక్షలు, రూ.3.55 లక్షలుగా నిర్ణయించింది. కంప్రెషర్‌కు 20 ఏళ్ల వారంటీ ఇస్తున్నట్లు తెలిపింది. 10 శాతం వరకు ఇంధన ఆదా సామర్థ్యం కలిగి ఉన్నాయని తెలిపింది.

OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhavanam, Dabagardens, Visakhapatnam -530020

FORM - 17
(See rule 53 of the Second Schedule to the Income-tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No. 364 of 2023 in OA No. 930 of 2021
Union Bank of India, Main Branch, Gudivada, Krishna District
Versus
Smt. Puppala Geetha & another

To
(CDR-1) Smt. Puppala Geetha, W/o. Sri N V V Prasad, D.No. 16/202, Satyanarayanapuram, SRMT Road, Gudivada, Krishna District, AP - 521301
(CDR-2) Sri Nanduri Veera Venkata Prasad, S/o. Sri Swamulu, D.No. 16/202, Satyanarayanapuram, SRMT Road, Gudivada, Krishna District, AP - 521301

Whereas in execution of Recovery Certificate dated 07-06-2023 in **O.A.No. 930 of 2021 for Rs. 80,23,473.61ps.** with future interest @ 8.40% p.a. with monthly rests from 01-07-2021 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTY

SCHEDULE - B : All that the property covered under registered title deed bearing document no. 1182/2009 dated 04-06-2009 of SRO, Vatluru, West Godavari District. All that the part and parcel of property in West Godavari District, Vatluru Sub Registry, Pedapadu Mandal, Epuru Village property covered under RS No. 132/3 measuring an extent of Ac. 0.20 cents of land out of Ac. 0.46 cents or Ha 0.080 or 968 sq.yards vacant residential site situated within the following **boundaries : East :** Panta Bode; **South :** Land of K Sunitha; **West :** Land of K Sunitha; **North :** Land of Puppala Geetha.

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 16th April,2024.

(B.N.S.V.S.K. BANGARRAJU)
Recovery Officer-II
Debts Recovery Tribunal, Visakhapatnam

అదరగొట్టిన హెచ్‌ఎఎల్

- క్యూ4 లాభాల్లో 52% వృద్ధి
- 10 శాతం ఎగిసిన షేర్

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఎఎల్) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 52 శాతం వృద్ధితో రూ.4,309 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.2,831 కోట్ల లాభాలు నమోదు చేసింది. రక్షణ రంగ, విమానయాన సేవల ఈ సంస్థ రెవెన్యూ రూ.12,495 కోట్లుగా ఉండగా.. గడిచిన మార్చి త్రైమాసికంలో 18 శాతం వృద్ధితో రూ.14,769 కోట్లకు చేరింది.

2023-24 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ స్థూల రెవెన్యూ 30,381 కోట్లుగా.. నికర లాభాలు రూ.7,621 కోట్లుగా నమోదయ్యాయి. ఇంతక్రితం 2022-23లో రూ.26,927 కోట్ల రెవెన్యూతో రూ.5,828 కోట్ల లాభాలను ప్రకటించింది. గురువారం బిఎస్‌ఇలో హెచ్‌ఎఎల్ షేర్ ఏకంగా 10.03 శాతం పెరిగి రూ.4,603.40కు చేరింది. హెచ్‌ఎఎల్‌కు ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ సహా ఎయిర్‌బస్, బోయింగ్ కంపెనీలు ప్రధాన క్లయింట్లుగా ఉన్నాయి. గడిచిన త్రైమాసికంలో 135 శాతం వృద్ధితో రూ.17,600 కోట్ల ఆర్డర్లను సాధించింది.

శ్రీలంకకూ ఫోన్‌పే సేవల విస్తరణ

న్యూఢిల్లీ : ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే కొత్తగా తన సేవలను శ్రీలంకకు విస్తరించినట్లు ప్రకటించింది. ఆ దేశంలో లంకాపేతో కలిసి సేవలను అందించనున్నట్లు గురువారం వెల్లడించింది. ఇకపై భారతీయులు అక్కడ ఫోన్ పే యాప్‌తో లంకా పే క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేసి చెల్లింపులు చేయవచ్చని తెలిపింది. భారత పర్యాటకులు శ్రీలంక అంతటా యుపిఐ సేవలను వినియోగించువకోచ్చని పేర్కొంది. కరెన్సీ మారకం రేటును చూపుతూ.. మొత్తం భారత రూపాయిలో డెబిట్ అవుతుందని వెల్లడించింది. శ్రీలంక వెళ్లే భారతీయ పర్యాటకులకు సురక్షితమైన చెల్లింపు పద్ధతిని ఉపయోగించి లావాదేవీలు జరపవచ్చని ఫోన్‌పే ఇంటర్‌నేషనల్ పేమెంట్స్ సిఇఒ రితేష్ పాయ్ తెలిపారు. ఇది ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక ఆర్థిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ శ్రీలంక గవర్నర్ నందలాల్ వీరసింగ్ పేర్కొన్నారు.

గెయిల్ లాభాలు మూడింతలు

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద గ్యాస్ సరఫరా కంపెనీ గెయిల్ ఇండియా ఆదాయాలు తగ్గినప్పటికీ నికర లాభాలు మూడింతలు పెరిగాయి. 2024 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 260 శాతం వృద్ధితో రూ.2,177 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఇదే త్రైమాసికంలో రూ.603.5 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.33,875 కోట్లుగా ఉన్న ఆదాయం.. గడిచిన క్యూ4లో స్వల్పంగా 2.6 శాతం తగ్గి రూ.32,317 కోట్లుగా చోటు చేసుకుంది. 2023-24లో గెయిల్ నికర లాభాలు 66.6 శాతం పెరిగి రూ.8,836.48 కోట్లకు చేరాయి. 2022-23లో రూ.5,301.51 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.1,46,986 కోట్లుగా ఉన్న ఆదాయం.. గడిచిన 2023-24లో 9.6 శాతం తగ్గి రూ.1,32,846 కోట్లుగా చోటు చేసుకుంది.

కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : 27 బికెసి, సి 27, జి బ్లాక్, బాంద్ర కుర్ల కాంప్లెక్స్, బాంద్ర (ఈ), ముంబయి-400051
కార్పొరేట్ కార్యాలయం : కోటక్ ఇన్‌ఫినిటి, బిల్డింగ్ నెం.21, ఇన్‌ఫినిటి పార్క్, జనరల్ ఎ.కే వైద్య మార్గ్, మలాడ్ (ఈ), ముంబాయి-400097 www.kotak.com

వేలం-నోటీసు

క్రింద పేర్కొన్న ప్రకారం, దిగువ తెలిపిన రుణగ్రహీత/లు బంగారు ఆభరణాలు/వస్తువులను సెక్యూరిటీగా పెట్టి బంగారు రుణ సదుపాయం పొంది ఉన్నారు. బాకీ మొత్తాలు మరియు వాయిదాలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత/లు విఫలమైనారు మరియు బాకీ మొత్తాలు తిరిగి చెల్లించుటకు రుణగ్రహీతలను పిలుస్తూ నోటీసులను జారీ చేయడమైనది. అయినప్పటికి, రుణగ్రహీత/లు బాకీ మొత్తాలు తిరిగి చెల్లించుట/క్లియర్ చేసుకోవడంలో విఫలమైనందున బ్యాంకు పేరునా తాకట్టుగా ఉన్న బంగారు ఆభరణాలను బ్యాంకు వేలం వేయడం ద్వారా సొమ్ముచేసుకొనుటకు నిర్ణయించడమైనది.

దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాల వేలం తేదీ/సర్కారు జప్తు వివరాలు నిర్ధారించబడినవి:-
తేదీ: 27-మే-2024, సమయం: ఉ.11.00 గం.లకు, ప్రదేశం: సంబంధిత శాఖ ఆవరణలు

జిఎల్ఎన్ నెంబరు	కస్టమరు పేరు	రాష్ట్రం	ఉప ప్రదేశం	శాఖపేరు	బరువు (గ్రాముల్లో)	వేలం తేది
GLN2787230	బత్తిన ప్రత్యూష	ఏపి	విజయవాడ	ఆటోనగర్	51.70	27-05-2024 విజయవాడ
GLN2746652	బొర్ర ఉమామహేశ్వర	ఏపి	విజయవాడ	ఎమ్‌జి రోడ్	34.00	27-05-2024 విజయవాడ
GLN2977481	బొ తుపాకుల బాలప్రకాష్	ఏపి	విజయవాడ	రామచంద్రాపురం	30.70	27-05-2024 విజయవాడ
GLN2573157	మహమ్మద్ సర్దార్‌ఖాన్	ఏపి	విజయవాడ	కాకినాడ 1	21.20	27-05-2024 విజయవాడ
GLN2797377	నడుగట్ల మీరావలి	ఏపి	విజయవాడ	గాయత్రినగర్	51.30	27-05-2024 విజయవాడ
GLN3007193	సరాల చంద్ర శ్రీనివాస్	ఏపి	విజయవాడ	రామచంద్రాపురం	42.50	27-05-2024 విజయవాడ
GLN2778001	పెరుగు బ్రహ్మానంద ఖాన్	ఏపి	విజయవాడ	కర్నూలు	110.80	27-05-2024 విజయవాడ
GLN2902830	పెట్టికోట రామచంద్రుడు	ఏపి	విజయవాడ	కర్నూలు	45.00	27-05-2024 విజయవాడ
GLN2928735	పాతతంత్ర వెంకట కుమార్	ఏపి	విజయవాడ	పలమనేరు	12.60	27-05-2024 విజయవాడ
GLN2668992	షేక్ బషీర్ అహ్మద్ రావుల్	ఏపి	విజయవాడ	తాడేపల్లిగూడెం	33.69	27-05-2024 విజయవాడ
GLN3125559	ఆదిరి అశోక్ కుమార్	ఏపి	విజయవాడ	తాడేపల్లిగూడెం	22.80	27-05-2024 విజయవాడ
GLN3011152	బాలు నాగార్జున	ఏపి	విజయవాడ	రామచంద్రాపురం	46.10	27-05-2024 విజయవాడ
GLN2869563	ఐంది రామకృష్ణ ప్రసాద్	ఏపి	విజయవాడ	భీమవరం	20.30	27-05-2024 విజయవాడ
GLN3124451	పొట్నూరి మహేష్	ఏపి	విజయవాడ	లబ్బీపేట	17.10	27-05-2024 విజయవాడ
GLN3106370	గొల్ల చందు నరేష్	ఏపి	విజయవాడ	లలితానగర్	28.08	27-05-2024 విజయవాడ
GLN2931934	బొండిలి నాగలక్ష్మి బాయి	ఏపి	విజయవాడ	నరసారావుపేట	45.20	27-05-2024 విజయవాడ
GLN2959006	బోయ శేషిరి కుమార్	ఏపి	విజయవాడ	కర్నూలు	30.60	27-05-2024 విజయవాడ
GLN3086509	చదలవాడ కల్యాణి	ఏపి	విజయవాడ	పాలకొల్లు	5.50	27-05-2024 విజయవాడ
GLN2770318	దొడ్ల కుల శేఖర్ నాయుడు	ఏపి	విజయవాడ	రామచంద్రాపురం	93.40	27-05-2024 విజయవాడ
GLN2775308	దచ్చపల్లి దేవి భవాని	ఏపి	విజయవాడ	కాకినాడ 1	26.60	27-05-2024 విజయవాడ
GLN3132429	దాసరి ముకుంద చిన్నది	ఏపి	విజయవాడ	కాకినాడ 1	26.20	27-05-2024 విజయవాడ
GLN2584821	ఆబ్బూరి అనురాధ	ఏపి	విజయవాడ	గాజువాక	205.70	27-05-2024 విజయవాడ
GLN2874316	డి. కార్తీక్	ఏపి	విజయవాడ	పెనుకొండ	25.70	27-05-2024 విజయవాడ
GLN2947108	దత్త శ్రీదేవి	ఏపి	విజయవాడ	సత్యనారాయణపురం	153.80	27-05-2024 విజయవాడ
GLN3090839	దయల విద్యా సాగర్	ఏపి	విజయవాడ	లబ్బీపేట	27.20	27-05-2024 విజయవాడ
GLN3122985	దంటర్ల అజితార్	ఏపి	విజయవాడ	లబ్బీపేట	23.50	27-05-2024 విజయవాడ
GLN3094070	గార్లపాటి బాలస్వామి	ఏపి	విజయవాడ	నరసారావుపేట	11.60	27-05-2024 విజయవాడ
GLN2907517	గంధ శ్రీనివాసరావు	ఏపి	విజయవాడ	సత్యనారాయణపురం	7.10	27-05-2024 విజయవాడ
GLN2701290	జవ్వాజి రమేష్	ఏపి	విజయవాడ	పెనుకొండ	221.40	27-05-2024 విజయవాడ
GLN3130615	జక్కుల సత్యనారాయణ	ఏపి	విజయవాడ	నరసారావుపేట	36.70	27-05-2024 విజయవాడ
GLN3122932	కె. విశ్వనాథ్	ఏపి	విజయవాడ	పుంగనూరు	50.00	27-05-2024 విజయవాడ
GLN2920029	కడలి ప్రసాద్	ఏపి	విజయవాడ	అమలాపురం	39.80	27-05-2024 విజయవాడ
GLN3118617	కమిడి రాజేష్	ఏపి	విజయవాడ	దాసపల్లాపేట	47.60	27-05-2024 విజయవాడ
GLN3125211	కాంచర్ల వెంకట రమణ	ఏపి	విజయవాడ	సత్యనారాయణపురం	266.60	27-05-2024 విజయవాడ
GLN2937051	కర్ర రోహిత్ రెడ్డి	ఏపి	విజయవాడ	తాడేపల్లిగూడెం	8.90	27-05-2024 విజయవాడ
GLN2993430	కాసా భాను సత్య ప్రసాద్	ఏపి	విజయవాడ	దాసపల్లాపేట	96.30	27-05-2024 విజయవాడ
GLN2872670	కంచు హారికాలు	ఏపి	విజయవాడ	పెనుకొండ	68.10	27-05-2024 విజయవాడ
GLN3082692	కొండా వాచస్పతి	ఏపి	విజయవాడ	లబ్బీపేట	23.90	27-05-2024 విజయవాడ
GLN2740266	కొంత్రళ్ళ లక్ష్మీనారాయణ	ఏపి	విజయవాడ	మొయినాబాద్	43.20	27-05-2024 విజయవాడ
GLN2699037	కొత్త వెంకటేశ్వర్లు	ఏపి	విజయవాడ	మార్కాపురం	10.60	27-05-2024 విజయవాడ
GLN2768370	కొత్తపల్లి విజయ్ కుమార్	ఏపి	విజయవాడ	నంద్యాల	41.40	27-05-2024 విజయవాడ
GLN2970505	కురువా రామ కుమారి	ఏపి	విజయవాడ	గాజువాక	29.40	27-05-2024 విజయవాడ
GLN3103306	ఎల్. మాధవి	ఏపి	విజయవాడ	తిరుపతి	60.20	27-05-2024 విజయవాడ
GLN3131673	లోకేశ్వరరావు కుర్రా	ఏపి	విజయవాడ	లబ్బీపేట	5.90	27-05-2024 విజయవాడ
GLN3092136	ఎమ్. ప్రియాంక	ఏపి	విజయవాడ	పలమనేరు	124.00	27-05-2024 విజయవాడ
GLN2861942	మహ్మద్ బాషా	ఏపి	విజయవాడ	పిఠాపురం	119.40	27-05-2024 విజయవాడ
GLN2971433	ముబారక్ వలీ సాహెబ్	ఏపి	విజయవాడ	పాలకొల్లు	6.00	27-05-2024 విజయవాడ
GLN2987649	ఎమ్.రవి కుమార్	ఏపి	విజయవాడ	పుంగనూరు	27.60	27-05-2024 విజయవాడ
GLN3105288	మదిక్క రాఘవేంద్ర కుమార్	ఏపి	విజయవాడ	బిలో రోడ్	36.20	27-05-2024 విజయవాడ
GLN2993821	మరుసర్తి సోమశేఖర్ రెడ్డి	ఏపి	విజయవాడ	లబ్బీపేట	33.20	27-05-2024 విజయవాడ
GLN3094890	సొగ్గా శ్రీనివాసరావు	ఏపి	విజయవాడ	లలితానగర్	30.00	27-05-2024 విజయవాడ
GLN2897840	ఓ.రాజేష్	ఏపి	విజయవాడ	కర్నూలు	60.50	27-05-2024 విజయవాడ
GLN2957693	పి. భానుప్రకాష్	ఏపి	విజయవాడ	పాపారాయుడుపేట	156.10	27-05-2024 విజయవాడ
GLN2791015	పి.శివకుమార్	ఏపి	విజయవాడ	పాపారాయుడుపేట	136.90	27-05-2024 విజయవాడ
GLN3097068	పతకాల వెంకటరావు	ఏపి	విజయవాడ	తాడేపల్లిగూడెం	23.40	27-05-2024 విజయవాడ
GLN2988389	పాలపర్తు అంజనేయులు	ఏపి	విజయవాడ	మార్కాపురం	17.90	27-05-2024 విజయవాడ
GLN2778744	పాలశేట్టి ప్రసాద్	ఏపి	విజయవాడ	ప్రొద్దుటూరు	14.30	27-05-2024 విజయవాడ
GLN2785928	పాలశేట్టి ప్రసాద్	ఏపి	విజయవాడ	ప్రొద్దుటూరు	16.00	27-05-2024 విజయవాడ
GLN3028783	పాలెం విజయలక్ష్మి	ఏపి	విజయవాడ	తిరుపతి	125.20	27-05-2024 విజయవాడ
GLN3101526	పాముల హారిక్	ఏపి	విజయవాడ	ఏలూరు	55.50	27-05-2024 విజయవాడ
GLN2894123	పాటిల్లు వెంకట రామ సందీప్	ఏపి	విజయవాడ	దాసపల్లాపేట	62.40	27-05-2024 విజయవాడ
GLN2988148	పోతుల సాయి రామ్	ఏపి	విజయవాడ	తణుకు	12.10	27-05-2024 విజయవాడ
GLN2912105	పొట్నూరు వెంకటరావు	ఏపి	విజయవాడ	గాజువాక	21.10	27-05-2024 విజయవాడ
GLN2913719	పొట్నూరు వెంకటరావు	ఏపి	విజయవాడ	గాజువాక	88.00	27-05-2024 విజయవాడ
GLN3099711	ప్రదీప్ జాలమ్మ	ఏపి	విజయవాడ	ఏలూరు	48.30	27-05-2024 విజయవాడ
GLN2931804	రెడ్డం రవికుమార్ రెడ్డి	ఏపి	విజయవాడ	కడప	137.90	27-05-2024 విజయవాడ
GLN3116055	ఎస్.రవి కుమార్	ఏపి	విజయవాడ	కడప	30.80	27-05-2024 విజయవాడ
GLN3125187	సత్యనారాయణ సందీప్ ముళ్ళాల	ఏపి	విజయవాడ	గాజువాక	340.10	27-05-2024 విజయవాడ
GLN3137028	సత్యనారాయణ సందీప్ ముళ్ళాల	ఏపి	విజయవాడ	గాజువాక	359.90	27-05-2024 విజయవాడ
GLN3119618	సీలం రాజబాబు	ఏపి	విజయవాడ	కాకినాడ 1	11.90	27-05-2024 విజయవాడ
GLN3079064	షేక్ రావూద్	ఏపి	విజయవాడ	పెనుకొండ	12.30	27-05-2024 విజయవాడ
GLN3038660	షేక్ కరీముల్లా	ఏపి	విజయవాడ	నంద్యాల	9.10	27-05-2024 విజయవాడ
GLN3077897	షేక్ గౌసియా	ఏపి	విజయవాడ	నరసారావుపేట	48.30	27-05-2024 విజయవాడ
GLN3075539	షేక్ మహమ్మద్ హుస్సేన్	ఏపి	విజయవాడ	ప్రొద్దుటూరు	16.50	27-05-2024 విజయవాడ
GLN2869207	షేక్ అల్తాఫ్ హుస్సేన్	ఏపి	విజయవాడ	కర్నూలు	18.90	27-05-2024 విజయవాడ
GLN3118120	షేక్ అల్తాఫ్ హుస్సేన్	ఏపి	విజయవాడ	కర్నూలు	20.00	27-05-2024 విజయవాడ
GLN2842185	షేక్ మహబూబ్ గౌస్ పీర్	ఏపి	విజయవాడ	నరసారావుపేట	15.10	27-05-2024 విజయవాడ
GLN2975050	షేక్ ముజీబ్ రహమాన్	ఏపి	విజయవాడ	కర్నూలు	20.10	27-05-2024 విజయవాడ
GLN3092356	సిరివెళ్ల లలిత	ఏపి	విజయవాడ	గాజువాక	81.80	27-05-2024 విజయవాడ
GLN3120293	సొంట శ్రీనివాసరావు	ఏపి	విజయవాడ	గాయత్రినగర్	8.30	27-05-2024 విజయవాడ
GLN2999850	సయ్యద్ ఫాజిల్ పీర్	ఏపి	విజయవాడ	కర్నూలు	21.10	27-05-2024 విజయవాడ
GLN2834518	తల్లం సుప్రజ	ఏపి	విజయవాడ	ఎమ్‌జి రోడ్	162.30	27-05-2024 విజయవాడ
GLN2872241	తురక విజయ కుమార్	ఏపి	విజయవాడ	నంద్యాల	45.70	27-05-2024 విజయవాడ
GLN3003687	తుళ్ళ రాణి	ఏపి	విజయవాడ	కర్నూలు	21.00	27-05-2024 విజయవాడ
GLN2881557	వంగల రాజ రెడ్డి	ఏపి	విజయవాడ	దాసపల్లాపేట	25.40	27-05-2024 విజయవాడ
GLN3099335	వంటకు రామనారాయణులు అప్పలస్వామి	ఏపి	విజయవాడ	ఏలూరు	98.20	27-05-2024 విజయవాడ
GLN3089815	వెంకటేశ్వర్లు	ఏపి	విజయవాడ	తిరుపతి	49.00	27-05-2024 విజయవాడ
GLN2830717	వేలు కె బి	ఏపి	విజయవాడ	ద్వారకానగర్	326.30	27-05-2024 విజయవాడ
GLN2895032	వేలు కె బి	ఏపి	విజయవాడ	ద్వారకానగర్	219.70	27-05-2024 విజయవాడ
GLN2909335	వ్యాసం పావని	ఏపి	విజయవాడ	లలితానగర్	10.28	27-05-2024 విజయవాడ
GLN3119675	యతంలు కోటా బొబో రావ్	ఏపి	విజయవాడ	అమలాపురం	29.30	27-05-2024 విజయవాడ
GLN3014531	కిన్నెర చైతన్య తేజ	ఏపి	విజయవాడ	తిరుపతి	22.90	27-05-2024 విజయవాడ
GLN2781383	డి.రామమోహనరెడ్డి	ఏపి	విజయవాడ	మొయినా రోడ్	29.20	27-05-2024 విజయవాడ
GLN3054773	గరిరామమనోహర్ రెడ్డి	ఏపి	విజయవాడ	రామచంద్రాపురం	43.70	27-05-2024 విజయవాడ
GLN2884323	కమిరెడ్డి భాగ్యశ్రీ	ఏపి	విజయవాడ	రాజమండ్రి	334.30	27-05-2024 విజయవాడ
GLN2886474	కురువల్లి వెంకటేశ్వరరావు	ఏపి	విజయవాడ	తాడేపల్లిగూడెం	23.20	27-05-2024 విజయవాడ
GLN2779163	యాళ్ల వెంకటరావు	ఏపి	విజయవాడ	రామచంద్రాపురం	33.60	27-05-2024 విజయవాడ

వేలం తేది రెండు ప్రస్తుత ఫోటోగ్రాఫ్‌లతో పాటు వెరిఫికేషన్ కొరకు ఒరిజినల్‌తో పాటు సంతకం చేయబడిన పాన్ కార్డు కాపీ, ఫోటో-ఐడెంటిటీ కాపీని సమర్పించాలి. వేలంలో పాల్గొనే ఆసక్తి గల వ్యక్తులు పై పేర్కొన్న చిరునామాలో ఈఎండి తో సంప్రదించవచ్చు. వేలం ప్రక్రియను ఎటువంటి కారణం చూపకుండా వాయిదా వేయుటకు/రద్దు చేయుటకు బ్యాంకుకు హక్కు కలదు. వేలం ప్రక్రియకు ఉన్న నిబంధనలు మరియు షరతులు వేలం తేదీకి ముందు శాఖలో తెలుసుకోవచ్చు. మీరు అవసరమైన దిగువ తెలిపిన వ్యక్తులను సంప్రదించవచ్చును.

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్.
ఫోన్-9110330228

సంపాదకీయం

నిరంకుశత్వానికి చెంపదెబ్బ

న్యూస్‌క్లిక్ ఆన్‌లైన్ పోర్టల్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థ అరెస్టు చెల్లదని, ఆయనను తక్షణమే విడుదల చేయాలని దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యవాదులకు గొప్ప ఊరట. బిజెపి ప్రభుత్వానికి ఇది చెంపపెట్టు లాంటి తీర్పు. ప్రబీర్‌పై బనాయించిన కేసులకు సంబంధించి దర్యాప్తు సంస్థ ఏ ఒక్క ఆధారమూ చూపలేకపోయిందని జస్టిస్ గవాయి, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. అరెస్టు, రిమాండు విధింపు వంటి అన్ని సందర్భాల్లోనూ పోలీసులు చట్టపరమైన కనీస నియమాలను పాటించలేదని, మునుపటి తీర్పుల నిర్దేశాలను తుంగలో తొక్కారని ఘాటుగా వ్యాఖ్యానించింది. సుప్రీం తీర్పు నేపథ్యంలో ట్రయల్ కోర్టు బెయిలు ఇవ్వడంతో- బుధవారం రాత్రి తీహార్ జైలు నుంచి విడుదలైన 74 ఏళ్ల ప్రబీర్ పుర్కాయస్థ - తన అక్రమ నిర్బంధాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా పోరాడిన జర్నలిస్టులకు, ప్రజాసంఘాలకు, ప్రగతిశీల శక్తులకు ధన్యవాదాలు తెలిపారు. "నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సుదీర్ఘ కాలంగా పోరాడుతున్నాను. ఇకపై కూడా అంతే పట్టుదలతో పోరాటం కొనసాగిస్తాను." అంటూ చెరగని చిరునవ్వుతో పిడికిలెత్తి ప్రకటించటం ఆయనలోని ధీరోదాత్తతను ప్రతిబింబిస్తోంది.

ఈ కేసు నిరాధారమైనదని, నిలవదని, ప్రభుత్వ నిర్బంధంలోని డొల్లతనం ఎప్పుడో ఒకప్పుడు బయటపడక తప్పదని మోడీ షా ద్వయానికి తెలియనిది కాదు. అయినా, ప్రశ్నించేవారిని భయపెట్టాలని అక్రమ నిర్బంధానికి బరి తెగించింది. అమెరికాకు చెందిన 'న్యూయార్క్ టైమ్స్' పత్రిక గతేడాది ఆగస్టులో రాసిన తలాతోకా లేని కల్పిత కథనాన్ని ఊతంగా చేసుకొని, కుట్రకు ఉసిగొలిపింది. ప్రఖ్యాత విశ్వ విద్యాలయం జెఎన్‌యులో 70వ దశకంలోనే ఇంజినీరింగ్ విద్యను అభ్యసించి, ప్రజా పాత్రికేయుడుగా తనను తాను అంకితం చేసుకున్న ప్రబీర్ నిష్కళంక జీవితం తెరచిన పుస్తకం. అలాంటి జర్నలిస్టుపై దేశ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నట్టుగా న్యూయార్క్ టైమ్స్ కట్టుకథలు అల్లింది. కేంద్ర ప్రభుత్వం దానిని సాకుగా చూపి, న్యూస్‌క్లిక్‌తో సంబంధం ఉన్న జర్నలిస్టుల ఇళ్లపై ఏకకాలంలో దాడులు చేయించి, భయోత్పాతం సృష్టించింది. ల్యాప్‌టాపులను, కంప్యూటర్లను స్వాధీనం చేసుకొంది. ప్రబీర్ పుర్కాయస్థను, హెచ్‌ఆర్ విభాగం మేనేజర్ అమిత్ చక్రవర్తిని అరెస్టు చేసి నిర్బంధించింది. ఢిల్లీ కోర్టు ఆదేశించినా ఎఫ్ఐఆర్ కాపీని నిందితులకు కానీ, ఆయన కుటుంబ సభ్యులకు గానీ ఇవ్వలేదు. న్యూస్‌క్లిక్ బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసింది. అందులో పనిచేస్తున్న జర్నలిస్టులందరూ జడిసిపోయి, ఆధారం కోల్పోయి, న్యూస్‌క్లిక్ మూత పడిపోవాలని తలపోసింది.

ఒక సాధారణ వెబ్ న్యూస్ పోర్టల్‌పై కేంద్రానికి ఇంత కక్ష ఎందుకంటే- ఢిల్లీ సరిహద్దుల్లో వీరోచితంగా సాగిన రైతుల ఉద్యమానికి న్యూస్‌క్లిక్ సంఘీభావంగా నిలబడింది. రైతుల పోరాటంలో న్యాయం ఉందని అనేక వ్యాసాలూ, కథనాలూ ప్రచురించింది. ఇది నచ్చని మోడీ ప్రభుత్వం- చైనా అనుకూల ప్రచారం నిమిత్తం న్యూస్‌క్లిక్‌కి విదేశీ నిధులు అందుతున్నాయంటూ అమెరికా పత్రిక అడ్డగోలు కథనాన్ని అడ్డం పెట్టుకొని, నిరంకుశ చర్యలకు పాల్పడింది. బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రాసిన, ప్రసారం చేసిన మీడియా సంస్థలన్నింటిపైనా ఇలాంటి అణచివేతనే ప్రయోగించింది. ఎన్డీటీవీని అక్రమ పద్ధతుల్లో బిజెపి అనుకూల శక్తులు స్వాధీనం చేసుకున్నాయి. బిబిసి, దైనిక్ భాస్కర్, ది వైర్ వంటి మీడియా సంస్థలపై వేధింపులూ సాధింపులూ సాగాయి. అనేకమంది ప్రజా ఉద్యమకారులపై నిరంకుశమైన ఉగ్రవాద నిరోధక చట్టం (ఉపా) ప్రయోగించి, ఎలాంటి విచారణా లేకుండా ఏళ్లకు ఏళ్లు జైళ్లలో నిర్బంధిస్తోంది. ఈ నిరంకుశ ధోరణులపై ఇటీవల సుప్రీంకోర్టు వేస్తున్న మొట్టికాయలతో బిజెపి ప్రభుత్వానికి తలబొప్పి కడుతున్నా- దాని తీరు మారటం లేదు.

ప్రశ్నకు, భిన్నాభిప్రాయానికి జడిసే పాలకులు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించిన సందర్భాలు గతంలోనూ చాలా ఉన్నాయి. ఏకపక్ష ధోరణితో మూకస్వామ్యానికి తెర తీసిన పాలకులు చరిత్ర చెత్త బుట్టలో కలిసిపోయారు. ప్రజలను భావోద్వేగాల్లో ముంచెత్తి, కార్పొరేట్లకు సేవ చేయటమే ప్రధాన అజెండాగా సాగుతున్న బిజెపి పాలకులకూ అలాంటి గతే పడుతుంది!

మంచి మాట



పోటీలో ఒక్కరే గెలుస్తారు. గెలవలేని మిగతా పిల్లలు నిరాశా నిస్పృహలకు బలైపోతారు. జీవచ్ఛవాలుగా మిగిలిపోతారు. నిజానికి పోటీ అనేది విద్యార్థులలోని ప్రాణ శక్తిని హరించివేస్తుంది. వారిని వికృత రూపులుగా చేసివేస్తుంది.

- గిజుభాయి

విశ్లేషణ

'సెకి'తో పిపిఎలకు ఎపిఇఆర్‌సి ఆమోదం

పారదర్శకతకు తిలోదకాలు

అదానీ గ్రూపుకు చెందిన రాజస్థాన్ లోని ప్రాజెక్టుల నుండి 'సోలార్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా' (సెకి) ద్వారా 7000 మెగా వాట్ల (ఏడాదికి 17,000 మిలియన్ యూనిట్లకు మించకుండా) సౌర విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పంపిణీ కంపెనీలు చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలకు రాష్ట్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ (ఎపిఇఆర్‌సి) ఆమోదం పొందేవరకు జరిగిన వ్యవహారం ఆద్యంతం వివాదాస్పదంగా నడిచింది. ఎపిఇఆర్‌సి నియంత్రణా ప్రక్రియలో పాటించాల్సిన ప్రాథమిక సూత్రాలైన పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజల భాగస్వామ్యాలకు తిలోదకాలిచ్చే వ్యవహారంగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆశ్రిత పెట్టుబడిదారీ విధానానికి మార్గాన్ని సుగమం చేసే వ్యవహారంగా మారింది. సమగ్ర పరిశీలన లేకుండా, బహిరంగ విచారణలు జరపకుండా ఈ ఏర్పాటు వల్ల డిస్కాంల, వినియోగదారుల ప్రయోజనాలకు కలిగే హానిని పరిగణించకుండా, ప్రజా ప్రయోజనం పరిరక్షించాలని కోరుకునేవారు చేసిన వివరమైన నివేదనలను పట్టించుకోకుండా, ప్రభుత్వాల నిర్ణయాలకు ఏకపక్షంగా ఆమోద ముద్ర వేసింది.

ఎం. వేణుగోపాలరావు

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు డిస్కాంలు చేసిన ప్రతిపాదనలపై ఎటువంటి విచారణ, బహిరంగ విచారణ జరపకుండా, 'సెకి', రాష్ట్ర ప్రభుత్వంతో త్రైపాక్షిక ఒప్పందం చేసుకొనేందుకు ఎపిఇఆర్‌సి, 2021 నవంబర్ 11న వివాదాస్పద అనుమతి ఇవ్వటం తీవ్ర విమర్శలకు గురైంది. అదానీ గ్రూపును ఎంపిక చేస్తూ 'సెకి' అనుసరించిన టెండరు ప్రక్రియను, త్రైపాక్షిక ఒప్పందం చేసుకునేందుకు ఎపిఇఆర్‌సి ఇచ్చిన అనుమతి, చార్జీలను నిర్ణయిస్తూ కేంద్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ (సిఇఆర్‌సి) ఇచ్చిన ఉత్తర్వును సవాలు చేస్తూ దాఖలైన రెండు పిటిషన్లు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పెండింగులో ఉన్నాయి. త్రైపాక్షిక ఒప్పందం చేసుకునేందుకు ఎపిఇఆర్‌సి ఇచ్చిన అనుమతిని, దానికి సమర్ధనగా చేసిన వాదనలను ప్రశ్నిస్తూ, ఆ ఏర్పాటు వల్ల రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ సంస్థలకు, సిబ్బందికి, వినియోగదారులకు వాటిల్లే నష్టాన్ని వివరిస్తూ, బహిరంగ విచారణలు జరపాలని కోరుతూ 2021 డిసెంబరు 27న 2022-23 సంవత్సరానికి డిస్కాంల వార్షిక ఆదాయ అవసరాలు, చార్జీల ప్రతిపాదనలపై చేసిన నివేదనలలో భాగంగా 16 పేజీల నివేదనలు చేశాము. ఆ సంవత్సరానికి కమిషన్ జారీ చేసిన చార్జీల ఉత్తర్వులో మా నివేదనలను ఏ కమిషన్ పొందుపర్చలేదు. ఆ అంశాలపై నిర్దిష్టంగా తన ప్రతిస్పందనలను తెలపకుండా, త్రైపాక్షిక ఒప్పందం చేసుకునేందుకు అనుమతిస్తూ ఇచ్చిన తన ఉత్తర్వులోని వాదనలనే కమిషన్ పునరుద్ఘాటించింది. ఆ తరువాత రెండేళ్ళలో జరిగిన బహిరంగ విచారణలలో కూడా ఆ అంశాలను లేవనెత్తాము. అయినా, కమిషన్ వాటిని పట్టించుకోలేదు.

'సెకి'తో త్రైపాక్షిక ఒప్పందాన్ని 2021 డిసెంబరు 1న చేసుకున్నా, దానికి ఆమోదం తెలపాలని కోరుతూ మూడేళ్ళుగా కమిషన్‌లో పిటిషన్ ఎందుకు దాఖలు చేయలేదని గత జనవరి 29న బహిరంగ విచారణలో మేము ప్రశ్నించిన తరువాత డిస్కాంలు మరుసటి రోజే (కమిషన్ బహిరంగ విచారణలు ఫిబ్రవరి మొదటి తేదీ వరకు వరుసగా నాలుగు రోజుల పాటు కొనసాగుతుండగా) పిటిషన్ దాఖలు చేశాయి. 'సెకి'తో చేసుకున్న ఒప్పందాలకు ఆమోదం తెలపాలని కోరుతూ మూడు డిస్కాంలు, రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విద్యుత్ కొనుగోలు ఒప్పందాలకు, అనుబంధ ఒప్పందానికి అనుమతిస్తూ ఎపిఇఆర్‌సి ఏప్రిల్ 12వ తేదీన క్లుప్తంగా తొమ్మిది పేజీల ఉత్తర్వు ఇచ్చింది. గత ఫిబ్రవరి 21న జరిపిన విచారణలో, "ఈ విద్యుత్‌ను కొనుగోలు చేసేది ప్రభుత్వం గనుక, విద్యుత్ చట్టంలోని సంబంధిత సెక్షన్ ఈ విద్యుత్ కొనుగోలు ఒప్పందాలకు వర్తించక పోవచ్చు" అని అభిప్రాయపడుతూ, ఈ పిటిషన్ చెల్లుబాటు పైనే కమిషన్ సందేహం వెలిబుచ్చింది. ఇటువంటి అంశంపై ఒక పిటిషన్‌లో సిఇఆర్‌సి ఉత్తర్వు ఇచ్చాక, అదే ప్రయోజనం కోసం ప్రస్తుత పిటిషన్ చెల్లుతుందని పిటిషనర్లు చెప్పగలరా అని కమిషన్ ప్రశ్నించింది. పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలని కూడా కమిషన్ విచారణ సందర్భంగా డిస్కాంలకు సలహా ఇచ్చింది. వాస్తవానికి, సిఇఆర్‌సి 2022 జూన్ 26న ఇచ్చిన ఉత్తర్వులో పిపిఎలకు అనుమతి అంశాన్ని దాటవేసింది తప్ప ఆమోదం తెలపలేదు. ఎందుకంటే అది సిఇఆర్‌సి పరిధిలో లేదు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాలకు ఎపిఇఆర్‌సి ఆమోదం తెలపటం తాను

ఆ విద్యుత్ కొనుగోలు వల్ల, వచ్చే రెండు ఆర్థిక సంవత్సరాలలో ఏటా దాదాపు 50 శాతం మేరకు అధికంగా ఆర్.ఇ కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. దానివల్ల ఏర్పడే ఇబ్బందులు, వినియోగదారులపై పడే అదనపు భారాలను కమిషన్ పరిగణనలోకి తీసుకోలేదు. అనవసరమైన ఆర్.ఇ కొనుగోలు వల్ల ఉత్పత్తి తగ్గించే థర్మల్ విద్యుత్‌కు చెల్లించాల్సిన స్థిర చార్జీలు, ఆర్.ఇ పీక్ డిమాండును తీర్చలేదు గనుక మార్కెట్లో అధిక ధరలకు కొనుగోలు చేసే విద్యుత్ వల్ల వినియోగదారులపై పడుతున్న, పడబోయే నివారించదగిన భారాలను కమిషన్ పట్టించుకోలేదు.

సంవత్సరం	ఆర్.ఇ లభ్యత (మి.యూ.)	ఆర్‌పిపిఓ కింద కొనాల్సినది	తేడా
2024-25	21452	16719	4733
2025-26	20703	19591	10112
2026-27	35308	23461	11847

అంతకు ముందు వెలిబుచ్చిన అభిప్రాయాలు న్యాయపరంగా చెల్లేవి కాదని కమిషనే అంగీకరించినట్లు స్పష్టం చేస్తున్నది.

డిస్కాంల పిటిషన్లను, సంబంధిత పత్రాలను కమిషన్ వెబ్‌సైట్లో పెట్టకుండా, బహిరంగ విచారణ జరపకుండా, కమిషన్ ఆ పిటిషన్‌ను విచారణకు చేపట్టిన తీరుపై కొన్ని పత్రికలలో గత ఫిబ్రవరి 23న వచ్చిన విమర్శలపై కమిషన్ విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో దీనిపై బహిరంగ విచారణ జరపాల్సిన అవసరం లేదనే అభిప్రాయాన్ని వెలిబుచ్చింది. ఫిబ్రవరి 21న జరిపిన విచారణ అంశాలను కమిషన్ వెబ్‌సైట్లో ఉంచినా, కమిషన్ ప్రకటన పత్రికలలో వార్తగా వచ్చినా, ఏప్రిల్ 12న జరిగిన తుది విచారణలో ఏ అభ్యంతరదారు కమిషన్ ముందు హాజరు కాలేదని కమిషన్ తన ఉత్తర్వులో పేర్కొంది. కమిషన్ బహిరంగ విచారణ జరిపించాలని నిర్ణయించి, ఆసక్తిగలవారు తమ నివేదనలు చేయాలని కోరుతూ పబ్లిక్ నోటీసు ఇచ్చి, పిటిషను ప్రతిని, సంబంధిత పత్రాలను కమిషన్ వెబ్‌సైట్లో పెడితే, వాటిని అధ్యయనం చేసి లిఖితపూర్వక నివేదనలు చేసి, బహిరంగ విచారణలో అభ్యంతరదారులు పాల్గొని తమ వాదనలు వినిపించటం ఎపిఇఆర్‌సి ఏర్పడినప్పటి నుండి పాటిస్తున్న ప్రామాణిక విధానం. కమిషన్ అలా చేయకుండా, తదుపరి విచారణకు అభ్యంతరదారులెవరూ హాజరు కాలేదని కమిషన్ తన ఉత్తర్వులో పేర్కొనటం బహిరంగ విచారణ జరపని తన వైఫల్యాన్ని సమర్ధించుకునేందుకు ఒక సాకు మాత్రమే. ఇలాంటి అంశాలపై బహిరంగ విచారణ జరపాలని చట్టంలో లేదని వాదిస్తున్న కమిషన్ పబ్లిక్ నోటీసు ఇవ్వకుండా తాను జరుపుతున్న విచారణకు అభ్యంతరదారులు హాజరై, తమ వాదనలను వినిపించడానికి ఏ చట్టం, ఏ నియమనిబంధనలు అనుమతి స్తున్నాయో, వీలు కల్పిస్తున్నాయో వివరించే నిజాయితీని ప్రదర్శించలేదు. ఈ పిటిషన్‌పై బహిరంగ విచారణ జరపాల్సిన అవసరం ఉందని డిస్కాంల తరపున కమిషన్‌కు విచారణ సందర్భంగా నివేదించటం గమనార్హం. పిపిఎలు, చార్జీలు, ప్రాజెక్టుల పెట్టుబడి వ్యయంపై ఎపిఇఆర్‌సి ఏర్పడినప్పటి నుండి బహిరంగ విచారణలు జరుగుతున్నాయనేది 25 ఏళ్ళ అనుభవం. అలా విచారణ జరపకుండా ఏ చట్టం కమిషన్‌కు అడ్డు రావటం లేదు.

త్రైపాక్షిక ఒప్పందం చేసుకునేందుకు 2021 నవంబరులో కమిషన్ అనుమతించే నాటికి, ప్రస్తుతం కూడా డిస్కాములు ఒకపక్క వేల మి.యూ మిగులు విద్యుత్‌ను చూపుతూ, మరోపక్క భారీగా మార్కెట్లో విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్న పరిస్థితి ప్రతి ఏటా కొనసాగుతున్నది. రోజువారీ, సీజన్ వారీగా హెచ్చుతగ్గులకు గురవుతున్న డిమాండుకు అనుగుణంగా వివిధ రకాల విద్యుత్ మిశ్రమం సాధ్యమైన మేరకు ఉండేలా చూడటంలో రాష్ట్ర ప్రభుత్వం, డిస్కాంల, కమిషన్ల నిర్ణయాల లోటుపాట్లను కొనసాగుతున్న ఈ పరిస్థితి నిర్ధారిస్తున్నది. మిగులు వల్ల తగ్గిస్తున్న థర్మల్ ఉత్పత్తిలో 90-95 శాతం పునరుత్పత్తి అయ్యే విద్యుత్ (ఆర్.ఇ)ను కొనుగోలు చేయటం వల్లనేనని, దీనివల్ల తమకు ఏటా రూ.5000 కోట్లకు పైగా నష్టం వాటిల్లుతున్నదని డిస్కాంలు పలుమార్లు పేర్కొన్నాయి. అయిదవ నియంత్రణా కాలానికి (2024-25 నుండి 2028-29 వరకు) విద్యుత్ అవసరాలు, తదితరాలపై గత కమిషన్ ఇచ్చిన ఉత్తర్వు, డిస్కాంల అంచనాలు, కేంద్ర విద్యుత్ అధారిటీ (సిఇఎ) సర్వేలను పరిగణించి అలా అనుమతించినట్లు కమిషన్ గత, ప్రస్తుత ఉత్తర్వులలో పేర్కొంది. గత కమిషన్ నాల్గవ నియంత్రణా కాలానికి విద్యుత్ అవసరాలకు ఉత్తర్వును, ఐదవ నియంత్రణా కాలానికి సూచన ప్రాయమైన ఉత్తర్వును ఇచ్చింది. 5, 6 నియంత్రణా కాలాలకు విద్యుత్ అవసరాలు, తదితర అంశాలపై విచారణ జరిపిన కమిషన్ ఇంకా ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంది. తాను అనుమతిచ్చే నాటికి కొనసాగుతున్న వాస్తవ పరిస్థితులను విశ్లేషించకుండా 7000 మె.వా సౌర విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకునేందుకు కమిషన్ అనుమతి ఇచ్చింది. సిఇఎ అంచనాలు సాధారణంగా అవసరానికి మించి ఉంటున్నాయని అనుభవం నిర్ధారిస్తున్నది. డిస్కాంల అంచనాలు డిమాండును సిఇఎ అంచనాల కన్నా ఏడాదికి పది వేల మి.యూ చొప్పున ఎక్కువగా చూపుతున్నాయి. దీనివల్ల ఒక పక్క మిగులు విద్యుత్ లభ్యత, మరోపక్క మార్కెట్లో భారీగా విద్యుత్ కొనుగోలు చేస్తున్న పరిస్థితి కొనసాగుతుంది.

17 వేల మి.యూ సౌర విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వమే మొత్తం ఖర్చును భరిస్తున్నందున వినియోగదారులపై భారం ఉండదన్నది కమిషన్ వాదన. ఈ సౌర విద్యుత్ ధర డిస్కాంలు ప్రస్తుతం కొనుగోలు చేస్తున్న ఆర్ఇ సగటు ధర కన్నా యూనిట్‌కు 40-50 పైసల మేరకు తక్కువగా ఉంటుందని, అది వినియోగదారులకు ప్రయోజనకరమని కమిషన్ వాదన. ఇవి రెండూ అసంబద్ధమైన వాదనలే. అదానీ సౌర విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసుకొనడానికి కమిషన్ అనుమతించే నాటికి మార్కెట్లో పోటీ బిడ్డింగు ద్వారా తేలిన అతి తక్కువ సౌర విద్యుత్ ధరతో పోల్చాలి తప్ప, ఎ.పి డిస్కాంలు కొనుగోలు చేస్తున్న ఆర్.ఇ సగటు ధరతో పోల్చటం సరికాదు. అదానీ సౌర విద్యుత్ ధర యూనిట్‌కు రూ.2.49 ఆనాటికే పోటీ బిడ్డింగుల ద్వారా తేలిన అతి తక్కువ సౌర విద్యుత్ ధర యూనిట్‌కు రూ.2 కన్నా చాలా ఎక్కువ. అదానీ సౌర విద్యుత్‌కు అంతర్ రాష్ట్ర ప్రసార చార్జీలు, ప్రసార నష్టాల నుండి కేంద్ర ప్రభుత్వం మినహాయింపు ఇస్తున్నది గనుక ఆ విధంగా కూడా అది ప్రయోజనకరమన్నది మరో వాదన. ఈ మినహాయింపులకయ్యే వ్యయాన్ని ఎవరు భరించాలనేది కేంద్ర విధానంలో స్పష్టం చేయలేదు. ఇందుకయ్యే ఖర్చును కేంద్ర విద్యుత్ ప్రసార సంస్థ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు కేంద్రం సర్దుబాటు చేయటంలేదు. పిజిసిఐఎల్, ఇతర ప్రైవేటు సంస్థలు ఏర్పాటు చేసే ప్రసార వ్యవస్థల సామర్ధ్యాన్ని ఉపయోగించుకున్న మేరకు గాకుండా, అవి ఉన్న ప్రాంతంలోని డిస్కాంలు పూర్తి ప్రసార సామర్ధ్యం మేరకు మొత్తం ప్రసార చార్జీలను భరించే విధంగా సిఇఆర్‌సి అడ్డగోలు ఉత్తర్వు ఇచ్చింది. అంటే, కేంద్రం ఇచ్చినట్లు ప్రచారం చేసుకొంటున్న మినహాయింపుల మొత్తాన్ని కూడా డిస్కాంలు, అంటే వాటి వినియోగదారులు, భరించాల్సిన అంతర్ రాష్ట్ర ప్రసార చార్జీలలో సిఇఆర్‌సి చేర్చింది.

ఈ సౌర విద్యుత్ కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం మొత్తం ఖర్చును భరించడానికి, పిపిఎలకు, వాటికి కమిషన్ ఆమోదం తెలపటానికి ఏమీ సంబంధం లేదు. ప్రస్తుతం డిస్కాంలు, తరువాత కొత్తగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వ్యవసాయ విద్యుత్ సరఫరా కంపెనీ (ఎపిఆర్ఎపిఎస్‌కామ్) పంపిణీ లైసెన్సుదారుగా కమిషన్ ఆమోదం పొందాక ఈ విద్యుత్‌ను వ్యవసాయ వినియోగానికి సరఫరా చేస్తాయి. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా ప్రభుత్వ విధానమైనా, అందుకు అవసరమైన సబ్సిడీని భరిస్తామని ప్రతి ఏటా చార్జీల ఉత్తర్వు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం కమిషన్‌కు లిఖితపూర్వకంగా తెలియజేస్తున్నది. భవిష్యత్‌లో రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విధానాన్ని యథాతథంగా కొనసాగిస్తాయని ఊహించటానికి ఆస్కారం లేదు. కొంత సబ్సిడీతో వ్యవసాయానికి ఎత్తిపోతల పథకాలు, ఇతర వ్యవసాయ అనుబంధ వినియోగదారులకు కొత్త డిస్కాం విద్యుత్ సరఫరా చేస్తుందా అనేది కూడా పరిశీలించాలి.

డిస్కాంలు పునరుత్పత్తి విద్యుత్ కొనుగోలు బాధ్యత (ఆర్‌పిపిఓ) ఉత్తర్వు కింద కొనుగోలు చేయాల్సిన ఆర్.ఇ ని పరిగణిస్తూ, ఈ 17,000 మి.యూ సౌర విద్యుత్‌ను కలిపినా కూడా... కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆర్‌పిపిఓ నోటిఫికేషన్ ప్రకారం ఎ.పి డిస్కాంలు కొనాల్సిన ఆర్.ఇ ని కొనలేకపోతాయని తన ఉత్తర్వులో కమిషన్ పేర్కొంది. ప్రస్తుతం అమలులో ఉన్న కమిషన్ జారీ చేసిన ఆర్‌పిపిఓ ఉత్తర్వు ప్రకారం డిస్కాంలు కొనాల్సిన ఆర్.ఇ, లభ్యత, తేడా ఈ కింది విధంగా ఉన్నట్లు కమిషన్ తన ఉత్తర్వులో చూపింది.

కమిషన్ ఇచ్చిన ఆర్‌పిపిఓ ఉత్తర్వు ప్రకారం డిస్కాంలు కొనాల్సిన కనీస ఆర్.ఇ ఉంటుంది తప్ప, కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ జారీ చేసే నోటిఫికేషన్లను బట్టి కాదు. ఆ నోటిఫికేషన్లు మార్గదర్శక సూత్రాలు మాత్రమే. ఆర్‌పిపిఓ కింద డిస్కాంలు కనీసం ఎంత ఆర్.ఇ ని కొని తీరాల్సిందీ నిర్ణయించాల్సింది కమిషనే. రెండవది, 2021 నవంబరులో త్రైపాక్షిక ఒప్పందం చేసుకునేందుకు డిస్కాంలకు కమిషన్ అనుమతి ఇచ్చే నాటికే డిస్కాంలు అవసరంలేని ఆర్.ఇ ని చాలా అధికంగా కొనుగోలు చేసి పైన వివరించిన ఇబ్బందులు, నష్టాలను ఎదుర్కొంటున్నాయి. వినియోగదారులపై అదనపు భారాలను మోపుతున్నాయి. కమిషన్ ఆ అనుమతి ఇచ్చే నాటికి 2022 జులై 22న, 2023 అక్టోబరు 20న కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆర్‌పిపిఓకు సంబంధించి జారీ చేసిన నోటిఫికేషన్లు ఉనికిలో లేవు. అందువల్ల, వాటి ఆధారంగా కమిషన్ 17000 మి.యూ సౌరవిద్యుత్ కొనుగోలుకు ఒప్పందం చేసుకునేందుకు డిస్కాంలకు అనుమతి ఇచ్చిందని భావించటానికి ఆస్కారం లేదు. ఆ విద్యుత్ కొనుగోలు వల్ల, ప్రస్తుత, వచ్చే రెండు ఆర్థిక సంవత్సరాలలో ఆర్‌పిపిఓ లో నిర్దేశించిన దానికి మించి డిస్కాంలు చాలా అధికంగా, వచ్చే రెండు ఆర్థిక సంవత్సరాలలో ఏటా దాదాపు 50 శాతం మేరకు అధికంగా ఆర్.ఇ కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. దానివల్ల ఏర్పడే ఇబ్బందులు, వినియోగదారులపై పడే అదనపు భారాలను కమిషన్ పరిగణనలోకి తీసుకోలేదు. అనవసరమైన ఆర్.ఇ కొనుగోలు వల్ల ఉత్పత్తి తగ్గించే థర్మల్ విద్యుత్‌కు చెల్లించాల్సిన స్థిర చార్జీలు, ఆర్.ఇ పీక్ డిమాండును తీర్చలేదు గనుక మార్కెట్లో అధిక ధరలకు కొనుగోలు చేసే విద్యుత్ వల్ల వినియోగదారులపై పడుతున్న, పడబోయే నివారించదగిన భారాలను కమిషన్ పట్టించుకోలేదు. అవసరానికి మించి ఆర్.ఇ కొనుగోలుకు గతంలో ప్రభుత్వం తీసుకున్న అడ్డగోలు నిర్ణయాల ప్రకారం డిస్కాంలు చేసుకున్న పిపిఎలకు అప్పటి కమిషన్ ఇచ్చిన ఆమోదాల వల్ల కొనసాగుతున్న ఇబ్బందులు, నష్టాలు, వినియోగదారులపై పడుతున్న నివారించదగిన భారాల అనుభవం నుండి ప్రస్తుత కమిషన్ గుణపాఠం తీసుకోకుండా అదే నష్టదాయక ఒరవడిని కొనసాగించిందని ఈ వ్యవహారం నిర్ధారిస్తున్నది.

(మిగతాది తదుపరి సంచికలో)

/వ్యాసకర్త విద్యుత్ రంగ నిపుణులు/

వ్యాఖ్య

ఉక్రెయిన్‌పై మరో పెద్ద దాడి!

"పశ్చిమ దేశాలు ఎలాంటి ప్రచారం చేసినా, ఎన్ని ఆయుధాలు ఇచ్చినా చొచ్చుకు వస్తున్న పుతిన్ సేనలను నివారించటంలో విఫలం కావటమే గాక అనేక ప్రాంతాల నుంచి ఉక్రెయిన్ మిలిటరీ వెనక్కు తగ్గుతున్నది. ఉక్రెయిన్ ఆక్రమణ కంటే దాన్ని ఆర్థికంగా నిర్వీర్యం చేసే ఎత్తుగడలతో రష్యా ముందుకు పోతున్నది. రెండవ పెద్ద పట్టణమైన ఖార్‌కివ్‌ను పట్టుకోవటం రష్యా లక్ష్యం కాదని, దాన్ని నాశనం చేసేందుకు అవసరమైన బాంబు దాడులు జరపవచ్చని, వాటిని అడ్డుకొనేందుకు తమ వద్ద అవసరమైన గగనతల రక్షణ వ్యవస్థలు లేవని ఉక్రెయిన్ అధికారులు చెబుతున్నారు."

నాటో కూటమి కుట్రలో భాగస్వామిగా మారి తన ఉనికికి ముప్పు తలపెట్టిన ఉక్రెయిన్‌పై రష్యా ప్రారంభించిన సైనిక చర్య గురువారం నాడు 813వ రోజులోకి ప్రవేశించింది. ఒక వైపు అనేక ప్రాంతాల నుంచి జెలెన్‌స్కీ సేనలు ప్రాణాల రక్షణకు వెనక్కు తగ్గుతుండగా రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున దాడి చేసేందుకు పుతిన్ సైన్యం సన్నాహాలు చేస్తున్నట్లు వార్తలు. దిగజారుతున్న మిలిటరీ మనోధైర్యాన్ని నిలబెట్టేందుకు అమెరికా పెద్ద ఎత్తున ఆయుధ, ధనసాయం చేసేందుకు పూనుకుంది. మరోవైపున వచ్చే నెలలో ఉక్రెయిన్ వైఖరికి అనుగుణంగా స్విట్జర్లాండ్‌లో తలపెట్టిన శాంతి సదస్సుకు తమ ప్రతినిధులను పంపుతున్నట్లు ఇప్పటి వరకు 50 దేశాల నుంచి వర్తమానం అందినట్లు ఆ దేశ అధ్యక్షురాలు వియోలా వెల్లడించారు. ఈ సమావేశానికి రష్యాను ఆహ్వానించలేదన్నారు. రష్యా దాడులు తీవ్రం కానున్న పూర్వ రంగంలో తలపెట్టిన విదేశీ పర్యటనలన్నింటినీ వాయిదా వేసుకున్నట్లు జెలెన్‌స్కీ ప్రకటించాడు. గత నెలలో మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన తరువాత తొలిసారిగా సీ జిన్‌పింగ్ ఆహ్వానం మేరకు రెండు రోజుల పర్యటనకు వ్లదిమిర్ పుతిన్ చైనా వెళ్లాడు. 1949లో కమ్యూనిస్టు చైనా ఆవిర్భావాన్ని సోవియట్ యూనియన్ గుర్తించి 75 సంవత్సరాలు గడచిన సందర్భంగా బీజింగ్‌లో గురువారం నాడు ఏర్పాటు చేసిన ఒక ఒక ఉత్సవ కార్యక్రమంలో సీ జిన్‌పింగ్-పుతిన్ పాల్గొన్నారు. ఈ పర్యటనలో పశ్చిమ దేశాలు విధించిన మరిన్ని ఆంక్షలు, మిలిటరీకి అవసరమైన ఆయుధాలు, ఇతర సామగ్రి, ప్రపంచ రాజకీయాల గురించి సీ జిన్‌పింగ్‌తో చర్చలు జరిపే అవకాశం ఉంది. తాము సరఫరా చేసే పేట్రియాట్ గగనతల రక్షణ వ్యవస్థలతో సహా ఆయుధాలను ఆత్మ రక్షణకు తప్ప రష్యా భూభాగంపై దాడులు జరపటానికి వినియోగించరాదని తాము కోరుతున్నామని, అయితే ఉక్రెయిన్ ఏం చేసేదీ తెలియదన్నట్లుగా అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ చెప్పాడు.

పశ్చిమ దేశాలు ఎలాంటి ప్రచారం చేసినా, ఎన్ని ఆయుధాలు ఇచ్చినా చొచ్చుకు వస్తున్న పుతిన్ సేనలను నివారించటంలో విఫలం కావటమే గాక అనేక ప్రాంతాల నుంచి ఉక్రెయిన్ మిలిటరీ వెనక్కు తగ్గుతున్నది. ఉక్రెయిన్ ఆక్రమణ కంటే దాన్ని ఆర్థికంగా నిర్వీర్యం చేసే ఎత్తుగడలతో రష్యా ముందుకు పోతున్నది. రెండవ పెద్ద పట్టణమైన ఖార్‌కివ్‌ను పట్టుకోవటం రష్యా లక్ష్యం కాదని, దాన్ని నాశనం చేసేందుకు అవసరమైన బాంబు దాడులు జరపవచ్చని, వాటిని అడ్డుకొనేందుకు తమ వద్ద అవసరమైన గగనతల రక్షణ వ్యవస్థలు లేవని ఉక్రెయిన్ అధికారులు చెబుతున్నారు. ఆ పట్టణ పరిసరాలపై పుతిన్ మిలిటరీ కేంద్రీకరించటంతో ఇప్పటికే కొన్ని చోట్ల నుంచి జెలెన్‌స్కీ సేనలు వెనక్కు తగ్గాయి. మరోవైపు రిజర్వు దళాలతో సహా మిలిటరీని ఆ నగరం వెలుపల కేంద్రీకరిస్తున్నట్లు వార్తలు. రష్యా సరిహద్దుల నుంచి ఈ ప్రాంతం కేవలం 40 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. అమెరికా ఇచ్చిన ఆయుధాలను రష్యాపై దాడులకు వినియోగిస్తే పరిణామాలు మరో రూపం తీసుకుంటాయి. తనపై అమెరికా జరిపిన ప్రత్యక్ష దాడిగానే రష్యా పరగణిస్తుంది. అలాంటి పరిస్థితిని ఎన్నికలకు ముందు జో బైడెన్ కోరుకోవటం లేదు. ఖార్‌కివ్ ప్రాంతంలో రష్యా పైచేయి సాధిస్తే గనుక అది ప్రమాద ఘంటిక అవుతుందని బ్రిటన్ రక్షణ మంత్రి గ్రాంట్ షాప్స్ వ్యాఖ్యానించటమే కాదు, అప్పుడప్పుడూ మద్దతు ఇవ్వటమేగాక అన్ని సమయాల్లో ఉక్రెయిన్‌కు మద్దతు ఇవ్వాలని అన్నాడు. అమెరికా ప్రకటించిన

60 బిలియన్ డాలర్ల సాయం చాలా ఆలశ్యమైందని కూడా అన్నాడు.

ఉక్రెయిన్ సంక్షోభంలో చైనా తటస్థంగా ఉంది. సైనిక చర్యను ఖండించలేదు. నేరుగా రష్యాకు ఆయుధాలను అందించటంలేదు గానీ తయారీకి అవసరమైన సాయం చేస్తున్నట్లు పశ్చిమ దేశాలు ఆరోపిస్తున్నాయి. సమస్య పరిష్కారానికి చైనా ప్రతిపాదించిన శాంతి పథకం గురించి చర్చించటానికి తాము సిద్ధంగా ఉన్నట్లు పుతిన్ మరోసారి స్పష్టం చేశాడు. తమ సమస్య గురించి చైనా నాయకత్వం అర్ధం చేసుకున్నదని అన్నాడు. మిలిటరీ చర్యకు ముందు రెండు దేశాలూ ఎలాంటి పరిమితులు లేని భాగస్వాములుగా ప్రకటించుకున్న సంగతి తెలిసిందే. తాజా పర్యటనలో ఇది మరింత విస్తరించనుందని నూతన మార్గాలకు బాట వేస్తుందని రష్యా ఒక ప్రకటనలో తెలిపింది. నివురు గప్పిన నిప్పులా ఉన్న పరిస్థితిలో ఎవరి ఎత్తుగడలతో వారు ముందుకు పోతున్న పూర్వ రంగంలో రానున్న రోజుల్లో ఉక్రెయిన్ సంక్షోభం ఏ మలుపు తిరిగేదీ అనూహ్యమే.

- ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

సందర్భం

డెంగీ కట్టడికి...

చికిత్సతో నయం చేయగల డెంగీ వ్యాధి రెండవసారి సోకితే ప్రాణాంతకంగా మారవచ్చు. దోమ కాటు అనంతరం 3-14 రోజుల్లో డెంగీ వ్యాధి లక్షణాలు బయట పడతాయి. డెంగీ వైరస్‌కు సరైన యాంటీ-వైరల్ ఔషధాలు లేనప్పటికీ తొలి దశలో గుర్తిస్తే చికిత్స సులభం అవుతుంది. రక్త పరీక్షల ద్వారా డెంగీ వ్యాధి నిర్ధారణ చేస్తారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త పడాలి. నీటి పాత్రలకు మూతలు పెట్టాలి. కుటుంబ సభ్యులు శరీరం పూర్తిగా కప్పేలా దుస్తులు ధరించాలి. దోమ తెరలు, దోమలను వికర్షించే ఔషధాలు వాడాలి. దోమలు దరి చేరకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. డెంగీ నివారణ, నియంత్రణ ప్రతి ఒక్కరి కనీస బాధ్యత. దోమల తావులను గుర్తించి నాశనం చేయడం, దోమ కాటు నుంచి స్వీయ రక్షణ పొందడం, తొలి దశలోనే గుర్తించడం, దోమల నియంత్రణకు తగు చర్యలు తీసుకోవడం మరువ రాదు. డెంగీ లాంటి పలు వ్యాధుల నియంత్రణకు, రోగ నిరోధకశక్తి పెరుగుదలకు శారీరక వ్యాయామం చేయడం, పోషకాహారం తీసుకోవడం లాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. "డెంగీ నివారణకు చేయి చేయి కలుపుదాం" అనే నినాదంతో ప్రాణాంతక వ్యాధి కట్టడికి తగు జాగ్రత్తలు తీసుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి

ఓటింగ్ డేటా వెల్లడికి నిరాకరించడం
ఎన్నికల ప్రక్రియనే ప్రశ్నార్థకం చేస్తుంది : ఏచూరి

- ఎందుకు విడుదల చేయడం లేదో అర్థం కావడం లేదు : మాజీ సిఇసి ఖురేషి

సీతారాం ఏచూరి

ఖురేషి

కోల్‌కతా : నిజమైన ఓటింగ్ వివరాలను వెల్లడించడానికి ఎన్నికల సంఘం నిరాకరించడం మొత్తం ఎన్నికల ప్రక్రియనే ప్రశ్నార్థకం చేస్తుందని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. గురువారం మధ్యాహ్నం ఇక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ 'తుది గుణాంకాలను ఇసి విడుదల చేయకపోవడం అవకతవకలకు ఆస్కారమిచ్చేదిగా ఉంది. మొత్తం ఎన్నికల ప్రక్రియనే ప్రశ్నార్థకం చేస్తుంది' అని అన్నారు. 'ఎన్నికల కమిషన్ అనేది చట్టబద్ధమైన రాజ్యాంగ సంస్థ. ఎన్నికలు జరుగుతున్నప్పుడు కోర్టులు కూడా జోక్యం చేసుకోవు' అని సీతారాం ఏచూరి తెలిపారు. మిగిలిన ప్రతిపక్షాల మాదిరిగానే సిపిఎం కూడా తన తదుపరి చర్యలపై కసరత్తు చేస్తోందని చెప్పారు. 'మేం చట్టపరమైన అవకాశాల కోసం అన్వేషిస్తున్నాం. అలాగే, ప్రజా ఒత్తిడిని కొనసాగించే పద్ధతిని కూడా కొనసాగిస్తున్నాం' అని చెప్పారు.

మొదటి మూడు దశల్లోనూ ఓటింగ్ పూర్తయిన తరువాత ఎన్నికల సంఘం విలేకరుల సమావేశం నిర్వహించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ గత శనివారం ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఉమెన్స్ ప్రెస్ కార్ప్స్, ది ప్రెస్ అసోసియేషన్, ఫారిన్ కరస్పాండెంట్స్ క్లబ్ అధ్యక్షులు ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు లేఖ రాశారు. '2019 ఎన్నికల వరకూ కూడా ప్రతి దశలోనూ ఓటింగ్ తరువాత విలేకరుల సమావేశం నిర్వహించడం సాధారణ పద్ధతి. 'ప్రజాస్వామ్యం అతిపెద్ద పండుగ'గా పరిగణించబడే సార్వత్రిక ఎన్నికల ఓటింగ్ రోజున ఏమి జరిగిందో తెలుసుకునే హక్కు పౌరులకు ఉంది' అని లేఖలో పేర్కొన్నారు.

ఇసి ఎందుకు సమాచారం విడుదల చేయలేదో అర్థం కావడం లేదు : మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ ఖురేషి

పూర్తి సమాచారాన్ని ఎన్నికల సంఘం ఎందుకు విడుదల చేయలేదో అర్థం కావడం లేదని మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ వై.ఎస్. ఖురేషి అన్నారు. 'పూర్తి సమాచారాన్ని ఇసి ఎందుకు విడుదల చేయలేదో నాకు అర్థం కావడం లేదు. ఇలాంటి ఫిర్యాదు గతంలో వచ్చినట్లు నాకు గుర్తు లేదు' అని ఖురేషీ తెలిపారు.

పోలింగ్ శాతం విడుదల్లో జాప్యంపై సీతారాం ఏచూరితోపాటు ప్రతిపక్ష నాయకులు మల్లిఖార్జున ఖర్గే, ముఖ్యమంత్రులు అరవింద్ కేజ్రీవాల్, మమతా బెనర్జీ తదితరులు ఆందోళన వ్యక్తం చేశారు. జాప్యాన్ని ప్రశ్నించారు.

రూల్‌బుక్ ప్రకారం, ప్రతీ పోలింగ్ స్టేషన్‌లోని ప్రిసైడింగ్ అధికారి తప్పనిసరిగా పోలింగ్ ముగిసే సమయానికి పోలైన మొత్తం ఓట్లను కంపైల్ చేసి దానిని ఫారమ్ 17 అని పిలవబడే పేపర్‌లో నమోదు చేయాలి. ఈ ఫారమ్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు, రిటర్నింగ్ ఆఫీసర్‌కు అందజేయాలి. అదే రోజు లేదా మరుసటి రోజున అన్ని పోలింగ్ స్టేషన్ల నుండి డేటాను క్రోడీకరించి, తుది పోలింగ్‌ని పూర్తి సంఖ్యలో ఇసికి ఇవ్వడం రిటర్నింగ్ అధికారి బాధ్యత.

ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ప్రతిపక్షాలు భయపడేందుకు అనేక కారణాలున్నాయి. మొదటి దశ పోలింగ్ ఏప్రిల్ 19న నిర్వహించగా, రెండో దశ ఏప్రిల్ 26న జరిగింది. మొదటి దశ పోలింగ్ ముగిసిన 11 రోజుల తర్వాత అంటే, ఏప్రిల్ 30న ఇసి తుది ఓటింగ్ శాతాన్ని విడుదల చేసింది. ప్రాథమిక పోలింగ్ శాతం కంటే తుది పోలింగ్ శాతం గణనీయంగా పెరిగింది. ఇలాంటి అంశాలు ప్రతిపక్షాలను ఆందోళనపరుస్తున్నాయి. మరోవైపు తుది పోలింగ్‌ను వెల్లడించడంలో జాప్యాన్ని వ్యతిరేకిస్తూ ఎడిఆర్ ఇప్పటికే సుప్రీంకోర్టులో పిటీషన్ వేసింది. ఇది వచ్చే వారంలో విచారణకు వచ్చే అవకాశం ఉంది.

కోడ్ ఉల్లంఘించారు

- విసిల నియామకాలపై ఇసికి నీలోత్పల్ బసు లేఖ

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్ అమల్లో వుండగా జరిగిన వైస్ ఛాన్సలర్ల నియామకాలను రద్దు చేయాలని కోరుతూ సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు నీలోత్పల్ బసు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌కు లేఖ రాశారు. ఓట్ల లెక్కింపు జరగడానికి మూడు వారాల ముందుగా, ఎన్నికల నిబంధనావళి అమల్లో వున్నప్పుడు సెంట్రల్ యూనివర్శిటీలకు వైస్ ఛాన్సలర్లను కేంద్ర ప్రభుత్వం నియమిస్తోంది. శ్రీపెరంబదూర్‌లోని రాజీవ్‌గాంధీ జాతీయ యువజనాభివృద్ధి సంస్థ డైరెక్టర్‌ను కేంద్ర ప్రభుత్వం ఇటీవలే నియమించింది. ఏప్రిల్ 30న ఆయనను నియమించారు. తిరిగి ఈ నెల 17న పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ పదవికి ఇంటర్వ్యూ కూడా నిర్వహించనున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో వుండగా ఇంత హడావిడిగా పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్, ఇతర సెంట్రల్ యూనివర్శిటీలు, కేంద్ర నిధులతో నడిచే ఉన్నత విద్యాసంస్థలకు నియామకాలను ప్రభుత్వం చేపట్టడంలో ఔచిత్యమేమిటి? ఆరెస్సెస్ నేపథ్యం కలిగిన విద్యావేత్తలను నియమించాలన్నదే వారి ప్రయత్నంగా కనిపిస్తోందని నీలోత్పల్‌బసు ఆ లేఖలో విమర్శించారు. ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు జరిగేలా చూసుకుని, ఈ నియామకాల్ని రద్దుచేయాలని భారత ఎన్నికల కమిషన్ తక్షణమే ఆదేశాలు జారీ చేయాలని ఆయన ఆ లేఖలో కోరారు.

హెచ్ 1బి వీసాదారులకు ఊరట

- ఉద్యోగం కోల్పోయినా మరికొంత కాలం ఉండొచ్చు : అమెరికా

న్యూయార్క్ : హెచ్ 1బి వీసాదారులు ఉద్యోగం కోల్పోయిన గ్రేస్ పీరియడ్‌కు మించి అమెరికాలో మరికొంత కాలం ఉండే విధంగా నిబంధనలు సవరించింది. ఇటీవల అమెరికాలో అనేక ప్రముఖ సంస్థల కారణంగా, ఎక్కువ సమయం నోటీసులు ఇవ్వకుండా ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వలస వచ్చిన ఉద్యోగుల కోసం అమెరికా పౌరసత్వం, ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యుఎస్‌సిఐఎస్) తన నిబంధనలు సవరించింది. ఇప్పటి వరకూ ఉద్యోగం కోల్పోయిన హెచ్ 1బి వీసాదారులు అమెరికాలో రెండు నెలలు (60 రోజులు) మాత్రమే ఉండేందుకు వీలుంది. ఈ సవరణ నేపథ్యంలో వీరంతా మళ్లీ ప్రత్యేకంగా ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్ (ఇఎడి)కి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇఎడి వచ్చిన తరువాత మరో 180 రోజులపాటు దేశంలో ఉండటానికి అధికారులు అనుమతిస్తారు. హెచ్ 1బి వీసాదారులు ఈ అవకాశంతో కొత్త ఉద్యోగాలు అన్వేషించడానికి సమయం దొరుకుతుందని, అక్రమ వలసలు నివారించవచ్చునని అధికారులు చెబుతున్నారు.

CHANGE OF NAME

కందగట్ల విశ్వనాథ్ (ప్రస్తుత పేరు, అన్ని సర్టిఫికేట్స్ నందు) S/o కందగట్ల వీరాస్వామి, డోర్ నెం: 24-28/2-32, ఎన్.ఎస్.రావు వీధి, దుర్గాపురం, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా-520003. నా పాత పేరు కందగట్ల వెంకట్ రాజు, S/o కందగట్ల వీరాస్వామి అని తెలియజేయుచున్నాను.

నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తెలిసినది)
రిజిష్టర్డు ఆఫీసు: టవర్ 3, వింగ్ బి, కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్, కుర్లా (వెస్ట్), ముంబయి-400070.
రీజినల్ ఆఫీసు: 3వ & 4వ అంతస్తు, శ్రీ ప్రశాంతి సాయి టవర్స్, ప్లాట్ నెం.68, మున్సిపల్ నెం.8-2-248, నాగార్జున హిల్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, పంజగుట్ట దగ్గర, హైదరాబాద్-500082

SARFAESI చట్టం, 2002 లోని రూల్ 8(1) క్రింద స్వాధీనతా ప్రకటన

ఏదైతే క్రింది సంతకందారు **నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తెలిసినది)** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) ఆర్డినెన్స్ 2002, (ఆర్డర్ 3 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో ఈ నోటీసు స్వీకరించిన 60 రోజులలోగా చెల్లింపు యొక్క వాస్తవ తేది వరకు ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతో సదరు నోటీసులోని పేర్కొన్న మొత్తాన్ని సంబంధిత ఋణగ్రహీతలు తిరిగిచెల్లించవలసిందిగా కోరుతూ ఋణగ్రహీత/లకు డిమాండ్ నోటీసు జారీచేయబడినది. ఋణగ్రహీతలు/సహ ఋణగ్రహీతలు తమ బాకీలను పూర్తిగా చెల్లించుటలో విఫలం చెందియున్న కారణంగా, ప్రధానంగా ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, **నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తెలిసినది)** యొక్క చార్జ్‌కు లోబడి ఆస్తులతో ఎలాంటి లావాదేవీలు మరియు ఆస్తులతో లావాదేవీలు జరుపకూడదని ప్రత్యేకంగా ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరించడంతో సహా తేదిలలో పేర్కొన్న సదరు రూల్స్‌లోని రూల్ 8 చదువుతూ యొక్క సెక్షన్ 13(4) క్రింద అతని సంక్రమించిన అధికారాలతో ఇక్కడ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకున్నారు. సంబంధిత తేదిల నుండి భవిష్యత్ వడ్డీ, ఖర్చులు మరియు చార్జీలతో పేర్కొన్న మొత్తం కొరకు. సెక్షన్ 13(2) క్రింద ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు మరియు హామీదారులు, సెక్యూరిటీలు, బకాయిలు, డిమాండ్ నోటీసు యొక్క వివరాలు పంపించడమైనది మరియు అందులో క్లెయించేసిన మొత్తం మరియు స్వాధీనత తేది వివరాలు క్రింద ఇవ్వడమైనది:

1. ఋణగ్రహీత, సహ ఋణగ్రహీత, హామీదారు పేరు మరియు చిరునామా, ఋణ ఖాతా నెంబరు మరియు ఋణ మొత్తం:
దుపాటి శ్రీకాంత్ (ఋణగ్రహీత), దుపాటి అనూష (సహ-ఋణగ్రహీత)
డి.నెం.40-16-1/39, జార్జ్‌పేట్, లబ్బీపేట్, ప్రశాంతి హాస్పిటల్ దగ్గర, వెంకటేశ్వరపురం, విజయవాడ-520010
LAN.NO.:LVIJSBI0000095925, **ఋణ ఒప్పందం తేదీ:** 09-02-2023 **డిమాండ్ నోటీసు తేదీ:** 23-01-2024
ఋణం మొత్తం: రూ.14,40,000/- (రూపాయలు పద్నాలుగు లక్షల నలభైవేలు మాత్రమే),
బకాయి మొత్తం: రూ.14,95,362.48/- (రూపాయలు పద్నాలుగులక్షల తొంబైఐదువేల మూడువందల అరవైఏడు &నలభైఎనిమిది పైసలు మాత్రమే),
లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 15.05.2024

సెక్యూర్డు అసెట్ వివరాలు: అసిస్ట్ 216188 కొత్త, మున్సిపల్ వార్డ్ నెం 27, ఎన్‌టిఎస్ నెం.80, బ్లాక్ 4, లబ్బీపేట, విజయవాడ-520010లోగల 35 చ.గ.ల విస్తీర్ణపు డోర్ నెం.40-1-145/1, గ్రౌండ్ ఫ్లోర్ జి-2 గల మొత్తం భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** నందిగాం సమాధానం ఆస్తి, **దక్షిణం:** దూపాటి అబ్రహం ఆస్తి, **తూర్పు:** 6.0 అ.ల వెడల్పు బజార్, **పడమర:** నందిగాం విలియం ఆస్తి.

ప్రదేశం: విజయవాడ
తేది: 17-05-2024
సం/- అధీకృత అధికారి
నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున
(గతంలో ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తెలిసినది)

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రామవరప్పాడు బ్రాంచ్, విజయవాడ-520002,ఫోన్-0866-2452069

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ ప్రకటన (30 రోజుల నోటీస్) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

చీఫ్ మేనేజర్, అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, (యాక్ట్ 54 ఆఫ్ 2002 ప్రకారం) వారి నుండి
దిగువ వారికి

ఋణగ్రహీతలు మరియు స్థిరాస్తి వివరములు

ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీ.పిసుపాటి వి.యెన్.ఏ కుమార్, 2)శ్రీమతి. పిసుపాటి వి నాగ రామ అంజనీ గౌరి డి.నెం.7/7,ఏప్‌బికాలనీ, యెన్ యెన్ పోలీస్ స్టేషన్, భవానీపురం, విజయవాడ, కృష్ణా జిల్లా, ఏపీ-12.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణా జిల్లా, నున్న సబ్ రిజిస్ట్రార్ విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామ పంచాయితీ ప్రాంతం, నున్న గ్రామం ఆర్‌యస్ నెం.571 మొత్తం విస్తీర్ణంలో 3630 చ.గ.లు, ఇందులో పశ్చిమం వైపు 1800 చ.గ.లు, సరిహద్దులు: తూర్పు: మహేశ్వరి టవర్స్ బ్లాక్-4 కొంత వరకు మరియు ఈ ఆస్తిని కొంత వరకు వెళ్ళడానికి మార్గం, దక్షిణం: మహేశ్వరి టవర్స్ బ్లాక్-1 & బ్లాక్-2 ఆస్తి, పశ్చిమం: యార్ల్మారెడ్డి సీతా మహాలక్ష్మి ఆస్తి, ఉత్తరం: యార్ల్మారెడ్డి శ్రీనివాస రెడ్డి & మల్లా రెడ్డి ఆస్తి. పైన ఉన్న నాలుగు సరిహద్దుల మధ్య 3630 చ.గ.ల విస్తీర్ణంలో, పశ్చిమం వైపు 1800 చ.గ.లు, లేదా 1505.034 చ.మీ.లు, అవిభక్త 25 చ.వ.లు లేదా 20.90 చ.మీ.లు. **షెడ్యూల్-బి:** పై షెడ్యూల్ ఏ లో, నున్న గ్రామం, విజయవాడ రూరల్, ఎన్టీఆర్ జిల్లా వద్ద ఉన్న మహేశ్వరి టవర్స్, బ్లాక్-3, ఫ్లాట్ నెం-3, 1వ అంతస్తు, అసెస్‌మెంట్ నెం.4091 పేరు శైలిలో నిర్మించిన అపార్ట్‌మెంట్. మిస్టర్ పిసుపాటి వెంకట నాగేంద్ర అంజనీ కుమార్‌కి చెందిన ఆస్తి. సేల్ డీడ్ నెం.1175/2017, తేదీ:17.04.2017 ఎస్‌ర్‌ఓ నున్నా సరిహద్దులుగా ఉంది: తూర్పు: ఫ్లాట్ సం. ఎఫ్-2, దక్షిణం: కామన్ కారిడార్, పశ్చిమం: కామన్ కారిడార్, ఉత్తరం: కామన్ కారిడార్. పైన పేర్కొన్న నాలుగు సరిహద్దుల మధ్య 724 చదరపు అడుగుల పునాది ప్రాంతం, 20 చదరపు అడుగుల సాధారణ ప్రాంతం, 100 చదరపు అడుగుల కార్ పార్కింగ్ ప్రాంతం, అన్ని సౌకర్యాలు మరియు సౌలభ్యం హక్కులతో..
రిజర్వు ధర : రూ. 12,56,000/- (అక్షరాల పన్నెండు లక్షల యాభై ఆరు వేల రూపాయలు మాత్రమే)
డిమాండ్ నోటిసు తేది: 19-08-2023, స్వాధీనత నోటిసు తేది: 15-12-2023.

విషయం: SARFAESI Act (Act 54 of 2002) క్రింద **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** కు తనఖా పెట్టిన మీకు చెందిన పైన వివరించిన ఆస్థి బకాయి మొత్తము రాబట్టుటకు అమ్మకం జరుగుతుంది.
పై బ్యాంకు వారి ద్వారా 13(2) విభాగం క్రింద **డిమాండ్ నోటీసు** పంపినప్పటికీ మీరు బ్యాంకుకి చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనారు.
పై చట్ట పరిధిలో సంక్రమించిన అధికారాలతో, పై ఆస్థిని స్వాధీనపరచుకోవడమైనది. ఆస్థిని స్వాధీనం చేసుకొన్నప్పటికీ, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రామవరప్పాడు శాఖ** కు మీరు బకాయి పడిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 30 దినముల తర్వాత పై ఆస్తులను బహిరంగ ఇ-వేలం ద్వారా **రిజర్వు ధర** కు గాని అంతకంటే ఎక్కువకు గాని విక్రయించబడును.
వేలం తేది, సమయం మరియు సర్వీస్ ప్రొవైడర్ వివరములు అమ్మకం ప్రకటన ద్వారా విడిగా జారీచేయబడును మరియు అత్యధిక ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తిని విక్రయించబడును. ప్రైవేట్ అమ్మకం లేదా కొటేషన్ పొందడం ద్వారా ఎవరైనా వ్యక్తులకు ఆస్తిని విక్రయించే ప్రతిపాదన మీకు ఏదైనా ఉన్నచో, ఆ విషయమును లెటర్ / ప్రకటన స్వీకరించిన తేది నుండి 07 దినములలోగా మాకు తెలియపరచవలెను. మీరు అట్లు తెలియపరచినచో మీకు అటువంటి ప్రతిపాదన ఏది లేదని భావించి, పైన సూచించిన విధంగా ఇ-వేలం ద్వారా సదరు ఆస్థిని విక్రయించుటకు సిద్ధపడి తదుపరి చర్యలు తీసుకోబడును. ఇంకనూ మీరు చెల్లించవలసిన బకాయి మొత్తంతో పాటు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతరత్రా వ్యయములు **పైన తెలిపిన డిమాండు నోటీసు** తేదిలలో సూచించబడినవి. అమ్మకం కొరకు నిర్ధారించిన తేదీ లోగా చెల్లించనిచో, ఇందు షెడ్యూలులో తెలిపిన ఆస్థిపై అమ్మకమునకు సంబంధించి తదుపరి చర్యలు తీసుకోబడవని ఇందుమూలముగా మీకు సూచించడమైనది. (సెక్షన్ 13 (8) చట్టం ప్రకారం విడిపించుకునే హక్కు కలదు).

తేది : 02-03-2024
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Utkarsh Small Finance Bank
Aapki Ummeed Ka Khaata
(A Scheduled Commercial Bank)
జోనల్ కార్యాలయం : 07-01-58, కన్‌కార్స్ హౌస్, లాల్‌బంగ్లా, అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500 012.
నమోదిత కార్యాలయం : ఉత్కర్ష్ టవర్, ఎన్‌హెచ్-31, (ఎయిర్‌పోర్ట్ రోడ్డు),సెహ్మల్‌పుర్, ఖాజీ సరై, హర్హువా, వారణాసి, యుపి-221 105.

పబ్లిక్ నోటీసు

క్రింది రుణగ్రహీతలు బ్యాంక్ నుండి పొందిన రుణాల సదుపాయం యొక్క ప్రిన్సిపల్ మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయ్యారు మరియు రుణాలు పని చేయని ఆస్తులు (ఎన్‌పిఏ) గా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 సెక్షన్ 13(2) క్రింద పేర్కొన్న రుణగ్రహీతలకు నోటీసు జారీ చేయబడింది, వారి చివరిగా తెలిసిన చిరునామాలపై అది అందించబడలేదు అందువల్ల ఈ పబ్లిక్ నోటీసు ద్వారా రుణగ్రహీతలకు తెలియజేయడమైంది.

క్ర. సం	శాఖ పేరు	లోన్ ఎకౌంట్ నం	రుణగ్రహీతలు/హామీదారుల (ఆస్తి యజమాని) పేరు	ఎన్.పి.ఎ.తేది	డిమాండ్ నోటీసు తేది ప్రకారం బకాయి మొత్తం
1	హైదరాబాద్	15421400 00006183	1-నగేష్, తండ్రి. బి.దాసన్న (రుణగ్రహీత/ తనఖాదారు) 2- బోయ సుభద్ర (సహ రుణగ్రహీత)	04-March-2024	₹ 8,81,161.33/-

ఆస్తుల వివరణ : ఆంధ్రప్రదేశ్, కర్నూలు జిల్లా, పాతికొండ సబ్ రిజిస్ట్రేషన్ పాతికొండ మండలం, పాతికొండ పంచాయతీ, పాతికొండ గ్రామం, స్థిరాస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ బేరింగ్ ఎస్‌వై.నం.47/4, బ్లాక్ నం.20, ఇంటి నం.20 162-25 తేది : 20.02.2010, డాక్యుమెంట్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్ నం.372/2010 ప్రకారం క్రింది విధమైన వివరాలు, ఎస్‌వై.నం.47/4 విస్తీర్ణం 400 చ.గ.లు. కొలతలు : తూర్పు-పడమర వైపు : 60 అ.లు. లేదా 18.24 మీ.లు., ఉత్తరం-దక్షిణం వైపు : 60 అ.లు. లేదా 18.24 మీ.లు., మొత్తం : 332.69 మీ.లు. లేదా 400 చ.గ.లు. ఆస్తి హద్దులు : తూర్పు : కార్యనిర్వాహకుల మిగిలిన సైట్, పడమర : 10 అ.లు. వెడల్పు రోడ్డు, ఉత్తరం : కార్యనిర్వాహకుల మిగిలిన సైట్, దక్షిణం : కార్యనిర్వాహకుల మిగిలిన సైట్.

పై రుణగ్రహీతలు/మరియు/లేదా వారి హామీదారులు (వర్తించే విధంగా) ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయి ఉన్న చెల్లించాలని సూచించారు. లేకపోతే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ (సెక్యూరిటీ) ఇంట్రస్ట్ యాక్ట్-2002 నిబంధన ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 17.05.2024
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
సం/- (అధీకృత అధికారి)
ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

ప్రత్యేక ట్రీట్‌మెంట్‌లేమీ లేవు !

- కేజ్రీవాల్ బెయిల్‌పై అమిత్ షా వ్యాఖ్యలకు దీటుగా బదులిచ్చిన సుప్రీం

న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పట్ల ప్రత్యేకంగా వ్యవహరించారని కేంద్ర మంత్రి అమిత్‌షా పరోక్షంగా చేసిన విమర్శలకు సుప్రీం దీటుగా బదులిచ్చింది. కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు విషయంలో ప్రత్యేక ట్రీట్‌మెంట్ ఇచ్చినట్లు వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని కోర్టు తేల్చి చెప్పింది. తమ తీర్పుపై విమర్శనాత్మకమైన విశ్లేషణలొస్తే తప్పక స్వీకరిస్తామని పేర్కొంది. కేజ్రీవాల్ ఎన్నికల ప్రచారంలో చేసిన వ్యాఖ్యలు బెయిలు షరతులను ఉల్లంఘించేవిగా ఉన్నాయంటూ ఇడి చేసిన ఫిర్యాదును పరిశీలించిన సందర్భంగా జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. "ఎవరికీ ఎలాంటి మినహాయింపులు లేవు. మేం న్యాయమని అభిప్రాయపడినదాన్నే మా ఉత్తర్వుల్లో పేర్కొన్నాం" అని బెంచ్ పేర్కొంది.

బుధవారం కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఒక వార్తా సంస్థకు ఇంటర్వ్యూ ఇస్తూ, కేజ్రీవాల్ బెయిల్‌పై విమర్శలు చేశారు. ఇది సాధారణంగా ఇచ్చే తీర్పులా లేదని, కేజ్రీవాల్‌కు ప్రత్యేకంగా ట్రీట్ చేసినట్లు పలువురు భావిస్తున్నారని కేంద్ర హోం మంత్రి నోరు పారేసుకున్నారు.

కేజ్రీవాల్ వ్యాఖ్యలు ఊహ మాత్రమే : బెంచ్

ప్రజలు తనకు ఓటు వేస్తే తాను జైలుకు వెళ్లక్కరలేదన్నది కేవలం కేజ్రీవాల్ ఊహ మాత్రమేనని జస్టిస్ ఖన్నా వ్యాఖ్యానించారు. ఎక్సైజ్ పాలసీ కేసులో ఆయన పాత్రపై చర్చించరాదని మాత్రమే తాము కోరామని చెప్పారు. కచ్చితంగా 20 రోజుల్లోగా కేజ్రీవాల్ తిరిగి జైలుకు రావాలన్నది తమ ఆదేశాలని జస్టిస్ దత్తా స్పష్టం చేశారు. ప్రజలు ఆప్‌కు అనుకూలంగా తీర్పు చెబితే జూన్ 2 తరువాత జైలుకు వెళ్లాల్సిన పని ఉండదు అని కేజ్రీవాల్ అనడం వ్యవస్థను ధిక్కరించడమేనని ఇడి అంతకుముందు కోర్టులో ఫిర్యాదు చేసింది. న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం ముందు గురువారం ఇడి తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ ' ఈ వ్యాఖ్యలు చూస్తుంటే కేజ్రీవాల్ తనకు తాను ప్రత్యేక వ్యక్తిగా ఊహించుకుంటున్నారని అన్నారు కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా కోర్టులో విభేదాలు సృష్టించాలని ఇడి ప్రయత్నిస్తోందని కేజ్రీవాల్ తరపు న్యాయవాది ఎ.ఎం.సింఘ్వి విమర్శించారు. ఈ అంశంపై మెహతా అఫిడవిట్ దాఖలు చేస్తే తాము కూడా కేజ్రీవాల్ బెయిల్ ఆదేశాలపై ప్రభుత్వంలో ఉన్నత స్థాయిలో వున్న మంత్రి ఒకరు చేసిన వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేస్తామని సింఘ్వి తెలిపారు. తమ తీర్పుల గురించి ప్రజలు విమర్శనాత్మకమైన విశ్లేషణ జరిపినా తమకేమీ ఇబ్బంది లేదని జస్టిస్ ఖన్నా వ్యాఖ్యానించారు. మా తీర్పులు, ఆదేశాలపై ప్రతి ఒక్కరికీ భిన్నమైన అభిప్రాయాలు వుండొచ్చు, దాని గురించి మాకెలాంటి సమస్య లేదని స్పష్టం చేశారు.

చైనా, రష్యా బంధం ప్రపంచానికే ప్రయోజనకరం

- బీజింగ్‌లో పుతిన్‌కు ఘన స్వాగతం
- ద్వైపాక్షిక సహకారాభివృద్ధిపై ఇరువురు నేతల చర్చలు

ద్వైపాక్షిక పత్రాలను మార్చుకుంటున్న పుతిన్ , జిన్‌పింగ్

బీజింగ్ : చైనా, రష్యాల మధ్య బంధం బలోపేతం ఈ రెండు దేశాల, ప్రజల మౌలిక ప్రయోజనాలే కాదు, ఈ ప్రాంతానికి, అలాగే యావత్ ప్రపంచ శాంతి, సుస్థిరత, సౌభాగ్యాలకూ ఎంతో ప్రయోజనకరమని చైనా , రష్యా అధినేతలు ఉద్ఘాటించారు. రష్యా అధ్యక్షుడిగా అయిదో సారి తిరిగి ఎన్నికైన పుతిన్ తన మొదటి అధికారిక పర్యటనకు చైనాను ఎంచుకోవడాన్ని బట్టి ద్వైపాక్షిక సహకార రంగంలో బంధం బలోపేతానికి ఇరు దేశాల నేతలు ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేస్తోందని పరిశీలకులు భావిస్తున్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం ఉదయం బీజింగ్‌కు చేరుకున్నారు. తన పర్యటన ఇరు దేశాల సంబంధాల్లో ఒక గొప్ప మైలు రాయిగా నిలిచిపోతుందని పుతిన్ వ్యాఖ్యానించారు. ఇరువురు నేతలు బీజింగ్‌లో సమావేశమై రక్షణ, వాణిజ్య రంగాల్లో సహకారాన్ని మరింత పెపొందించుకోవాలని నిశ్చయించారు. రష్యాతో మంచి భాగస్వామిగా, మంచి మిత్రునిగా, మంచి ఇరుగుపొరుగు దేశంగా ఉంటూ కలసి మెలసి పనిచేయడానికి చైనా సిద్ధంగా ఉందని జిన్‌పింగ్ అన్నారు. స్వేచ్ఛ, న్యాయంతో కూడిన ప్రపంచ వ్యవస్థ కోసం ఇరు దేశాలు శక్తివంచన లేకుండా కృషి చేస్తాయని పుతిన్‌తో చర్చల అనంతరం జిన్‌పింగ్ తెలిపారు. .

ఈ సంవత్సరం చైనా-రష్యా దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవాలను జరుపుకుంటున్నందున, ద్వైపాక్షిక సంబంధాలను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లడమే ఈ ఉత్సవాల ప్రధానోద్దేశంగా ఉంటుందని జిన్‌పింగ్ తెలిపారు. ఎన్ని ఒడిదుడుకులు వున్నా ఒక శతాబ్దంలో మూడువంతుల పాటు చైనా-రష్యా సంబంధాలు అభివృద్ధి చెందుతూ వచ్చాయని పేర్కొన్నారు.. పుతిన్ తాను 40సార్లకు పైగా కలుసుకున్నామని, ఇద్దరి మధ్య మంచి కమ్యూనికేషన్ వుందని చెప్పారు. చైనా-రష్యా సంబంధాలు ఎంతగానో కష్టపడి సాధించుకున్నవని, వాటిని అభివృద్ధిపరుచుకుంటూ ముందుకు సాగడం ఇరు పక్షాలకు కూడా అవసరమని అన్నారు.

పుతిన్ మాట్లాడుతూ, ఇరు దేశాల మధ్య సంబంధాలు అవకాశవాదంతో కొనసాగుతున్నవి కావు, పైగా ఏ ఒక్కరికి వ్యతిరేకంగానో ఉద్దేశించినవి కూడా కావన్నది ప్రాథమికంగా కీలకమైన అంశమని చెప్పారు. ఈనాడు ప్రపంచ వ్యవహారాల్లో మా సహకారమనేది అంతర్జాతీయ రంగంలో ప్రధానమైన కీలకాంశాల్లో ఒకటిగా పనిచేస్తుందని అన్నారు. ఉక్రెయిన్‌పై చర్చలకు తాము సిద్ధంగా వున్నామని చెప్పారు. అయితే అటువంటి చర్చలు ఈ ఘర్షణలో ప్రమేయమున్న అన్ని దేశాల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఐక్యరాజ్య సమితి, బ్రిక్స్, ఎస్‌సిఓ, జి-20 వేదికలపై ఇరు దేశాలు విజయవంతంగా సహకరించుకుంటున్నాయని తెలిపారు.

అంతకుముందు, చారిత్రక గ్రేట్ హాల్ ఆఫ్ పీపుల్ వద్దకు పుతిన్ చేరుకోగానే, సాదర స్వాగతం లభించింది. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పిఎల్‌ఎ) గౌరవ వందనం స్వీకరించారు. దాదాపు 15నిముషాల పాటు సాగిన ఈ కార్యక్రమం అనంతరం ఇరువురు నేతలు చర్చలు జరిపారు. ప్రధానంగా వాణిజ్యం, ఆర్థిక సహకారంపైనే దృష్టి కేంద్రీకరిస్తారని భావిస్తున్నారు.

పల్నాడు, అనంత ఎస్‌పిలపై సస్పెన్షన్ వేటు

(మొదటి పేజీ తరువాయి)

ఆ తరువాత రాష్ట్రంలో అనంతపురం, చిత్తూరు, పల్నాడు జిల్లాల్లో పెద్దఎత్తున హింస చెలరేగిన విషయం తెలిసిందే. ఈ సంఘటనలపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎకన్నికల కమిషన్ ఢిల్లీ వచ్చి వివరణ ఇవ్వాలని సిఎస్ జవహర్‌రెడ్డి, డిజిపి హరీష్‌కుమార్‌గుప్తాను ఆదేశించింది ఆ మేరకు గురువారం వారిద్దరూ ఢిల్లీ వెళ్లి ఎన్నికల సంఘం ముందు హాజరయ్యారు. ఈ సమావేశంలో హింసను నిలువరించలేకపోవడంపై సిఇసి తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. వారివివరణ అనంతరం సిఇసి, ఇతర కమిషనర్లు విడిగా సమావేశమై చర్చించుకున్నారు. హింసను నివారించడంలో రాష్ట్ర యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెందిందని అభిప్రాయపడ్డారు. కమిషన్‌తో జరిగిన భేటీలో ఘర్షణలు జరిగిన జిల్లాల్లో ఉన్నతాధికారులు స్పందించిన తీరుపై ప్రభుత్వ ప్రధానకార్యదర్శి జవహర్ రెడ్డి ఒక సుదీర్ఘ నివేదికను సమర్పించినట్లు సమాచారం. ఆ నివేదికలోనే బాధ్యులైన అధికారులపై తీసుకోవాల్సిన చర్యలను కూడా ప్రతిపాదించినట్లు తెలిసింది.

కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ కేసులో బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ)కి నోటీసులు జారీ చేసింది. లిక్కర్ కేసులో అరెస్టయి తీహార్ జైలు జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కవితను ఏప్రిల్ 11న సిబిఐ అధికారులు అరెస్టు చేశారు. తరువాత రోజు రౌస్ అవెన్యూ కోర్టు (ట్రయల్ కోర్టు)లో ప్రొడ్యూస్ చేయగా... కోర్టు మూడు రోజుల సిబిఐ కస్టడీకి అప్పగించింది. సిబిఐ కేసులోనూ కోర్టు ఆమెకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. ఈ కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కవిత ట్రయల్ కోర్టు ఆశ్రయించగా, స్పెషల్ జడ్జ్ కావేరి బవేజా కవిత బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించారు. సిబిఐ అరెస్ట్, రిమాండ్‌ను... అలాగే ట్రయల్ కోర్టు బెయిల్ నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ కవిత ఢిల్లీ హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లను గురువారం జస్టిస్ స్వర్ణకాంతశర్మ విచారణ జరిపారు. తదుపరి విచారణను ఈ నెల 24కు వాయిదా వేశారు.

కాశ్మీరీ జర్నలిస్టు అసిఫ్ సుల్తాన్‌కు బెయిల్

న్యూఢిల్లీ : కాశ్మీరీ జర్నలిస్టు అసిఫ్ సుల్తాన్‌కు ఐదేళ్ల కిందటి ఉపా కేసులో శ్రీనగర్‌లోని ఒక కోర్టు బెయిల్ మంజూరు చేసింది. జమ్ముకాశ్మీర్ ప్రజా భద్రత చట్టం కేసులో ఐదేళ్ల పాటు జైలు ఉండి ఈ ఏడాది ఫిబ్రవరి 29న విడుదలైన రెండు రోజుల్లోనే మళ్లీ ఉపా కేసులో అసిఫ్ సుల్తాన్‌ను పోలీసులు అరెస్టుచేయడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఉపా కేసులో బుధవారం శ్రీనగర్‌లోని ప్రత్యేక కోర్టు అసిఫ్‌కు బెయిల్ మంజూరుచేసింది. ఇది ఐదేళ్ల క్రితం జరిగిన సంఘటన అని, సుల్తాన్ ఇప్పటికే 72 రోజుల పాటు జైలుల్లో ఉన్నారని కోర్టు గుర్తు చేసింది.

బ్యాంక్ ఆఫ్ బరోడా
బెంజి సర్కిల్ బ్రాంచ్, విజయవాడ

అడ్వాన్స్ చెల్లించవలసిందిగా కోరుతూ ఋణగ్రహీతకు రీకాల్ నోటీసు

రత్నం రాజ్యలక్ష్మి, కేరాఫ్ : రత్నం అజయ్ కుమార్, ఇ.నెం.40-2-23/1, ఎఫ్.నెం. 502, వసంత విల్లా అపార్ట్‌మెంట్, మొగల్రాజపురం, విజయవాడ - 520010.
డియర్ సర్ / మేడమ్,
సూచిక: మీ యొక్క గోల్డ్ లోన్ అకౌంట్ నెం.26360600021937
పైన తెలిపిన మీ ఋణ ఖాతా మీరు గడువు నాటికి బకాయి చెల్లించనందున **తేదీ: 30-06-2016**న నిరర్థక ఆస్తిగా పరిగణించబడినదని మేము తెలియజేస్తున్నాము.
కాబట్టి, **తేదీ:25-10-2023 నాటికి రూ.2,99,000/-** (అక్షరాల రెండు లక్షల తొంభై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే) మరియు విధించని వడ్డీతో సహా చెల్లించవలసినదిగా మేము కోరుచున్నాము. ఈ ప్రచురణ తేదీ నుండి 21 దినములులోగా, సదరు తేదీ నుండి మీరు చెల్లింపు చేయు తేదీ వరకు 8.8% వార్షిక వడ్డీ చొప్పున తదుపరి వడ్డీతో చెల్లించవలెను. మీరు మా వద్ద తాకట్టు పెట్టిన బంగారం బహిరంగవేలం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా విక్రయించబడుతుంది. వివరముల కొరకు **బ్రాంచ్ మేనేజర్, బెంజి సర్కిల్** వారిని సంప్రదించగలరు.
తేది : 16-05-2024
ప్రదేశం: విజయవాడ
మీ విశ్వసనీయులు
బ్రాంచి మేనేజర్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, మచిలీపట్నం

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించిననూ తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం **తేది.24.05.2024 శుక్రవారం, సా॥ 4.00** గం॥లకు బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలం వేసినా బకాయి రద్దు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారు ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికి మరియు నోటీసులను తిరస్కరించిన వారికి పత్రికా ముఖమున చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

వ. సం.	ఖాతా నెం.	ఋణగ్రహీత పేరు	స్థూల బరువు (గ్రాములలో)
		కాజా బ్రాంచి	
1	080816540002138	**ఉప్పలపు రమాదేవి,** భర్త: రమేష్, డి.నెం.6-161, కాజా, మొవ్వ మండలం, కృష్ణాజిల్లా, ఎపి-521150	34.00

షరతులు : 1) వేలంలో పాల్గొనువారు **రూ.5,000/- (అక్షరాల ఐదు వేల రూపాయలు మాత్రమే)** ధరావత్తు చెల్లించవలెను. **2)** వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. **3)** ఏ స్థితిలోనైనా వేలం నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. **4)** వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. **5)** వేలంలో పాల్గొను వారు ఆధార్ మరియు పాన్‌కార్డ్ కాపీలను సమకూర్చవలెను.
తేది.16.05.2024 సం/- అధీకృత అధికారి

బ్యాంక్ ఆఫ్ బరోడా
ఉప్పలూరు బ్రాంచ్, కృష్ణాజిల్లా

అడ్వాన్స్ చెల్లించవలసిందిగా కోరుతూ ఋణగ్రహీతలకు రీకాల్ నోటీసు

డియర్ సర్ / మేడమ్,
1) ఋణగ్రహీత : గొడ్డళ్ళ దుర్గా ప్రసన్న, 5-72, ఉప్పలూరు, కంకిపాడు మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521151.
సూచిక: మీ యొక్క గోల్డ్ లోన్ అకౌంట్ నెం.16760600011168
నిరర్థక ఆస్తి/ఓవర్ డ్యూ: 26-02-2024, బకాయి మొత్తం: రూ.20,982/- + ఇంకా విధించని వడ్డీ, **వడ్డీ రేటు:** 8.8% వార్షికంగా

2) ఋణగ్రహీత : నందేటి సుధీర్ బాబు, తండ్రి : జీవరత్నం, 3-12-ఎ, ఉప్పలూరు, కంకిపాడు మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521151.
సూచిక: మీ యొక్క గోల్డ్ లోన్ అకౌంట్ నెం.16760600015552
నిరర్థక ఆస్తి/ఓవర్ డ్యూ: 09-06-2023, బకాయి మొత్తం: రూ.32,233/- + ఇంకా విధించని వడ్డీ, **వడ్డీ రేటు:** 8.8% వార్షికంగా

పైన తెలిపిన మీ ఋణ ఖాతా మీరు గడువు నాటికి బకాయి చెల్లించనందున **పైన తెలిపిన తేదీన** నిరర్థక ఆస్తి/ఓవర్ డ్యూగా పరిగణించబడినదని మేము తెలియజేస్తున్నాము.
కాబట్టి **పైన తెలిపిన తేదీన ఎన్‌పిఎగా** మారిన **పైన తెలిపిన మొత్తంలను** + ఇంకా విధించని వడ్డీతో సహా చెల్లించవలసినదిగా మేము కోరుచున్నాము. ఈ ప్రచురణ తేదీ నుండి 21 దినములులోగా, సదరు తేదీ నుండి మీరు చెల్లింపు చేయు తేదీ వరకు **పైన తెలిపిన** వార్షిక వడ్డీ చొప్పున తదుపరి వడ్డీతో చెల్లించవలెను.
మీరు మా వద్ద తాకట్టు పెట్టిన బంగారం బహిరంగవేలం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా విక్రయించబడుతుంది. వివరముల కొరకు **బ్రాంచ్ మేనేజర్, ఉప్పలూరు** వారిని సంప్రదించగలరు.
తేది: 16-05-2024, ప్రదేశం: ఉప్పలూరు
మీ విశ్వసనీయులు, బ్రాంచి మేనేజర్

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS — Translating Dreams into Reality
మంగళగిరి బ్రాంచ్, రిజిష్టర్డ్ కార్యాలయం : 29/1, డి.నెం.ఎఫ్-427 & 428, అంకమ్మ ప్లాజా, 1వ అంతస్తు, 8వ వార్డు, తెనాలి రోడ్డు. CIN : L85110KA1987PLC008699.
ఇ-మెయిల్ : mangalagiri@canfinhomes.com.
ఫోన్:7625079244, ల్యాండ్‌లైన్ 08645-234589

డిమాండ్ నోటీస్

ది సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ యొక్క సెక్షన్ 13(2) క్రింద మరియు ఎన్‌ఫోర్స్‌మెంటు ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002

ఋణగ్రహీత : శ్రీ తాటుకూరి శ్రీకాంత్ కుమార్, 9-138/1, ఆర్.టి.సి కాలనీ, కంకిపాడు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521151.
హామీదారు : శ్రీ దేవరపల్లి సురేష్ కుమార్, డి.నెం.1-84, సిబిఎన్‌సి చర్చ్ దగ్గర, గొల్లగూడెం, కంకిపాడు, కృష్ణా జిల్లా-521151.

మీరు మరియు ఋణగ్రహీత కలిసి మా బ్రాంచి నుండి గృహ రుణములు వినియోగించుకున్నారు. సదరు రుణమునకు హామీగా మీకు చెందిన ఈ దిగువ ఆస్తి(లు) మాకు తనఖా ఉంచినారు. **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారికి **రూ.17,76,467/- (అక్షరాల పదిహేడు లక్షల డెబ్బై ఆరు వేల నాలుగు వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే)** బకాయి పడి ఉన్నారు మరియు **02.05.2024** వరకు వడ్డీతో మరియు ఒప్పంద రేటు ప్రకారం భవిష్య వడ్డీతో సహా కలిపి చెల్లించవలెను.

తనఖా ఉంచబడిన షెడ్యూల్ ఆస్తి వివరములు

కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్-రిజిస్టర్ యొక్క అధికార పరిధి, కంకిపాడు మండలం, కంకిపాడు గ్రామం & గ్రామ పంచాయితీ వద్ద గల ఆర్.ఎస్.నెం.43/1 & 43/2 ప్రకారం మొత్తం విస్తీర్ణం 240 చ॥గ॥లు లేదా 200.66 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న 20 చ॥గ॥లు లేదా 16.72 చ॥మీ॥లు విస్తీర్ణంలోని స్థలం నందు ప్లింత్ ఏరియా 403.86 చ॥అ॥లు, కామన్ ఏరియా 180 చ॥అ॥లుతో తాటుకూరి టవర్స్ యొక్క 1వ అంతస్తులోని ఫ్లాట్ నెం.102 & పార్కింగ్ ఏరియా 20 చ॥అ॥లుతో కలదు. **హద్దులు : షెడ్యూల్-ఎ (మొత్తం విస్తీర్ణం - భూమి) : తూర్పు** : బజార్, **దక్షిణం** : భట్టా నాగేశ్వర రావు గారి ఆస్తి, **పడమర** : విన్నకోట ప్రభాకర్ రావు గారి ఆస్తి, **ఉత్తరం** : కురిపి మంగతాయారు గారి ఆస్తి. **షెడ్యూల్-బి (ఫ్లాట్ హద్దులు) : తూర్పు** : కామన్ కారిడార్, **దక్షిణం** : ఫ్లాట్ నెం.101 యొక్క ఆస్తి, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై.

సర్ఫేసి చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా ఋణగ్రహీతలకు పంపబడినది. సదరు నోటీసు మీచే స్వీకరింపబడక మాకు తిరిగి వచ్చినది. కావున సదరు పై చట్టం నందు నిబంధనల ప్రకారం ఈ చెప్పబడిన ఋణగ్రహీత(లు) యొక్క చివరగా తెలిసిన చిరునామాల ఆవరణలకు ఈ నోటీసులు అతికించుటకు ఈ దిగువ సంతకందారునిచే తగు ఆదేశములు జారీ చేయటమైనది. అందువలన ఈ పత్రికా ప్రచురణ చేయవలసి వచ్చినది. రుణము మంజూరు చేయు నియమములు మరియు నిబంధనలు పాటించుటలో మీరు విఫలమైనందున మీ రుణఖాతా **తేది.30.04.2024** నాడు నిరర్థక ఆస్తిగా ఎన్.హెచ్.బి వారి మార్గనిర్దేశ్యముల ప్రకారం వర్గీకరించబడినది. కావున పైన చెప్పిన బకాయి మొత్తములను మరియు **డిమాండ్ నోటీసు తేది.02.05.2024** నాటి నుండి వడ్డీతో కలిపి 60 దినములలో తిరిగి చెల్లింపు చేయవలసినదిగా మిమ్ములను కోరడమైనది. అట్లు మీరు విఫలమైన ఎడల, ఈ దిగువ సంతకందారునిచే సర్ఫేసి చట్టం క్రింద పైన చెప్పిన హామీ ఆస్తి పై తగు చర్యలు తీసికొనుట అవశ్యకమగును. తదుపరి పై సదరు చట్టం యొక్క సెక్షన్ 13 నందలి సబ్-సెక్షన్ (8) తో గల ప్రొవిజన్స్ ప్రకారం ఋణగ్రహీతలు తమ సెక్యూర్డ్ ఎసెట్స్ విమోచన కొరకు లభించు కాలపరిమితిని పరిశీలించవలసినదిగా కోరడమైనది.

తేది : 16.05.2024
ప్రదేశం : మంగళగిరి
సం/- అధీకృత అధికారి
కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

వేసవి విడిది

కోశాధికారి ఎంపిక

అవంతి రాజ్యాన్ని గుణనిధి పరిపాలిస్తుండేవాడు. ఒకసారి రాజ్యంలోని కోశాధికారి ఎంపికకు పోటీ నిర్వహించారు. పలువురిని పరిశీలించగా చివరిగా గణిత శాస్త్ర నిపుణులైన స్వర్ణలత అనే యువతి, రంగనాథం అనే యువకుడు మిగిలారు. వారిద్దరిలో ఒకరికే పదవి వరిస్తుంది. అప్పుడు రాజు గారు ఓ పరీక్ష పెట్టారు.

'మీ ఇరువురికి నేను రెండు ప్రశ్నలు వేస్తాను. వాటికి తగిన సమాధానం చెప్పిన వారే కోశాధికారి పదవికి ఎంపిక అవుతారు' అన్నారు. 'రాజ్యంలో పేద ప్రజలపై భారం పడకుండా, పన్ను వసూలు చేసే మార్గం చెప్పండి' అని మొదటి ప్రశ్న వేశారు.

'ప్రజల్లో ధనిక, మధ్య తరగతి, పేదరికం విభజన జరిపిన పిదప తగిన విధంగా పన్నులు విధించవచ్చు' అన్నాడు రంగనాథం. 'స్వర్ణలత ఈ విషయం పైన నీ అభిప్రాయం చెప్పు' అని అడిగాడు రాజు.

'రాజ్యంలోని పొలిమేరల రహదారులపై ప్రయాణించే వాహనదారులపై పన్నులు వేయవచ్చు. గుర్రాలపైన, పల్లకీలో, ఎడ్లబండ్లపై సరుకులు తీసుకువెళ్లే వ్యాపారులు తరచూ పొలిమేరలు దాటుతూ ఉంటారు. పేదవారికి ఎటువంటి వాహనాలూ ఉండవు కనుక వారిపై పన్ను భారం పడదు' అని చెప్పింది స్వర్ణలత. ఈ సారి రాజు మరో ప్రశ్న వేశాడు.

'రంగనాథా, తాళపత్రం పైన ఉన్న ఆరు అనే సంఖ్యను ఎటువంటి మార్పులు చేయకుండా దాని సంఖ్యా బలం పెంచాలి ఎలా?' అని అడిగారు. రంగనాథం ఆలోచిస్తూ ఉండిపోయాడు. అప్పుడు స్వర్ణలత ఆ తాళపత్రాన్ని తీసుకుని తలకిందులుగా తిప్పి చూపించింది. 'రాజా! ఇది మీ చేతిలో ఆరుగా కనిపిస్తే, నా చేతిలో తలకిందులుగా మారడంతో తొమ్మిదిగా మారింది' అన్నది.

తన ప్రశ్నలకు సరైన సమాధానాలు తెలిపిన స్వర్ణలతను కోశాధికారి పదవికి ఎంపిక చేసినట్లు రాజు ప్రకటించాడు. సభలోని వారంతా కరతాళ ధ్వనులు చేశారు.

- బెల్లంకొండ నాగేశ్వరరావు, చెన్నయ్.

మామిడి పండ్లు

వేసవి సెలవులు వచ్చాయి
పిల్లల ఆటలు పెరిగాయి
పిల్లల అల్లరి అల్లరితో
చిందర వందర చేశారు

బయట ఆడమని అమ్మ పంపించె
పక్క ఇంట్లో మామిడి కనిపించె
కాయలు పండ్లు నోరూరించె
ఎలా తినాలని ఆలోచించె

రవి రాయిని విసిరాడు
గురిచూసి మళ్ళీ విసిరాడు
మామిడి కింద పడింది
వెంటనే కీర్తి తీసింది

మూడు పండ్లు పోగేశారు
నాల్గో పండుకు ప్రయత్నించగా
రాయి ఆ ఇంట్లో పడింది
పిల్లలు పరుగున ఇల్లు చేరారు

పండ్లు ఎక్కడివని అడుగగా
ఇద్దరు గుటకలు మింగారు

చిలిపి పనులు చేశారని
అమ్మకు అర్థమైపోయింది

దొంగతనాలు చేయరాదని
ఇలా చేయడం మంచిది కాదని
నాన్న తెచ్చిన మామిడి పండ్లను
అమ్మ కడిగి పిల్లలకిచ్చింది!

- ఆవుల చక్రపాణి యాదవ్,
99633 50973.

బొమ్మరిల్లు



సైని కళ్యాణ్,
జడ్పీహెచ్ స్కూలు, బొడ్డపాడు,
8వ తరగతి, పలాస మండలం,
శ్రీకాకుళం జిల్లా.



సిహెచ్.మాధుర్య,
6వ తరగతి,
గౌతమ్ మోడల్ స్కూలు,
పాయకరావుపేట మండలం, అనకాపల్లి జిల్లా.

గమనిక

వేసవి సెలవుల్లో పిల్లలకు తోడుగా ప్రతిరోజూ 'వేసవి విడిది' ముస్తాబై వస్తోంది. విద్యార్థినీ విద్యార్థుల రచనలను ఆహ్వానిస్తోంది. కథలు, కవితలు, బొమ్మలు, సెలవుల్లో మీ అనుభవాలు, ప్రయాణ విశేషాలు, ఇతరత్రా కబుర్లు మెయిల్‌కి లేదా
వాట్సాప్ నెం : 8332925496కి పంపండి.
మెయిల్ ఐడీ : chinnaarips@gmail.com
- ఎడిటర్

జీవన JEEVANA the family

జీవన సౌరభం

మార్చలేని గతం గురించి చింతించకుండా చేతిలో ఉన్న వర్తమానం, భవిష్యత్తుల కోసం శ్రమించు.

ఇటు వైద్య సేవ.. అటు సామాజిక సేవ..

సమర్థులైన వైద్యులు ఎందరో ఉంటారు. సేవాభావం కలిగిన వైద్యులు కొందరే ఉంటారు. సమర్థత, సేవాభావం రెండూ ఉన్న వైద్యులు అతికొద్దిమందే ఉంటారు. అటువంటివారిలో ముందు వరుసలో ఉంటారు డాక్టర్ చిట్టి రమణారావు. గత 25 సంవత్సరాలుగా ఆయన తన కెరీర్‌లో వేలాదిమందికి తమ ఆస్పత్రి ద్వారా గుండె, కంటి సంబంధిత శస్త్ర చికిత్సలతో ఆరోగ్యాన్ని అందించి ప్రజల డాక్టరుగా పేరొందారు. మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ఆయన ముందుంటున్నారు. 'చిట్టి వైష్ణవ్ ఛారిటబుల్ ట్రస్ట్' ద్వారా తమ సొంతూరులో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. గ్రామంలో ఆధునిక శ్మశానవాటిక లేకపోవటంతో రూ.కోటి వ్యయంతో 1.50 ఎకరాల భూమి కేటాయించి, అందులో స్వర్గధామాన్ని నిర్మించారు.

డాక్టర్ చిట్టి రమణారావుది విజయనగరానికి ఆనుకొని ఉన్న ముడిదాం గ్రామం. మెడికల్ ప్రాక్టీస్ చేస్తూనే గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తూ ఉండేవారు. ఆయన కుమారుడు చిట్టి వైష్ణవ్. చిన్నప్పటినుంచి చదువులో రాణిస్తూ, అన్నింటా చురుగ్గా ఉండేవాడు. తండ్రిలాగానే డాక్టర్ అయ్యి, ప్రజలకు సేవ చేయాలని తపన పడేవాడు. అనుకున్నట్టుగానే మెడిసిన్ సీటు సాధించి, ఎంబిబిఎస్ మూడో సంవత్సరంలోకి వచ్చాడు. 2021 సెప్టెంబరులో ఒకరోజు వైష్ణవ్‌కి జ్వరం వచ్చింది. అది డెంగ్యూ అని గుర్తించి, తగిన వైద్యం అందించేలోపునే ఆనెల 24వ తేదీన ఆకస్మికంగా ప్రాణాలు కోల్పోయాడు. డాక్టర్ రమణారావు దంపతులకు అది కోలుకోలేని దెబ్బ. తీరని వెలితి. ఆ క్షోభను చాలా రోజులు అనుభవించారు. భౌతికంగా లేని కుమారుడిని తమ సేవను మరింత విస్తృతం చేసి, అందులో చూసుకోవాలని భావించారు. కొండంత ఆ బాధను దిగమింగుకుంటూనే బాబు జ్ఞాపకార్థం పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.

కుమారుడు జ్ఞాపకార్థం చిట్టి వైష్ణవ్ ఛారిటబుల్ ట్రస్ట్‌ను స్థాపించారు. దాని ద్వారా చిట్టి వైష్ణవ్ హార్ట్‌కేర్, చిట్టి వైష్ణవ్ ఐకేర్ సెంటర్లు

ఏర్పాటు చేసి, సామాన్యులకు తమ శక్తిమేర వైద్య సేవలు అందిస్తున్నారు.

చిట్టి వైష్ణవ్ (అఖిల్) హార్ట్ కేర్ సెంటరు ద్వారా విజయనగరం పట్టణ ప్రజలతోపాటుగా, గ్రామీణ ప్రాంతంలోనూ ఉచిత వైద్య శిబిరాలు, అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నారు. ప్రజలకు గుండె ప్రాముఖ్యత, దాని నిర్వహణ తీరుపైన వివరిస్తున్నారు. వ్యాధి తీవ్రతను బట్టి రోగులకు శస్త్రచికిత్సలను చేస్తున్నారు. సరైన ఆహారపు అలవాట్లు, మెరుగైన జీవనశైలి గురించి అవగాహన కల్పిస్తున్నారు. గుండె రంధ్రాలను మూయటం, కవాటాలను (వాల్స్) మార్చడం, బైపాస్ సర్జరీ లాంటి శస్త్ర చికిత్స వంటి ఆధునిక వైద్యం అందుబాటులో ఉందని అవగాహన కలిగిస్తున్నారు.

చిట్టి వైష్ణవ్ (అఖిల్) ఐ కేర్ సెంటరు ద్వారా కూడా ప్రజలు, రోగులకు ఉచితంగా కంటి వైద్య సేవలు అందజేస్తున్నారు. కుట్లు లేకుండా, ఫాకో పద్ధతిలో శుక్లం ఆపరేషన్లు, కంటి సంబంధిత వ్యాధులకు చికిత్సలు, సలహాలు అందిస్తున్నారు. హ్రస్వ, దూరదృష్టి, చత్వారానికి కళ్లజోళ్లు, నీటికాసులు, కొయ్యకుండా వంటి వాటికి శస్త్ర చికిత్సలు చేస్తున్నారు.

గ్రామంలో ఆధునిక శ్మశాన వాటిక ఏర్పాటు

తన పుట్టిన ఊరికి కూడా ఏదోఒక ఉపకారం చేయాలని డాక్టర్ రమణరావు భావించారు. తన కుమారుడి జ్ఞాపకార్థం రూ.కోటి వ్యయంతో అన్ని సదుపాయాలతో 1.50 ఎకరాల భూమి విస్తీర్ణంలో స్వర్గధామం నిర్మించారు. దానిని ఒక సుందరమైన స్మృతి వనంగా తీర్చిదిద్దారు. సింహద్వారంపై శివుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. వర్షం వచ్చినా ఇబ్బంది లేని విధంగా దహన మండపం నిర్మించారు. దహన సంస్కారాలకు వెళ్లే వారందరూ కూర్చోవడానికి పెద్ద భవనం నిర్మించారు. సేద తీరటానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్నానపు గదులు, నీటి సౌకర్యం అందుబాటులో ఉంచారు. గ్రామంలో ఎవరు చనిపోయినా ఆ స్వర్గధామానికి తీసుకెళ్తే ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా కట్టెలతో సహా అన్నీ ఉచితంగా సమకూర్చడం ఇక్కడి ప్రత్యేకత. తన సొంత నిధులతోనే స్వర్గధామానికి రావటానికి వీలుగా రోడ్డు కూడా ఏర్పాటు చేయించారు. ఆ ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుతూ, పర్యవేక్షించటానికి అక్కడ ఒక కుటుంబం ఉండేలా ఏర్పాటు చేశారు. వారికి ఓ ఇంటిని సైతం నిర్మించారు. నెలకు రూ.15 వేలు వేతనం చెల్లిస్తున్నారు. ఆ ప్రాంతం ప్రశాంత వాతావరణంలో ఉండేలా చెట్లు, పూల మొక్కలు నాటించారు.

- పతివాడ శ్రీహరి,
ప్రజాశక్తి విజయనగరం కోట విలేకరి

రూ.50 లక్షలతో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తా

మేం నిర్మించిన స్వర్గధామానికి ఆనుకొని పెద్ద చెరువు ఉంది. ఆ చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తే బాగుంటుందనే ఆలోచన ఉంది. చెట్లు పెంచి, గట్టును సుందరీకరించి, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తా. దీనికోసం రూ.50 లక్షల వరకూ ఖర్చవుతుంది. నా సొంత డబ్బుతో ఆ పనులు చేయిస్తాను. ఉన్న దానిలో ఎంతోకొంత సమాజానికి పంచటం, వెనుకబాటులో ఉన్న వారికి సహాయపడటంలోనే సంతృప్తి ఉందని భావిస్తున్నాను.

- డాక్టర్ చిట్టి రమణారావు,
వెంకటరామా మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయనగరం

కపిల్ సిబల్ ఘన విజయం

- సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నిక



న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (ఎస్‌సిబిఎ) అధ్యక్ష పదవికి గురువారం జరిగిన ఎన్నికల్లో సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ఘన విజయం సాధించారు. సిబల్‌కు 1066 ఓట్లు రాగా, ఆయన సమీప ప్రత్యర్థి సీనియర్ న్యాయవాది ప్రదీప్ రాయ్‌కి 689 ఓట్లు వచ్చాయి. ప్రస్తుత ఎస్‌సిబిఎ అధ్యక్షుడిగా ఉన్న సీనియర్ అడ్వకేట్ డాక్టర్ అదీశ్ సి అగర్వాల్‌కు కేవలం 296 ఓట్లు మాత్రమే లభించాయి. ఈ పదవికి ప్రియా హింగోరాణి, త్రిపురారి రాయ్, నీరజ్ శ్రీవాత్సవ కూడా పోటీ పడ్డారు. ఎస్‌సిబిఎ ఉపాధ్యక్షులుగా రచన శ్రీవాత్సవ ఎన్నిక కాగా, కార్యదర్శిగా విక్రాంత్ యాదవ్ ఎన్నికయ్యారు. ఎస్‌సిబిఎ అధ్యక్షునిగా కపిల్ సిబల్ ఎన్నికవ్వడం ఇది నాలుగో సారి. చివరిసారి ఆయన 2001లో ఈ పదవికి ఎన్నికయ్యారు. అంతకుముందు 1995-96లోనూ, 1997-98లోనూ ఆయన ఎస్‌సిబిఎ అధ్యక్షులుగా పని చేశారు. సిబల్ ఘన విజయం సాధించడంతో ఆయన సహచరులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

31కల్లా కేరళకు నైరుతి

- ఈలోగానే ఆ రాష్ట్రంలో భారీ వర్షాలు

తిరువనంతపురం : నైరుతి రుతుపవనాలు రావడానికి ముందుగానే కేరళ వ్యాప్తంగా వర్షాలు ఉధృతంగా పడుతున్నాయి. మే చివరికల్లా రుతుపవనాలు కేరళకు వచ్చే అవకాశం వుంది. ఈ నెల 19నాటికి నైరుతి రుతుపవనాలు దక్షిణ అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలో కొన్ని ప్రాంతాలకు, నికోబార్ దీవులకు వ్యాపించే అవకాశం వుందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) తెలిపింది. సాధారణంగా నైరుతి రుతుపవనాలు మే 31నాటికి కేరళకు చేరుకుంటాయి. నాలుగు రోజులు అటూ ఇటూగా మే 31కల్లా కేరళపై రుతుపవనాలు విస్తరిస్తాయని భావిస్తున్నారు. ఇదిలావుండగా, కొమొరిన్ ప్రాంతం, దక్షిణ తమిళనాడు మీదుగా లక్షదీవుల వరకు తుపాను ఆవర్తనం విస్తరించడంతో కేరళవ్యాప్తంగా విస్తృతంగా వర్షాలు పడుతున్నాయి. బుధవారం ఉదయం 8.30 గంటల నుండి గురువారం ఉదయం వరకు గత 24 గంటల్లో కొజికోడ్‌లోని ఉర్మిలో అత్యధికంగా వర్షపాతం వంద మిల్లీమీటర్ల వరకు కురిసింది. కేరళలోని పలు జిల్లాల్లో 19 నుండి ఆరెంజ్ అలర్ట్‌ను వాతావరణ శాఖ జారీ చేసింది. అంటే భారీ వర్షపాతం నమోదవుతుందని హెచ్చరించింది. మల్లాపురం, పాలక్కాడ్ జిల్లాల్లో 18వ తేదీన 24గంటల వ్యవధిలో 115 మి.మీ నుండి 2014 మి.మీ వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. మే 20 వరకు కేరళలో పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడనున్నాయి. జాలర్లను సముద్రంలోకి వెళ్లవద్దని సూచించారు. ఈసారి జూన్‌లో మంచి వర్షపాతం నమోదవుతుందని అంతర్జాతీయ వాతావరణ సంస్థలు అంచనా వేస్తున్నాయి.

నాలుగు దశల్లో 66.95 శాతం పోలింగ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సార్వత్రిక ఎన్నికల్లో ఇప్పటి వరకు నాలుగు దశల పోలింగ్ జరిగింది. ఇంకా మూడు దశల పోలింగ్ మిగిలి ఉంది. ఇప్పటి వరకు 381 స్థానాలకు పోలింగ్ జరిగింది. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 45.1 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. అలాగే మిగిలిన దశల పోలింగ్‌లో పెద్దయెత్తున ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఇసి పిలుపునిచ్చింది. మొదటి దశలో 102, రెండో దశలో 89, మూడో దశలో 94, నాలుగో దశలో 96 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ పూర్తయ్యింది. ఇంకా మూడు దశలు మిగిలి ఉండగా, 163 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ మిగిలి ఉంది. మే 20న ఐదో దశలో 49 స్థానాలకు, మే 25న ఆరో దశలో 57 స్థానాలకు, జూన్ 1న ఏడో దశలో 57 స్థానాలకు పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి.

ప్రతి వ్యక్తికీ ఉచిత రేషన్ రెట్టింపు : కాంగ్రెస్ హామీ

న్యూఢిల్లీ : కర్ణాటకలో తమ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న 'అన్న భాగ్య' (పేదలకు 10 కిలోల ఉచిత బియ్యం పథకం)ను కేంద్రంలో అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా అమల్లోకి తీసుకొస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. దేశంలో ఆహార రేషన్ల గురించి బిజెపి అబద్ధాలు ప్రచారం చేస్తోందని కాంగ్రెస్ విమర్శించింది. ఎన్నికల తరువాత ఇండియా వేదిక అధికారంలోకి వస్తే, ప్రస్తుత బిజెపి ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఉచిత రేషన్ పరిమాణాన్ని రెట్టింపు చేస్తామని పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ప్రకటించిన ఒక రోజు తరువాత కాంగ్రెస్ గురువారం ఈ ప్రకటన వచ్చింది. ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. '2013లో కేంద్రంలోని మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని ఆమోదించి 2011 జనాభా లెక్కల ప్రకారం 80 కోట్ల మంది భారతీయులకు ధాన్యాలను అందించింది. అప్పుడు ఒకే ఒక ముఖ్యమంత్రి (నరేంద్రమోడీ, గుజరాత్) మాత్రమే ఈ చట్టాన్ని రాత పూర్వకంగా వ్యతిరేకించారు' అని రమేష్ గుర్తు చేశారు. ఇదే పథకాన్ని మోడీ ప్రధానమంత్రి అయ్యాక 'ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన'గా పేరు మార్చి 'ఉచిత రేషన్' పథకంగా ఆయన ప్రచారం చేసుకుంటున్నారు' అని రమేష్ విమర్శించారు. 2021లో జరగాల్సిన జన గణనను నిర్వహించకపోవడం ద్వారా మోడీ ప్రభుత్వం కనీసం 14 కోట్ల మంది భారతీయులకు ఈ ప్రయోజనాలను నిరాకరించిందని రమేష్ విమర్శించారు.

సిఎఎను ఎవరూ రద్దు చేయలేరు

- యుపి ఎన్నికల ప్రచార సభలో మోడీ

లక్నో : వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) విషయంలో ప్రతిపక్షాలపై ప్రధాని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎఎపై అబద్ధాలు ప్రచారం చేస్తూ దేశంలో అల్లర్లకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తర ప్రదేశ్ పర్యటనలో ఉన్న ఆయన ఆజంగర్‌లోని లాల్‌గంజ్‌లో నిర్వహించిన పోల్ ర్యాలీలో ప్రధాని పాల్గొన్నారు. "సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పి), కాంగ్రెస్ లాంటి పార్టీలు సిఎఎపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నాయి. మోడీ సిఎఎ తెచ్చారనీ, ఆయన వెళ్లిన రోజు సిఎఎ రద్దవుతుందని ఇండియా బ్లాక్ చెప్తోంది. సిఎఎను రద్దు చేయగలిగే వారెవరైనా ఈ దేశంలో పుట్టారా? సిఎఎను ఎవరూ తొలగించలేరు. ఓటు బ్యాంకు, హిందూ-ముస్లిం కొట్లాటకు ప్రయత్నించిన వారి (ఇండియా బ్లాక్) నకిలీ లౌకికతత్వ తెరను తొలగించాను" అని ప్రధాని చెప్పారు. ఎస్‌పి, కాంగ్రెస్‌లు దేశ బడ్జెట్‌ను విభజించి 15 శాతం మైనారిటీలకు కేటాయించాలనుకుంటున్నాయని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో 'టిఎంసి' రాజకీయాలు చేయాలని కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని చెప్పారు. ప్రతిపక్షాలు టిఎంసి అభ్యర్థిని బరిలోకి దింపిన భాదోహి లోక్‌సభ నియోజకవర్గంలో మోడీ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ స్థానంలో ఎస్‌పి, కాంగ్రెస్‌లకు డిపాజిట్ కూడా రావడం కూడా కష్టమని, అందుకే టిఎంసి అభ్యర్థిని నిలిపారని ఆరోపించారు. భారతదేశం శక్తి గురించి ప్రపంచానికి తెలియజేసే బలమైన ప్రభుత్వాన్ని నడపగల ప్రధానమంత్రిని ఎన్నుకోవడానికే ఈ ఎన్నికలని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాన్ని తయారు చేయడమే తన లక్ష్యమని చెప్పారు.

సన్‌రైజర్స్ హైదరాబాద్-గుజరాత్ జెయింట్స్ జట్ల మధ్య ఉప్పల్ వేదికగా గురువారం జరగాల్సిన ఐపిఎల్ మ్యాచ్ భారీ వర్షం కారణంగా రద్దు అయ్యింది. కనీసం టాస్ వేసే అవకాశం కూడా దక్కలేదు. అంపైర్లు రాత్రి 10గంటల వరకు వేచిచూసి చివరకు మ్యాచ్‌ను రద్దుచేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఇరుజట్లకు ఒక్కోపాయింట్ కేటాయించగా.. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు 13మ్యాచుల్లో 15పాయింట్లతో ప్లే-ఆఫ్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది.

మైస్నం మరో సంచలనం

క్వార్టర్‌ఫైనల్‌కు చేరిక

బ్యాంకాక్: యువ షట్లర్ మీరాబా లువాంగ్ మైస్నమ్ మరో సంచలనం సమోదు చేశాడు. తొలిరౌండ్‌లో 9వ ర్యాంకర్ హెచ్‌ఎస్ ప్రణయ్‌రాయ్‌ను చిత్తుచేసిన మైస్నమ్.. ప్రి క్వార్టర్స్‌లో డెన్మార్క్‌కు చెందిన క్రిస్టోఫర్‌సేన్‌ను ఓడించాడు. ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌ను మైస్నం 21-14, 21-20తో ముగించాడు. తొలిగేమ్‌ను సునాయాసంగా నెగ్గినా.. రెండోగేమ్ హోరాహోరీగా సాగింది. ఆ గేమ్‌ను మైస్నం 22-20తో చేజిక్కించుకొని మ్యాచ్‌ను ముగించాడు. క్వార్టర్స్‌లో 8వ సీడ్ విదిత్‌శరణ్‌తో తలపడనున్నాడు. ఇక మహిళల సింగిల్స్‌లో ప్రి క్వార్టర్స్‌కు చేరిన ఏకైక షట్లర్ అస్మిత ఛాలిహా పోరాటం ముగిసింది. మూడుసెట్ల హోరాహోరీ పోరులో చాలీహా 15-21, 21-12, 12-21తో యు.హాన్(చైనా) చేతిలో పోరాడి ఓటమిపాలైంది. ఇక పురుషుల డబుల్స్‌లో చిరాగ్ శెట్టి-సాత్విక్ సాయిరాజ్ 21-16, 21-11తో చైనా షట్లర్లను ఓడించారు.

సునీల్ ఛెత్రీ గుడ్‌బై

కువైట్‌తో మ్యాచ్ చివరిదంటూ ప్రకటన
ట్విటర్(ఎక్స్)లో వీడియో పోస్ట్

కోల్‌కతా : భారత దిగ్గజ ఫుట్‌బాల్ ఆటగాడు, కెప్టెన్ సునీల్ ఛెత్రి(39) అంతర్జాతీయ ఫుట్‌బాల్ పోటీలకు గుడ్‌బై చెప్పాడు. స్ట్రయికర్‌గా 19ఏళ్లపాటు భారత ఫుట్‌బాల్ జట్టుకు ఆడిన ఛెత్రీ ట్విటర్(ఎక్స్)లో గురువారం పోస్ట్ చేసిన ఓ వీడియో ఈ విషయాన్ని వెల్లడించాడు. జూన్ 6న కోల్‌కతా వేదికగా కువైట్‌తో జరిగే ఫిఫా వరల్డ్ కప్ అర్హత మ్యాచ్ చివరిదంటూ ఆ వీడియోలో తెలిపాడు. ఛెత్రి పోస్టు చేసిన వీడియో 9.51 నిమిషాల నిడివి కలిగి ఉంది. ఆ వీడియోకు ఛెత్రి 'ఐ ఉడ్ లైక్ టు సే సమ్‌థింగ్' అనే క్యాప్షన్‌ను జోడించాడు. భారత్ తరపున 150అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన ఛెత్రీ.. 94 గోల్స్ కొట్టాడు. 2005, జూన్ 12న పాకిస్తాన్‌తో మ్యాచ్‌తో అంతర్జాతీయ ఫుట్‌బాల్ పోటీల్లో అరంగేట్రం చేసిన ఛెత్రీ... తొలి గోల్‌ను ఆ జట్టుపైనే కొట్టాడు. అర్జెంటీనా స్టార్ లియోనెల్ మెస్సీ(180మ్యాచుల్లో 106గోల్స్), పోర్చుగల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో(205మ్యాచుల్లో 128 గోల్స్) తర్వాత అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన మూడో ప్లేయర్ ఛెత్రీ మాత్రమే. ఛెత్రీ సారథ్యంలో భారత్ 2008లో ఎఫ్‌సి ఛాలెంజర్స్ కప్, 2011, 2015లో శాఫ్ ఛాంపియన్‌షిప్, 2007, 2009, 2012లో నెహ్రూ కప్‌లను చేజిక్కించుకుంది. అలాగే ఇంర్నేషనల్ కప్‌ను భారతజట్టు 2017, 2018లో చేజిక్కించుకోవడంలో ఛెత్రీ కీలకపాత్ర పోషించాడు. ఆరుసార్లు ఎఐఎఫ్‌ఎఫ్ ప్లేయర్ ఆఫ్ ఇయర్ అవార్డును సొంతం చేసుకున్నాడు. ఇక ఛెత్రీకి భారత ప్రభుత్వం 2011లో అర్జున, 2019లో పద్మశ్రీ అవార్డులతో సత్కరించింది.

విజేతలు జ్యోత్న-అభయ్

జాతీయ స్క్వాష్ ఛాంపియన్‌షిప్

చెన్నై: హెచ్‌సిఎల్ జాతీయ స్క్వాష్ ఛాంపియన్‌షిప్ మిక్స్‌డ్ టైటిల్‌ను జ్యోత్న చిన్నప్ప-అభయ్ సింగ్ చేజిక్కించుకున్నారు. ఇండియన్ స్క్వాష్ ట్రియాథాన్ అకాడమీలో బుధవారం రాత్రి జరిగిన ఫైనల్లో జ్యోత్న-అభయ్ 10-11, 11-2, 11-9తో రాధిక-హరిందర్ పాల్‌లను ఓడించారు. ఈ మ్యాచ్ సుమారు 45 నిమిషాలసేపు సాగింది. తొలి గేమ్‌లో 3-5పాయింట్లతో వెనుకబడ్డా.. ఆ తర్వాత పుంజుకొని స్కోర్‌ను 5-5పాయింట్లతో సమం చేశారు. ఆ తర్వాత వరుసగా పాయింట్లు సాధించినా చివర్లో ఒక పాయింట్ చేజార్చుకోవడంతో ఆ గేమ్‌ను కోల్పోయారు. ఇక రెండో గేమ్‌లో జ్యోత్న-అభయ్ రాణించడంతో ఏకపక్షమైంది. దీంతో ఆ గేమ్‌ను 11-2తో సునాయాసంగా చేజిక్కించుకున్నారు. ఇక మూడో గేమ్ పోరాపోటీగా సాగింది.

టాప్‌లో మోద్గిల్

ఒలింపిక్ షూటింగ్ ట్రయల్స్

భోపాల్: అంజుమ్ మోద్గిల్ పారిస్ ఒలింపిక్స్ ట్రయల్స్‌లో సత్తా చాటుతోంది. మధ్యప్రదేశ్ అకాడమీలో జరుగుతున్న షూటింగ్ ట్రయల్స్‌లో అంజుమ్ 50మీ. రైఫిల్-3 పొజిషన్‌లో అగ్రస్థానంలో నిలిచింది. మొత్తం 45షాట్స్‌కు గాను 463.9పాయింట్లతో టాప్‌లో నిలిచింది. ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం చేజిక్కించుకున్న మోద్గిల్.. ప్రపంచ రికార్డు నెలకొల్పిన సిఫ్ట్‌కౌర్ కంటే 1.9పాయింట్ల ఆధిక్యతలో నిలిచింది. ఇక పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన శ్రియాంక సదాంగి, నిశ్చల్, ఆషీ చౌక్సే టాప్-3లో నిలిచారు. ఇక పురుషుల రైఫిల్-3 పొజిషన్ ఈవెంట్‌లో స్వప్నిల్ కుశాలే 463.7పాయింట్లతో అఖిల్ షెరాన్ కంటే 2.1పాయింట్ల ఆధిక్యతతో అగ్రస్థానంలో నిలిచాడు. ఐశ్వరీ ప్రతాప్‌సింగ్ థోమర్ మూడోస్థానంతో సరిపుచ్చుకున్నాడు. ఇక ఎయిర్ పిస్టల్‌లో మను బకర్ 577పాయింట్లతో ఆసియా క్రీడల స్వర్ణ పతక విజేత పాలక్ గులియా, ఈషా సింగ్‌లకంటే ఒక పాయింట్ ఆధిక్యతతో అగ్రస్థానంలో నిలిచింది.

ఐపిఎల్‌లో నేడు

ముంబయి × లక్నో
వేదిక: ముంబయి; రా.7.30గం॥లకు

పాయింట్ల పట్టిక

జట్టు	మ్యా	గె	ఓ	ర	పా	నె.ర.
కోల్‌కతా	13	9	3	1	19	1.42
రాజస్తాన్	13	8	5	0	16	0.27
సన్‌రైజర్స్	13	7	5	1	15	0.40
చెన్నై	13	7	6	0	14	0.52
ఢిల్లీ క్యాపిటల్స్	14	7	7	0	14	-0.37
బెంగళూరు	13	6	7	0	12	0.38
లక్నో	13	6	7	0	12	-0.78
గుజరాత్	14	5	7	2	12	-1.32
పంజాబ్‌కింగ్స్	13	5	8	0	10	-0.34
ముంబయి	13	4	9	0	8	-0.27

మ్యా:మ్యాచ్‌లు; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; ర: రద్దునె.ర.:నెట్‌రన్‌రేట్

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68